అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 15-11-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 314 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు వెల : 6.50

ఆటో కార్మికులకు, రవాణా కార్మికుల ట్రాన్స్‌పోర్ట్ బోర్డు ఏర్పాటు

ఆర్పీలు, వీఏవోల జీతాన్ని రెట్టింపు

- కనీస వేతన సవరణ కచ్చితంగా చేస్తాం : మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు, రవాణా కార్మికుల ట్రాన్స్‌పోర్ట్ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రి హరీశ్ రావు హామీ ఇచ్చారు. అదే విధంగా ఆర్పీలు, వీఏవోల జీతాలను రెట్టింపు, కనీస వేతన సవరణను చేయనున్నట్టు తెలిపారు. కోటి కుటుంబాలకు కేసీఆర్ బీమా సౌకర్యం చేపడుతున్నట్టు వెల్లడించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన 44 కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. జీతాలు పెంచమంటే బూట్లు, గుర్రాలతో తొక్కించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదైతే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచిన చరిత్ర బీఆర్ఎస్‌దని తెలిపారు. ఆటో కార్మికుల త్రైమాసిక పన్ను, ట్రాక్టర్లకు పన్ను రద్దు చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం ద్వారా బీజేపీ కార్మికుల జీవితాలతో ఉసురు పోసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒక్కటేననీ, ఆ రెండు దేశమంతా కొట్టుకుంటూ తెలంగాణలో కలిసి పని చేస్తున్నాయని ఆరోపించారు. మునుగోడులో కాంగ్రెస్‌కు డిపాజిట్లు పోయాయనీ, బీజేపీకి ఎక్కువ ఓట్లు పడటమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ బలంగా ఉన్న చోట బీజేపీ సహకరి స్తుందనీ, బీజేపీ బలంగా ఉన్న చోట కాంగ్రెస్ సహకరిస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపించాక కర్నాటక పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. కోటి కుటుంబాలకు కేసీఆర్ బీమా సౌకర్యం చేపడుతున్నట్టు వెల్లడించారు. ఏ కారణంతోనైనా సరే... ఇంటి పెద్ద చనిపోతే ఆ ఇంటి మహిళకు వారం రోజుల్లో 5లక్షల భీమా డబ్బులు జమ చేస్తామన్నారు. జనవరి నుంచి సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు.

నీలోఫర్ కేఫ్‌లో మంత్రి కేటీఆర్ సందడి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో, అధికారిక కార్యక్రమాలతో బిజీబిజీగా ఉండే రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హైదరాబాద్‌లోని నీలోఫర్ కేఫ్‌లో మంగళవారం సందడి చేశారు. ఆయన ఓ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చేందుకు అక్కడకు వెళ్లారు. కేఫ్‌లోని పలువురి దగ్గరకెళ్లి పలుకరిం చారు. మంత్రి కేటీఆర్‌తో మాట్లాడే సమయం లో.. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు బాగున్నాయనీ, అభివృద్ధి వేగంగా జరుగుతున్నదని బెంగుళూరులో పనిచేస్తున్న ఓ యువకుడు ప్రశంసించాడు. పదేండ్ల లో అద్భుతంగా మార్పు చెందిందనీ, హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ వినూత్నంగా కనిపిస్తున్నదని కొనియా డారు. దశాబ్దాల కిందట వారణాసి వచ్చి స్థిరపడిన ఓ వ్యక్తి మాట్లాడు తూ.. కులమత, ప్రాంతాలకతీతంగా అందరూ కలిసి జీవించే ప్రశాంత వాతావరణం హైదరాబాద్‌లో ఉందని చెప్పారు. పలువురు మహిళల తో మంత్రి కేటీఆర్ సంభాషించారు. ఆ సందర్భంగా మంత్రి కేటీఆర్ వారి కుటుంబ నేపథ్యం, ప్రభుత్వ పనితీరు పట్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఓ సాధారణ వ్యక్తిలాగా చాయ్ తాగుతూ మంత్రి కేటీఆర్ మాట్లాడటం అందర్నీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా కేటీఆర్‌తో పలువురు సెల్ఫీలు తీసుకున్నారు.

మొక్కల ఆరోగ్య నిర్వహణపై నేడు అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మొక్కల ఆరోగ్య నిర్వహణ-ఆవిష్కరణలు-సుస్థిరత అనే అంశంపై ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం నుంచి నాలుగు రోజులపాటు అంతర్జాతీయ సదస్సు జరగనుంది. హైదరా బాద్‌లోని రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియం అందుకు వేదిక కానుంది. దేశంలో మొక్కల సం రక్షణ పరిశోధన, విద్యను ప్రోత్సహిస్తున్నది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్యదర్శి, వైస్ ఛాన్సలర్ ఎం రఘునందన్‌రావు ఐఏఎస్, ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆర్ శారద జయలక్ష్మిదేవి, ఏడీజీ న్యూఢిల్లీ డాక్టర్ సునీల్ చంద్ర దూబే, ధనుక అగ్రిటెక్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మెన్ ఆర్‌జీ అగర్వాల్, శ్రీ బయో ఆస్థెటిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఫౌండర్ డైరెక్టర్, సీఈవో డాక్టర్ కేఆర్‌కే రెడ్డి ప్రసంగించనున్నట్టు పీపీఏఐ అధ్యక్షులు డాక్టర్ శరత్‌బాబు తెలిపారు.

15 మంది రైల్వే ఉద్యోగులకు భద్రతా అవార్డులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంకితభావంతో విధులు నిర్వహించిన 15 మంది రైల్వే ఉద్యోగులు మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను అందుకున్నారు. మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ భద్రతా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో 15 మందికి అవార్డులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనంజయులు తదితరులు పాల్గొన్నారు. వివిధ డివిజన్లలో ఉద్యోగులు అభద్రతా పరమైన పరిస్థితులను అరికట్టేందుకు, నివారించడానికి, సకాలంలో అప్రమత్తంగా వ్యవహరించడం వంటి చర్యలు తీసుకోవడం ద్వారా అవార్డులకు ఎంపికయ్యారు. అవార్డులు అందుకున్న ఉద్యోగుల్లో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, గేట్ మ్యాన్ వరకు వివిధ హోదాలకు చెందిన ఉద్యోగులున్నారు.

గిరిజన సంఘం నుంచి డి.రవినాయక్ బహిష్కరణ

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దరావత్ రవినాయక్‌ను సంఘం నుంచి బహిష్కరిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి ధర్మానాయక్, ఆర్ శ్రీరాం నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం లక్ష్యాలకు విరుద్ధంగా అవకాశవాదంతో బీఆర్ఎస్ పార్టీలో చేరారనీ, ఇక నుంచి గిరిజన సంఘంతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆయన ఇప్పటి వరకు నిర్వహిస్తున్న అన్ని పదవుల నుంచి తొలగిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన హక్కుల కోసం నిరంతరం చిత్తశుద్ధితో పని చేస్తున్న గిరిజన సంఘానికి వెన్నుపోటు పొడిచారని తెలిపారు. స్వార్థ రాజకీయాల కోసం పాటు పడే వారిని గిరిజన సంఘం క్షమించదని పేర్కొన్నారు.

గతంలో కూడా కొంతమంది అవకాశవాదం తో ద్రోహం చేసి ఇతర పార్టీలోకి వెళ్లిన నాయకులు పశ్చాత్తాపంతో తిరిగి గిరిజన సంఘంలో చేరారని గుర్తు చేశారు.ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణ గిరిజన సంఘానికి గిరిజనుల్లో ఉన్న ఆదరణను తగ్గించలేరని తెలిపారు.

బీఆర్ఎస్ అంటే కేసీఆర్ ఫ్యామిలీ వికాస్

- ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ అంటే కేసీఆర్ ఫ్యామిలీ వికాస్ అనీ, కాంగ్రెస్ అంటే గాంధీ ఫ్యామిలీ వికాస్ అని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ రెండు పార్టీలకూ కుటుంబ ప్రయోజనాలే కీలకమన్నారు. కేసీఆర్‌ను ప్రజలు సీఎం చేస్తే ఆయన రాష్ట్రాన్ని అడుక్కునే స్థితికి తెచ్చారని విమర్శించారు.

ఉప ఎన్నికలు వస్తే అక్కడే కుర్చీ వేసుకునే కేసీఆర్ ఆ తర్వాత ముఖం చాటేస్తారన్నారు. ఇప్పుడు హెలికాప్టర్ వేసుకుని వేట కుక్కల్లాగా ఓట్లు అడుక్కుంటున్నారని విమర్శించారు. రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితితో బీఆర్ఎస్ సర్కారు ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ఐదు హామీలు అమలు కావట్లేదు

- కర్నాటక బీజేపీ ఎమ్మెల్యే చంద్రప్ప

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు హామీలు అమలు కావడం లేదని ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే చంద్రప్ప అన్నారు. మంగళవారం హోటల్ కత్రియాలో ఆయన మీడియాతో మాట్లాడారు. అక్కడ ఐదు కేజీల బియ్యం పంపిణీ అట్టర్ ప్లాపైందన్నారు. విద్యానిధి కింద ఇస్తామన్న రూ.3 వేలు, ప్రతి మహిళకూ రూ.2 వేలు ఇవ్వట్లేదని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కారుంటేనే అన్నీ సాధ్యమవుతాయన్నారు. తెలంగాణలో నేడు ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని విమర్శించా రు. తెలంగాణలో బీఆర్ఎస్‌ది మూడో స్థానమేనని తేల్చిచెప్పారు. వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో జేడీఎస్, బీజేపీ 25 ఎంపీ స్థానాలు గెలుస్తాయన్నారు. మరో ఆరు నెలల్లో కర్నాటకలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంటుందో ఉండదో కూడా తెలియదనీ, ఆ పార్టీలో ఐదు గ్రూపులున్నాయని విమర్శించారు.

NATCO Pharma Limited

Regd. Office: Natco House, Road No.2, Banjara Hills, Hyderabad-500 034, Phone: 040-23547532
Email: investors@natcopharma.co.in CIN: L24230TG1981PLC003201, www.natcopharma.co.in

ప్రకటన

ఇంటెరిమ్ డివిడెండ్ మరియు రికార్డు తేదీ యొక్క నిర్ధారణ ప్రకటన

ఇందుమూలంగా కంపెనీ వారు తెలియజేయునది ఏమనగా 14,నవంబర్,2023 తేదీన నిర్వహించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో కంపెనీ యొక్క ఈక్విటీ వాటా ప్రతి ఒక్క దానిపై రూ.2/- చొప్పున ఉన్నట్లయితే దీని యొక్క రెండో ఇంటెరిమ్ డివిడెండ్ రూ.1.25 (62.50శాతం)గా నిర్ణయించబడింది. కంపెనీ యొక్క సభ్యుల యొక్క రిజిస్టర్‌లో ఎవరి పేర్లయితే నమోదై ఉన్నవో లేదా లబ్ధిదారులైన యజమానుల జాబితాలో డిపాజిటరీలుగా నమోదై ఉన్నవారికి రికార్డు తేదీ అనగా 24,నవంబర్,2023 నాటికి నమోదై ఉన్నవారికి ఇంటెరిమ్ డివిడెండ్ చెల్లించబడును. ఇంటెరిమ్ డివిడెండ్‌కు సంబంధించిన చెల్లింపుల ప్రక్రియ 1,డిసెంబర్,2023 తేదీ నుంచి ప్రారంభం అవుతుంది.

for NATCO PHARMA LIMITED
సం/- సిహెచ్. వెంకట్ రమేష్
కంపెనీ సెక్రటరీ మరియు కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం : హైదరాబాద్
తేది:14-11-2023

GOWRA LEASING & FINANCE LIMITED

GOWRAGROUP

Regd. Office : No.501, 5th Floor, Gowra Grand, #1-8-384 & 385, S.P.Road, Begumpet, Secunderabad - 500003.
CIN : L65910TG1993PLC015349

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥ నుండి తేది అంకెలు 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	గత సం॥లో ముగిసిన త్రైమాసికానికి 30.09.2022 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	80.30	322.55	42.77
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	61.75	205.65	24.95
3	పన్నుకు ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	61.75	205.65	24.95
4	పన్ను తరువాత కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	50.15	158.03	18.77
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్రమైన ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	50.15	158.03	18.77
6	ఈక్విటీ వాటా మూలధనం	300.03	300.03	300.03
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూషన్ రిజర్వు మినహాయించి)	1213.97 (as on 31-03-2023)	1213.97 (as on 31-03-2023)	1110.88 (as on 31-03-2021)
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)			
	బేసిక్ :	1.67	5.27	0.63
	డైల్యూటెడ్ :	1.67	5.27	0.63

గమనిక: సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్లు (http://www.bseindia.com/corporates) పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
for GOWRA LEASING & FINANCE LTD.,
సం/- (గౌర శ్రీనివాస్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00286986

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 14-11-2023

SUVEN PHARMACEUTICALS LIMITED

SUVEN PHARMA

Registered Office: # 8-2-334 I SDE Serene Chambers I 3rd Floor, Road No.5 I Avenue 7 I Banjara Hills I Hyderabad - 500034 Telangana I India. Tel: 91 40 2354 9414 / 3311 / 3315 Fax: 91 40 2354 1152 CIN: L24299TG2018PLC128171
Email: investorservices@suvenpharm.com website: www.suvenpharm.com

వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఏవిఎం) నిర్వహించనున్న 5వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క సమాచారపు ప్రకటన

ఇందుమూలంగా కంపెనీ యొక్క వాటాదారులకు తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క 5వ సర్వసభ్య సమావేశం (ఇ-ఏజిఎం) 15,డిసెంబర్,2023, శుక్రవారం మధ్యాహ్నం గం.3-00నిమిషాలకు (ఐఎస్‌టి) విసి/ఓఏవిఎం ద్వారా వాణిజ్య నిర్వహణలో భాగంగా మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్ మరియు జనరల్ సర్క్యులర్ నెంబర్లు 09/2023, 10/2022 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) ద్వారా జారీ చేసిన సర్క్యులర్ నెం.SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/167, తేది:7,అక్టోబర్,2023 మరియు SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/4, తేది:05,జనవరి,2023 సెబి (వీటన్నింటిని ఇప్పటి నుంచి మొత్తం కలుపుకొని "ద సర్క్యులర్స్"గా రిఫర్ చేసుకోవాలి) ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్‌కు అనుగుణంగా ఇ-ఏజిఎం నోటీసులో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా నిర్వహించబడును.

పైన పేర్కొన్న సర్క్యులర్స్‌కు అనుగుణంగా, 5వ ఇ-ఏజిఎం యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను మాత్రమే, 2022-23 యొక్క వార్షిక నివేదిక మరియు ఇతర రిపోర్టులు/డాక్యుమెంట్లు (ఇ-ఏజిఎం డాక్యుమెంట్లను) ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా వాటాదారులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను డిపాజిటరీ పార్టిసిపెంట్స్(డిపిస్)/రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ) వద్ద నమోదై ఉన్న వారికి పంపించడం జరుగుతుంది. వాటాదారులు, ఎవరైతే వారికి వాటాలను డీమెటీరియలైజ్ రూపంలో కలిగి ఉన్నట్లయితే వారంతా వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను మరియు మొబైల్ నెంబర్లను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ (డిపిస్) వద్ద రిజిస్టర్ చేసుకోవాలి. వాటాదారులు, ఎవరైతే వారి యొక్క వాటాలను భౌతిక రూపంలో కల్గి ఉంటారో వారంతా వారి యొక్క పూర్తి వివరాలను కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయినటువంటి కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఇంతకుముందు కెఫిన్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్) వద్ద einward.ris@kfintech.com లేదా వాటాదారులు https://ris.kfintech.com/clientservices/mobilereg/mobileemailreg.aspx వద్ద కూడా సందర్శించి వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను మరియు మొబైల్ నెంబర్‌లను రిజిస్టర్ చేసుకొని ఇ-ఏజిఎం డాక్యుమెంట్లను పొందవచ్చును. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే వాటాదారులంతా భౌతిక రూపంలో డాక్యుమెంట్లను పొందాలంటే వారి యొక్క కచ్చితమైన అభ్యర్థన ఉంటేనే పంపించడం జరుగుతుంది.

ఇ-ఏజిఎం డాక్యుమెంట్లకు సంబంధించిన సమాచారాన్ని కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suvenpharma.com వద్ద మరియు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్ అనగా బిఎస్‌ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్www.nseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క ఆర్టీఏ యొక్క వెబ్‌సైట్ https://evoting.kfintech.com వద్ద పొందవచ్చును.

ఇ-ఏజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా వాటాదారులంతా వారి యొక్క ఓటును ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా నమోదు చేసే అవకాశాన్ని కల్గి ఉంటారు. రిమోటెడ్‌గా ఓటింగ్ నమోదు చేసే విధానం గురించి సంబంధిత నోటీసులో పేర్కొనడం జరిగింది. ఇ-ఏజిఎంలో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులు మరియు విసి/ఓఏవిఎం ద్వారా ఓటు నమోదు చేసే విధానం ఇ-ఏజిఎంలో పేర్కొనడం జరిగింది.

వాటాదారులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామా/ బ్యాంక్ ఖాతాను రిజిస్టర్ చేసుకోవాలని భావిస్తున్నారో వారంతా కచ్చితంగా దిగువ సూచనలను అనుసరించాల్సి ఉంటుంది.

డీమెటీరియలైజ్ విధానంలో కల్గిఉన్నట్లయితే	డీమాట్ ఖాతాలోని వివరాలను రిజిస్టర్/అప్‌డేట్ చేసుకోవాలి, ఈ విధానాన్ని డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వారు సూచిస్తారు. వారి సూచన మేరకు నిర్వహించాలి.
భౌతిక రూపంలో కల్గిఉన్నట్లయితే	ఐఎస్ఆర్-1లో నిర్దేశిత విధానాన్ని రిజిస్టర్ చేసుకోవాలి/ అప్‌డేట్ చేసుకోవాలి మరియు సంబంధిత ఫామ్స్‌ను కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయినటువంటి కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ einward.ris@kfintech.com వద్ద నమోదు చేసుకోవాలి. సభ్యులంతా నిర్దేశిత ఫామ్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం కోసం దయచేసి https://suvenpharm.com/corporate-info/#SRSsec వెబ్‌సైట్ వద్ద సందర్శించాల్సి ఉంటుంది.

For Suven Pharmaceuticals Limited
సం/-
కె.హనుమంత రావు
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది :14, నవంబర్,2023

PADMALAYA TELEFILMS LIMITED

Regd.Off : 8-3-222/1/23, Madhura Nagar, Yousuf Guda, Hyderabad - 500 038.

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.06.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి ఆదాయం						
2.	పూర్తి ఆదాయం	1.50	4.00	7.55	5.50	12.55	20.55
3.	పూర్తి వ్యయాలు	11.22	5.22	15.34	16.44	20.16	32.71
4.	పన్ను & మినహాయింపుగల ఐటంలకు ముందు ఆపరేషన్ల నుండి లాభం/(నష్టం) (2-4)	(9.72)	(1.22)	(7.79)	(10.94)	(7.61)	(12.16)
5.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (11-14)	(9.72)	(1.22)	(7.79)	(10.94)	(7.61)	(12.16)
6.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (15-16) (కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు కాలవ్యవధి కొరకు ఇతర సమగ్ర ఆదాయం)	(9.72)	(1.22)	(7.79)	(10.94)	(7.61)	(12.16)
7.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	1,699.76	1,699.76	1,699.76	1,699.76	1,699.76	1,699.76
8.	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న ఆపరేషన్ల కొరకు)						
	(1) బేసిక్	(0.06)	(0.01)	(0.05)	(0.06)	(0.04)	(0.07)
	(2) డైల్యూటెడ్	(0.06)	(0.01)	(0.05)	(0.06)	(0.04)	(0.07)

గమనికలు:

ఎ) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 52 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్లు & లిస్టెడ్ ఎంటిటీపై లభించును.

బి) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 52(4) యొక్క సబ్-క్లాజులు (ఎ), (బి) (డి) మరియు (ఇ)లో సూచించిన ఐటంల కొరకు సంబంధిత డిస్‌క్లోజర్స్ బిఎస్‌ఇ లిమిటెడ్‌కు పంపబడినవి మరియు యుఆర్ఎల్-https://www.bseindia.com/stock-share-price/padmalaya-telefilms-ltd/padmalayat/532350/corp-annouenements/పై యాక్సెస్ చేయవచ్చును.

సి) అకౌంటింగ్ పాలసీలలో మార్పుల కారణంగా నికర లాభం/ నష్టం, పూర్తి సమగ్ర ఆదాయం లేదా ఏదేని ఇతర సంబంధిత ఆర్థిక ఐటం(ల) పై ప్రభావం ఫుట్‌నోట్ విధానం ద్వారా డిస్‌క్లోజ్ చేయబడును.

డి) ఐఎన్‌డి ఏఎస్ రూల్స్/ ఏఎస్ రూల్స్‌ను అనుసరించి లాభ నష్టాల నివేదికలో మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలు సర్దుబాటు చేయబడినవి, వర్తించునట్లుగా.

For PADMALAYA TELEFILMS LTD
సం/-
సిఎఫ్ఓ & కాంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 నవంబర్, 2023

XTGLOBAL INFOTECH LIMITED

CIN: L72200TG1986PLC006644
Plot No 31P and 32, Tower A, Ramky Selenium, Financial District, Nanakramguda, Hyderabad, Telangana – 500032
E-mail- company.secretary@xtglobal.com, Tel: 040-66353456 Website: xtglobal.com

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

వివరాలు	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
మొత్తం ఆదాయం	5,743.94	5,439.39	11,183.33	11,954.95	24,440.82	1,771.82	1,698.51	3,470.33	3,397.60	6,873.75
సాధారణ కార్యక్రమాల నుండి నికర లాభం/(నష్టం) (పన్నుకు, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	605.66	181.02	786.67	1,035.41	1,707.14	260.82	230.08	490.90	576.73	1,081.60
నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	605.66	181.02	786.67	1,035.11	1,706.85	260.82	230.08	490.90	576.43	1,081.31
పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	506.91	112.08	618.99	903.16	1,246.33	182.86	180.85	363.72	444.48	744.78
కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం)	506.91	112.08	618.99	903.16	1,337.22	182.86	180.85	363.72	444.48	835.67
ఈక్విటీ వాటా మూలధనం	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68	1,329.68
వాటాఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున)										
(ఎ) బేసిక్	0.38	0.08	0.46	0.68	1.01	0.14	0.14	0.28	0.33	0.63
(బి) డైల్యూటెడ్	0.38	0.08	0.46	0.68	1.01	0.14	0.14	0.28	0.33	0.63

గమనికలు: సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేయబడిన ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.xtglobal.com నందు అందుబాటులో ఉంటాయి.

కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2016చే సవరించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇండ్ ఏఎస్)తో అనుసరించి ఫలితాలు సిద్ధం చేయబడినవి.

For XTGlobal Infotech Limited
వి శ్రీదేవి
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 02448540

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 నవంబర్, 2023

SPACENET ENTERPRISES INDIA LIMITED

Spacenet Enterprises India Ltd.

CIN : L72200TG2010PLC068624

Regd. Off. Address: Plot No.114, Survey No.66/2, Raidurgam, Prasanth Hills, Gachibowli, NavKhalsa,Serilingampally , Ranga Reddy, Hyderabad-500008, Telangana, India.
Tel: 040 48578444, Email: cs@spacenetent.com, info@spacenetent.com, http://spacenetent.com/

30.09.2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో షేర్ డాటాకు మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సం॥నికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సం॥నికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2405.96	4495.87	5778.04	2901.24	5108	5778.04
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	243.17	488.21	48.59	274.98	525.1	44.64
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు, మినహాయింపుగల ఐటంల తరువాత)	243.17	488.21	48.59	274.98	525.1	44.64
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	243.17	488.21	59.37	274.98	525.1	55.42
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	243.02	487.91	59.9	274.83	524.8	55.95
6	కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	5336.7	5336.7	5303.58	5336.7	5336.7	5303.58
7	వాటా ఒక్కింటికి రాబడి/ నష్టం నామమాత్రపు విలువ రూ.01/- చొప్పున						
	-బేసిక్	0.050	0.090	0.01	0.050	0.100	0.01
	-డైల్యూటెడ్	0.050	0.090	0.01	0.050	0.100	0.01

గమనిక :

సెబీ (లిస్టింగ్ మరియు అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన 30.09.2023తో ముగిసిన త్రైమాసికం& అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 30.09.2023తో ముగిసిన త్రైమాసికం& అర్ధ సంవత్సరానికి ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ ఇండియా లిమిటెడ్ https:// www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: http://www.spacenetent.com నందు కూడా అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు & తరపున
For Spacenet Enterprises India Limited
సం/-
సత్యశ్రీకాంత్ కరటూరి
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 07733024

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

Nagarjuna Fertilizers and Chemicals Limited

nFCL

Nagarjuna Hills, Hyderabad - 500 082. Website: www.nfcl.in
CIN: L24129TG2006PLC076238

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30-09-2023 Unaudited	30-09-2022 Unaudited	ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2023 Unaudited	30-09-2022 Unaudited	ముగిసిన సం॥నికి 31-03-2023 Audited	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30-09-2023 Unaudited	30-09-2022 Unaudited	ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2023 Unaudited	30-09-2022 Unaudited	ముగిసిన సం॥నికి 31-03-2023 Audited
ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	1,33,366.68	2,07,570.28	2,40,853.02	3,58,061.25	5,70,564.28	1,33,366.68	2,07,570.30	2,40,853.02	3,58,061.42	5,70,564.45
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(13,301.13)	(18,919.89)	(94,257.87)	(33,805.35)	(1,13,714.07)	(13,311.36)	(18,920.47)	(94,268.30)	(33,807.44)	(1,13,718.22)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(13,301.13)	(18,919.89)	(94,257.87)	(33,805.35)	(1,13,714.07)	(13,311.36)	(18,920.47)	(94,268.30)	(33,807.44)	(1,13,718.22)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(12,890.26)	(18,268.81)	(93,435.25)	(32,500.46)	(90,009.04)	(12,900.49)	(18,269.39)	(93,445.68)	(32,502.55)	(90,013.19)
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(12,890.26)	(18,268.81)	(93,435.25)	(32,500.46)	(89,727.74)	(12,900.49)	(18,269.39)	(93,445.68)	(32,502.55)	(89,731.89)
ఈక్విటీ వాటా మూలధనం	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65	5,980.65
రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)					(2,12,834.89)					(2,12,957.92)
వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) - బేసిక్ మరియు డైల్యూటెడ్:	(2.16)	(3.05)	(15.62)	(5.43)	(15.05)	(2.16)	(3.05)	(15.62)	(5.43)	(15.05)

గమనికలు : సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. సదరు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు (www.bseindia.com మరియు www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.nfcl.in నందు అందుబాటులో ఉంటాయి.

సం/-
కె. రాహుల్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్

హైదరాబాద్
14 నవంబర్, 2023

NATCO Pharma Limited

Regd. Office: NATCO HOUSE, Road No.2, Banjara Hills, Hyderabad-500 034, Phone: 040-23547532,
Email: investors@natcopharma.co.in, CIN: L24230TG1981PLC003201, www.natcopharma.co.in

30, సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

పూర్తి మొత్తం రూ.మిలియన్లలో షేర్ డేటామినహా

క్ర. సం	వివరాలు	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్ చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి ఆదాయం	10,314	4,321	21,719	13,167	27,071
2	కాలవ్యవధి కొరకు నికరలాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	4,396	703	9,396	4,561	8,619
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	4,396	703	9,396	4,561	8,619
4	పన్ను తరువాత కాలవ్యవధిలోని నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత) మరియు నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్	3,690	568	7,893	3,772	7,153
5	పేరెంట్ యొక్క ఓనర్లకు అట్రిబ్యూటబుల్ కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	3,642	533	7,988	3,717	7,180
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం రూ.2/- చొప్పున	358	365	358	365	365
7	ఇతర ఈక్విటీ (రివ్యాల్యూయేషన్ రిజర్వు రూ.నిల్)					48,373
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.లలో) వాటాకు రూ.2/- చొప్పున (వార్షికం కానిది)					
	1. బేసిక్	20.60	3.11	43.88	20.66	39.18
	2. డైల్యూటెడ్	20.60	3.11	43.88	20.66	39.18

ముఖ్యాంశాలు:

కంపెనీ యొక్క సమ్మరైజ్ ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలు దిగువ విధంగా ఉన్నవి.

పూర్తి మొత్తం రూ.మిలియన్లలో షేర్ డేటామినహా

క్ర. సం	వివరాలు	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2022 (ఆడిట్ చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి ఆదాయం	9,305	3,511	19,788	11,568	23,510
2	పన్నుకు ముందు లాభం	4,240	463	8,992	4,193	7,707
3	కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం	3,602	377	7,655	3,457	6,371
4	పూర్తి సమగ్ర ఆదాయం	3,624	373	7,724	3,346	6,177

2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలు చేయబడిన 30,సెప్టెంబర్,2023తో త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి యొక్క వెబ్‌సైట్స్: www.nseindia.com & www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.natcopharma.co.in పై కూడా అందుబాటులో ఉంటాయి.

3. పై ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14, నవంబర్,2023 తేదీన నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

4. 14,నవంబర్,2023 తేదీన నిర్వహించబడిన వారి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రూ.2చొప్పున ఈక్విటీ వాటాకు రూ.1.25 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించారు.

for NATCO PHARMA LIMITED
సం/- వి.సి.నన్నపనేని
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది:14,నవంబర్,2023

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 15-11-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 314 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు వెల : 6.50

మన గెలుపును ఎవరూ ఆపలేరు

యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో బతుకులు మారాయా?

- వాళ్లకు ఓటేస్తే మళ్లీ దళారీల రాజ్యం
- ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలి
- వివక్షతో ఓటు వేయండి.. లేదంటే రాష్ట్రం ఆగమైతది
- పదేండ్లుగా సంక్షేమ పాలన అందించాం : ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్



నవతెలంగాణ- మిర్యాలగూడ/ తొర్రూరు/ రంగారెడ్డి ప్రతినిధి

ఎవరెన్ని కుట్రలు పన్నినా.. ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. మన గెలుపును ఆపలేరని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులపై గ్రామగ్రామాన వాడవాడన చర్చ జరగాలని బీఆర్ఎస్ అధినేత, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అభివద్ధి, సంక్షేమంపై చర్చ జరిపి ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. 50 ఏండ్ల పాటు

...6లో

మార్పు కావాలంటే.. కాంగ్రెస్ రావాలి

తప్పుల కేసీఆర్ శిరచ్ఛేదనం జరగాల్సిందే..

- కేసీఆర్ అధికారంలో ఉంటే ఉద్యోగాలు రావు
- భూములు గుంజుకునేందుకే కామారెడ్డికి వస్తున్నారు.. : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నవతెలంగాణ–స్టేషన్‌ఘన్‌పూర్/వరంగల్/ రామారెడ్డి

మార్పు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, తెలంగాణ పాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయని, ఇక శిరచ్ఛేదనం జరగాలని, బీఆర్ఎస్ నేలకూలి.. ఇందిరమ్మ రాజ్యం రావాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ కుటుంబం అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించకుంటే 30 లక్షలమంది నిరుద్యోగ యువకులు అడవిబాట పట్టే


...6లో

ఇదేం తీరు..!

కేంద్ర ప్రభుత్వ నిపుణుల కమిటీలో అదానీ సలహాదారు

- ఈ కమిటీ పర్యవేక్షణలోనే పలు కంపెనీల హైడల్ ప్రాజెక్ట్ ప్రతిపాదనలు
- అందులో ఆరు అదానీ ప్రాజెక్టులే..

వడ్డించే వాడు మనవాడైతే..ఏమూల కూర్చున్నా పంచభక్ష పరమాన్నాలకు కొదవ ఉండదని నానుడి. ఇపుడు మోడీ ప్రభుత్వం తీరు కూడా అచ్చం అలాగే ఉన్నది. పర్యావరణం ప్రగతికి ఎంతో కీలకమని చెప్పే బీజేపీ సర్కార్..ఇపుడు ఏకంగా అడవులనుంచి గిరిజనుల్ని తరిమికొట్టి అటవీసంపదను కొల్లగొట్టేలా చట్టాలు మార్చుతోంది. మరోవైపు కార్పొరేట్లను ప్రసన్నం చేసుకోవటానికి ఓ కీలకమైన కేంద్రప్రభుత్వకమిటీలో అదానీ గ్రూపు సలహాదారుడికి చోటు కల్పించింది.దీనిపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.



నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని హైడల్ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను పర్యవేక్షించే నిపుణుల అంచనాల కమిటీ (ఈఏసీ)లో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కు కీలకమైన సలహాదారుడైన జనార్దన్ చౌదరియోన్ సభ్యుడిగా ఉన్నట్టు స్పష్టం అయింది. దీంతో ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మోడీ సర్కార్ చర్యలను ప్రతిపక్ష నేతలు తప్పుపట్టారు.

వివిధ కంపెనీలు సమర్పించిన హైడల్ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. అలాగే అంచనా కూడా వేస్తుంది. ప్రస్తుతం అదానీ కంపెనీకి చెందిన ఆరు హైడల్ ప్రాజెక్ట్ ప్రతిపాదనలు ఈ కమిటీ ముందు అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇలాంటి సమయంలో కమిటీలోని ఏడుగురు నాన్–ఇన్‌స్టిట్యూషనల్ సభ్యులలో ఒకరిగా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ జనార్దన్ చౌదరియోన్‌ను సెప్టెంబర్ 27న పేర్కొంది. జల విద్యుత్, నదీ లోయ ప్రాజెక్టుల కోసం మంత్రిత్వ శాఖ నిపుణుల అంచనాల కమిటీ (ఈఏసీ)ని పునర్వ్యవస్థీకరించినప్పుడు ఆయనను సభ్యుడిగా చేర్చారు. పునర్వ్యవస్థీకరించబడిన ఈ కమిటీ (ఈఏసీ) ప్రారంభ సమావేశం అక్టోబర్ 17–18 తేదీలలో జరిగింది. కాగా మహారాష్ట్రలోని సతారాలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్)కు చెందిన 1500 మెగావాట్ల

...11లో

ఎర్ర చందనం వ్యాపారం ఇక చట్టబద్ధం



- ఆంక్షలు తొలగించిన కేంద్రం
- వివాదాస్పద నిర్ణయమంటున్న పర్యావరణవేత్తలు

వివరాలు 11లో..

చట్టసభల్లో కమ్యూనిస్టులుండాలి

బీఆర్ఎస్ అభివృద్ధి మేడిపండు చందం

- బీజేపీ మతోన్మాదం ప్రమాదకరం
- కాంగ్రెస్‌కు ఒక్క ఛాన్స్ ఎందుకివ్వాలి
- కార్మిక పక్షపాతి సీపీఐ(ఎం)ను గెలిపించండి : ఇస్నాపూర్ బహిరంగ సభలో జాతీయ నాయకులు సాయిబాబు



నవతెలంగాణ–మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కార్మిక వర్గం, పేదల కడుపులు నింపే ఎర్రజెండా కావాలా.. ప్రజలను దోచుకునే బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ దోపిడీదారులు కావాలా అనేది ప్రజలు ఆలోచించుకొని ఓటేయాలని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు కోరారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ గెలుపు కోసం మంగళవారం ఇస్నాపూర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆకాశవాద బీఆర్ఎస్, అవినీతి కాంగ్రెస్, మతోన్మాద బీజేపీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. వీళ్లంతా గడిచిన పదేండ్లలో ఏనాడూ కార్మికులు, శ్రామికులు, పేద ప్రజల కష్టాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీపీఐ(ఎం) మాత్రం కార్మికులు, పేదల పక్షాన నికరంగా నిలబడి పోరాటాలు చేసిందన్నారు. బీఆర్ఎస్ చెబుతున్న అభివృద్ధి మేడిపండు చందంగా ఉందన్నారు. కోటి మంది కార్మికులకు సంబంధించిన

...11లో

బరిలో 2,898 మంది అభ్యర్థులు...

- 119 నియోజకవర్గాలకు 4,798 నామినేషన్లు
- గజ్వేల్‌లో 114.. కామారెడ్డి బరిలో 58 మంది అభ్యర్థులు
- 608 నామినేషన్లు తిరస్కరణ
- నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు



హైదరాబాద్: నామినేషన్ల పరిశీలన అనంతరం శాసనసభ ఎన్నికల బరిలో 2,898 మంది అభ్యర్థులు మిగిలారు. రాష్ట్రంలోని

...11లో

కేరళ సీఎంకు క్లీన్ చిట్

అవినీతి జరిగిందనడానికి ఎలాంటి ఆధారాల్లేవు

- ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సమర్థిస్తూ లోకాయుక్త తీర్పు



నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

ముఖ్యమంత్రి విపత్తు సహాయ నిధి (సీఎండీఆర్ఎఫ్) దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణల కేసులో కేరళ సీఎం పినరయి విజయన్ ప్రభుత్వానికి క్లీన్‌చిట్ లభించింది. గతంలో ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాలను సమర్థిస్తూ

...11లో

శ్రీలంకలో భూ ప్రకంపనలు

- హిందూ మహా సముద్రంలో భూకంపం



వివరాలు 6లో..

అత్యంత అమానుషం!

- అల్-షిఫా ఆస్పత్రి ఆవరణలోనే 179 మంది ఖననం !
- ఆస్పత్రి పరిసరాల్లో దుర్వాసన



వివరాలు 6లో..

వీడని చిక్కుముడి..?

తెగని సరిహద్దు గ్రామాల పంచాయితీ

- 35 ఏండ్లుగా మహారాష్ట్ర, తెలంగాణ మధ్య సమస్య
- సుప్రీంకోర్టులో కేసు
- రెండు రాష్ట్రాల ఎన్నికల్లో ఓట్లు
- ఇరు ప్రభుత్వాల పథకాలూ అమలు
- ఒకే మనిషికి రెండు ఓట్లు



ఒకే మనిషికి రెండు రేషన్ కార్డులు.. రెండు ఓటర్ కార్డులు.. రెండు రేషన్ షాపులు.. ఒకే ఊరిలో రెండు ప్రభుత్వ స్కూళ్లు.. ఒకే గ్రామ పంచాయతీకి ఇద్దరు సర్పంచులు.. ఇద్దరు ఎమ్మెల్యేలు.. కొన్నేండ్లుగా ఓటర్ కార్డు సహా సంక్షేమ పథకాలన్నీ ఇరు రాష్ట్రాల నుంచీ అమలు. తెలంగాణ మహారాష్ట్రల మధ్య 12 సరిహద్దు గ్రామాల వింత పరిస్థితి ఇది.

నవతెలంగాణ– కెరమెరి

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలకు ఓ ప్రత్యేక ఉంది.. ఇక్కడ రెండు రాష్ట్రాల సంప్రదాయాలు, సంస్కృతి, భాష, యాసతోపాటు ఇరు ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. రెండు రాష్ట్రాల ఎన్నికల్లోనూ వారు ఓటేస్తున్నారు. ఈ సరిహద్దు సమస్య 35 ఏండ్లుగా

...11లో

సంపాదకీయం

గిడ్డంగులపై ప్రయి'వేట్'

మినీరత్న కేటగిరిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సిడబ్ల్యుసి) ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం దూకుడు మీదుంది. కేంద్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వరంగ సంస్థల (పిఎస్‌యు) మోనిటైజేషన్ (నగదీకరణ) ప్రణాళికను సర్కారు వెల్లడించగా, అన్ని వర్గాల నుంచి విమర్శలు రావడంతో కొంత ఆగినట్లు కనిపించినా చాపకింద నీరులా మోనిటైజేషన్ పైప్‌లైన్‌లోని ప్లాన్లను ఒక్కొక్కటిగా ఆచరణలో పెడుతోంది. అందులో భాగమే సిడబ్ల్యుసి గిడ్డంగుల ప్రైవేటీకరణ. తెలుగు రాష్ట్రాల్లోని ఆరు ప్రదేశాలతో సహా దేశ వ్యాప్తంగా 54 చోట్ల సిడబ్ల్యుసి గోదాముల ప్రైవేటీకరణ నిమిత్తం రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సేవల సంస్థ నైట్‌ఫ్రాంక్‌తో సిబ్ల్యుసి ఒప్పందం కుదుర్చుకుంది.

మోడీ సర్కారు వచ్చాక ఆహార ధాన్యాల సేకరణ తగ్గిపోతోంది. పిడిఎస్ కోతలకు గురవు తోంది. దీని వల్ల అటు రైతులకు కనీస మద్దతు ధరలు పడట్లేదు, ఇటు వినియోగదారులకు రేట్లు పెరుగుతున్నాయి. ప్రభుత్వ గోదాములు కాస్తా కార్పొరేట్ల గుప్పెట్లోకి పోతే భవిష్యత్తులో ఆహార భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ప్రభుత్వ గోదాములను నైట్‌ఫ్రాంక్‌కు అప్పజెపుతున్నారు. మన ప్రభుత్వాలు కనీసం స్పందించటం లేదు.

సిడబ్ల్యుసి భూముల్లో అధునాతన వసతులతో నైట్‌ఫ్రాంక్ గోడౌన్లు నిర్మిస్తుంది. వాటిని 45 ఏండ్ల లీజు ప్రాతిపదికన హస్తగతం చేసుకొని వ్యాపారం చేసుకుంటుంది. అద్దెల ద్వారా లభించిన నికర ఆదాయంలో ఐదు శాతం వాటా మాత్రమే సిడబ్ల్యుసికి వస్తుంది. తతిమ్మా 95 శాతమూ నైట్‌ఫ్రాంక్ కైవసం చేసుకుంటుంది. దీనికి బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ అని ముద్దు పేరు పెట్టారు. విలువైన భూములేమో సిడబ్ల్యుసివి, ఆదాయమేమో ప్రైవేటు సంస్థది. సొమ్మొకడిది సోకొకడిది అంటే ఇదేనేమో !



వినియోగదారులు, ఆహారం, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ పరిధిలోనిది సిడబ్ల్యుసి. ప్రత్యేక చట్టం ద్వారా 1962లో నెలకొల్పిన సిడబ్ల్యుసికి దేశ వ్యాప్తంగా 104 లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన 458 గిడ్డంగులున్నాయి. అవి కాకుండా 19 రాష్ట్రాల వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ల కింద 50 శాతం షేర్‌పై 439 లక్షల టన్నుల కెపాసిటీ కలిగిన గోడౌన్లున్నాయి. గిడ్డంగుల్లో ఆహార ధాన్యాలను నిల్వ చేసేందుకు తొలి ప్రాధాన్య మివ్వాలి. ఆ తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల సరుకుల నిల్వలకు అనుమతించాలి. అనంతరమే ప్రైవేటు సంస్థలకు అద్దెలకివ్వాలి. ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలను ఎప్పుడైతే అమలు చేయ నారంభించాయో ఈ ప్రాథమ్యాల్లో మార్పులు రాసాగాయి. చివరికి పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే ఆహార ధాన్యాల నిల్వలకు ఖాళీ లేదంటూ ప్రైవేటు సంస్థల వస్తు వులు నిల్వ చేసే వరకు వచ్చింది. మోడీ సర్కారు మరో అడుగు ముందుకేసి మోనిటైజేషన్ పైప్‌లైన్ లో సిడబ్ల్యుసిని చేర్చింది. అందులో భాగంగా గోదా ముల ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం దూసుకెళు తోందని తాజాగా నైట్‌ఫ్రాంక్‌తో కుదుర్చుకున్న ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ఒప్పందం ద్వారా రూఢ అవుతోంది.

ప్రభుత్వరంగ సంస్థలకు దేశ వ్యాప్తంగా ఉన్న అత్యంత విలువైన భూములపై కార్పొరేట్ల కన్ను పడింది. ఆ భూములను మోడీ సర్కారు తమకు అనుకూలమైన సంస్థలకు ధారాదత్తం చేసే ప్రణాళికే మోనిటైజేషన్ అని వేరే చెప్పనవసరం లేదు. సిడబ్ల్యుసికి వివిధ రాష్ట్రాల్లో 572 ఎకరాల ఖాళీ భూములున్నాయి. వాటిలో 344 ఎకరాలను అమ్ముకొని నిధులు సమీకరించడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులో నైట్‌ఫ్రాంక్ సంస్థ రూ.రెండు వేల కోట్లకుపైన పెట్టుబడులు పెడుతుందంటు న్నారు. గతంలో గోదాముల నిర్వహణ బాధ్యత సిడబ్ల్యుసి, ఎస్ డబ్ల్యుసిలకు ఉండేది. ఇప్పుడు భూములను, భవనాలను, వాటి లో అద్దెల నిర్ణయం, అన్నింటిపైనా ప్రైయివేటు సంస్థలకు ఆధి పత్యం, అధికారం వస్తుంది. కేవలం నామమాత్రంగా లీజులు తీసుకునే పనే సిడబ్ల్యుసిది. మోడీ సర్కారు వచ్చాక ఆహార ధాన్యాల సేకరణ తగ్గిపోతోంది. పిడిఎస్ కోతలకు గురవు తోంది. దీని వల్ల అటు రైతులకు కనీస మద్దతు ధరలు పడట్లేదు, ఇటు వినియోగదారులకు రేట్లు పెరుగుతున్నాయి. ప్రభుత్వ గోదాములు కాస్తా కార్పొరేట్ల గుప్పెట్లోకి పోతే భవిష్య త్తులో ఆహార భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ప్రభుత్వ గోదాములను నైట్‌ఫ్రాంక్‌కు అప్పజెపుతున్నారు. మన ప్రభుత్వాలు కనీసం స్పందించటం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం కనీస మాత్రం స్పందించట్లేదు. పైగా కేంద్రం చెప్పినట్లు గోదాముల ఆన్‌లైన్ నిర్వహణ కోసం డిజిటలైజేషన్‌ను ప్రారంభించింది. కార్పొరేట్ల కోసం మోడీ ప్రభుత్వం డిజైన్ చేసిన మోనిటైజేషన్ ప్రోగ్రాంను, గోదాముల అమ్మకాలను ప్రజలందరూ వ్యతిరేకించాలి. లేదంటే ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

ఇజ్రాయిల్ మారణకాండపై ఇస్లామిక్ దేశాలు నిర్దిష్ట చర్యలు చేపడ్తాయా?

గాజాలో ఇజ్రాయిల్ యూదు దురహంకారులు జరుపుతున్న మారణకాండను ఖండించటంలో ముక్తకంఠంతో ఉన్న అరబ్, ఇస్లామిక్ దేశాలు దానిపై నిర్దిష్ట చర్యల అంశంపై సంశయంలో పడ్డాయి. శని వారం నాడు సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో జరిగిన అరబ్‌లీగ్- ఇస్లామిక్ దేశాల సహకార సంస్థ(ఓఐసి) అసాధారణ సంయుక్త సమావేశం జరిగింది. తక్షణమే గాజాపై జరుపుతున్న దాడులను విరమించాలని, అందుకోసం ఐరాస నిర్ణయాత్మక, కట్టుబడి ఉండేందుకు వీలైన తీర్మానం చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఆచరణాత్మక చర్యలు తీసుకొనే అంశంలో ఇరాన్ చేసిన ప్రతిపాదనలను సమావేశం పక్కన పెట్టింది. అనేక దేశాలకు అమెరికాతో ఉన్న సంబంధాలే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నది.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అక్టోబరు ఏడు నుంచి ఇజ్రాయిల్ కారణకాండను సాగిస్తున్నది. గాజాలో ఉన్న ఆసుపత్రులను అడ్డం పెట్టుకొని హమాస్ తీవ్రవాదులు ఆయుధాలు దాచారనే సాకుతో ప్రధాన ఆసుపత్రితో సహా అన్ని వైద్య సదుపాయాలను నాశనం చేశారు. ఇప్పటివరకు పన్నెండు వేల మందికి పైగా మరణించగా వారిలో పిల్లలు, మహిళలే 70 శాతం ఉన్నారు. వీరిలో ఎందరు తీవ్రవాదులు ఉన్నదీ లేదా వారి ప్రతిఘటనదాడుల్లో మరణించిన తమ సైనికుల గురించి నిర్దిష్టమైన సమాచారం ఇజ్రాయిల్ చెప్పటం లేదు. దాని కట్టుకథలు, పిట్టకథలను వల్లిస్తూ మానవత్వం గురించి నిత్యం ధర్మపన్నాలు వల్లించే పశ్చిమ దేశాలు ఆత్మరక్షణ పేరుతో సాగిస్తున్న మారణకాండను నిస్సిగ్గుగా సమర్థిస్తున్నాయి. మరోవైపు ఈ దాడులకు ప్రపంచమంతటా తీవ్ర వ్యతిరేకత వెల్లడవుతున్నది. బ్రిటన్ చరిత్రలోనే ఎన్నడూ జరగని విధంగా మూడు లక్షల మంది పాలస్తీనాకు మద్దతుగా ప్రదర్శన జరిపారు. గాజాలో వంద మందికి పైగా ఐరాస సహాయక సిబ్బందితో సహా అక్టోబరు ఏడు నుంచి నవంబరు 13 వరకు 11,240 మంది మరణించగా వారిలో పిల్లలు 4,609 మంది ఉన్నారు. ఇజ్రాయిల్ గాజా లోని ప్రాంగణాలపై జరిపిన దాడుల్లో ప్రాణాలు కోల్పో యిన వంద మంది తమ సిబ్బందికి సంతాప సూచకంగా ఐరాస పతాకాన్ని అవనతం చేసి నివాళి అర్పించింది. ఐరాస ప్రాంగణాల్లో కూడా హమాస్ తీవ్రవాదులు ఉన్నారని ఇజ్రాయిల్ బాంబులు వేసిందా? ఏ విధంగానూ సమర్థించుకోని విధంగా మొత్తం గాజాను నివాసానికి పనికి రాకుండా చేసేందుకు, అక్కడి ఇరవై మూడు లక్షల మందిని ఎడారి ప్రాంతాలకు తరిమి వేసేందుకు యూదు దురహంకారులు దమనకాండ సాగిస్తున్నారని వార్తలు వస్తున్నాయి.



ఎం కోటేశ్వరరావు
8331013288

తొలుత శని, ఆదివారాల్లో అరబ్ లీగ్, ఇస్లామిక్ దేశాల సహకార సంస్థ సమావేశాలను విడివిడిగా జరపాలని సౌదీ అరేబియా ఏర్పాట్లు చేసింది. అయితే ఇజ్రాయిల్ దాడుల తీవ్రత పెరగటంతో శనివారం నాడే రెండు సంస్థల సమావేశం జరిపారు. యాభై ఏడు దేశాల అధినేతలు, ప్రతి నిధులు పాల్గొన్నారు. పదేండ్లకు పైగా ఉప్పు-నిప్పుగా ఉన్న ఇరాన్-సౌదీ అరేబియా మధ్య ఈ ఏడాది మార్చి నెలలో చైనా కుదిర్చిన సయోధ్య కారణంగా దశాబ్దం తరువాత తొలిసారిగా ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసి సౌదీలో అడుగుపెట్టాడు. అదే విధంగా అరబ్ లీగ్‌లో పున:ప్రవేశానికి అంగీకరించటంతో సిరియా నేత అసాద్ కూడా రియాద్ సమావేశంలో భాగస్వామి అయ్యాడు. ఇజ్రా యిల్ దాడులను ఖండించటమే గాక దాని మీద ఆర్థిక, రాజకీయ ఆంక్షలను అమలు జరపాలని ఇరాన్ చేసిన ప్రతిపాదనకు కొన్ని దేశాలు వ్యతిరేకత వెల్లడించటంతో ఖండన వరకే తీర్మానంలో పొందుపరిచారు. అయినప్పటికీ ఐక్యత పెరగటం ఒక ముఖ్యపరిణామం. ఇది ఇజ్రాయిల్ మీద మరింత వత్తిడిని పెంచుతుంది. అడ్డగోలుగా దాన్ని సమర్థించే దేశాలు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొనేట్లు చేసింది. పాలస్తీనా విముక్తి కోసం పోరాడుతున్న హమాస్ సంస్థకు అన్ని విధాలుగా ఇరాన్ మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్‌తో సాధారణ సంబంధాలను ఏర్పాటు చేసుకొనేందుకు ఇటీవలి కాలంలో అమె రికా అనేక దేశాలను అదిరించి బెదిరించి లొంగదీస్తున్నది, ఒప్పందాలు చేయిస్తున్నది.

గాజాపై ఇజ్రాయిల్ మారణకాండ ప్రారంభానికి కొద్ది వారాల ముందు సౌదీ అరేబియా రాజు కూడా ఇజ్రాయిల్‌తో సానుకూల సంబంధాలకు చర్చలు జరుగుతున్నట్లు ప్రకటించాడు. గత కొద్ది సంవత్సరాలుగా అరబ్బు, ఇస్లా మిక్ దేశాలతో సంబంధాల ఏర్పాటు సాగుతున్నది. యూ దులు, ముస్లింలు అబ్రహాంను దేవదూతగా పరిగణిస్తారు గనుక అవి కుదుర్చుకుంటున్న ఒప్పందాలను అబ్రహాం పేరుతో పిలుస్తున్నారు. 2020 తరువాత యునైటెట్ అరబ్ ఎమిరేట్స్, బహరెయిన్, మొరాకో, అంతకు చాలా ఏండ్ల ముందు ఈజిప్టు, జోర్డాన్ ఒప్పందాలు చేసుకున్నాయి. వీటన్నింటి వెనుక అమెరికా ఉంది. ఈ ఒప్పందాలు చేసుకున్న దేశాల మధ్య వాణిజ్యం, యాత్రీకుల రాకపోకలు పెరగటం తప్ప అంతకు మించి పురోగతి లేదు. దానికి ప్రధాన కారణంగా పాలస్తీనా రాజ్య ఏర్పాటును ఇజ్రాయెల్, అమెరికా అడ్డుకోవటమే. తాజా పరిణామాలు దేనికి దారి తీసేది చూడాల్సి ఉంది. హమాస్‌కు ఇరాన్ మద్దతు బహిరంగ రహస్యమే. మధ్యధరా సముద్రంలో పెద్ద ఎత్తున అమెరికా నౌకాదళాన్ని మోహరించినప్పటికీ ఇటీవలి కాలంలో ఇరాక్, సిరియా, ఎమెన్లలో ఇరాన్ మద్దతు ఉన్న సాయుధశక్తులు 40 డ్రోన్, రాకెట్ల దాడులు చేశాయి.

ఇజ్రాయిల్‌కు ఆయుధాల విక్రయాన్ని నిలిపివేయాలని, పశ్చిమగట్టుతో గాజా సంబంధాన్ని తెంచివేయాలనే యత్నాలను అంగీకరించేది లేదని రియాద్ సభ స్పష్టం చేసింది. ఈ సమావేశంలో విబేధాలు కూడా వెల్లడయ్యాయి. ఇజ్రాయెల్ మిలిటరీని ఉగ్రవాద సంస్థగా పరిగణించాలని, అసలు ఇజ్రాయెల్ ఉనికినే గుర్తించరాదని, ఆర్థిక, రాజకీయ ఆంక్షలు విధించాలన్న ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించ లేదు. 1967జూన్ 4 నాటి సరిహద్దులు, ప్రాంతాలతో జరూసలెం రాజధానిగా పాలస్తీనా ఏర్పాటు జరగాలని అరబ్బు దేశాలు కోరాయి. రియాద్ సభ ఆమోదించిన తీర్మా నం పట్ల తమకు కొన్ని మినహాయింపులున్నాయని ఇరాన్ అధ్యక్షుడు వెంటనే ప్రకటించాడు. ఆ మేరకు వాటి గురించి జడ్డాలోని అరబ్‌లీగ్ కార్యాలయానికి అధికారికంగా తెలియ చేశారు. అరబ్-ముస్లిం దేశాలు తీసుకున్న వైఖరిని తాము ఆమోదించటం లేదని గాజాలో ఉన్న ఇస్లామిక్ జీహద్ సంస్థ ప్రకటించింది. అవి తమ బాధ్యతను విస్మరించినట్లు అది పేర్కొన్నది. ఇజ్రాయిల్‌తో అన్ని రకాల సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని అల్జీరియా ప్రతిపాదించింది.

రియాద్ సమావేశంలో పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ ప్రతిపాదనల సారం ఇలా ఉంది. దురాక్రమణలు, దాడులను నివారించాల్సిన బాధ్యత కలిగిన భద్రతా మండలి దానికి కట్టుబడి ఉండాలి, వైద్య, ఆహార సరఫరాలను అనుమతించాలి, బలవంతంగా నిర్వాసితులను కావించటాన్ని అడ్డుకోవాలి. రెండు దేశాలను ఏర్పాటు చేయాలన్న తీర్మానాన్ని ఉల్లంఘించి పాలస్తీనా ప్రాంతాలను దురాక్రమించటం, యూదుల నివాసాలను పెంచటాన్ని నివారించేందుకు గతంలో చేసిన అన్ని ప్రయత్నాలు విఫలం చెందాయి, ఇప్పుడు మారణకాండకు పూనుకున్నారు, ఈ కారణంగా మిలిటరీ, భద్రతా పరిష్కారాలను అంగీకరించేందుకు అంగీకరించం. గాజా ప్రాంతం పాలస్తీనాలో భాగంగానే ఉండాలి, గాజా, పశ్చిమగట్టుతో సహా పాలస్తీనా ప్రాంతాలన్నీ ఉండే విధంగా ఒక సమగ్ర రాజకీయ పరిష్కారం కావాలి. 2007 నుంచి గాజాలో పాలస్తీనా అథారిటీ 20బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది, తమ పౌరుల పట్ల అథారిటీ బాధ్యత అది. పాలస్తీనా రాజ్యం, పౌరులకు భద్రతా మండలి రక్షణ కల్పించాలి. సర్వసత్తాక రాజ్యాన్ని సాధించేందుకు ఆచరణాత్మకమైన పరిష్కారం కావాలి. క్వుద్స్ (అరబ్బీలో జెరూసలెం పేరు) రాజధానిగా పాలస్తీనా రాజ్యాన్ని ఏర్పాటు చేయాలి, ఐరాస 149వ తీర్మానాన్ని అనుసరించి అది జరగాలి. అంతిమంగా రాజ్య స్థిరత్వానికి గాజా పునర్‌నిర్మాణంతో సహా ప్రభుత్వానికి అవసరమైన ఆర్థిక సాయానికి అంతర్జాతీయ మద్దతు అవసరం అని అబ్బాస్ స్పష్టం చేశారు

రియాద్ సమావేశం ఒక విధంగా మధ్యప్రాచ్యంలో అమెరికా వ్యూహానికి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ఇజ్రాయిల్-సౌదీ, ఇతర దేశాల మధ్య సాన్నిహిత్యాన్ని కుదర్చాలని చూస్తున్న యత్నాలకు తాత్కాలికంగా విఘాతం కలిగినట్లే. ఇజ్రాయిల్‌ను అమెరికా అదుపు చేయకుండా సమర్థించటం, గాజా పరిణామాలతో అరబ్ దేశాలు ఆశా భంగం చెందాయి. రియాద్ సభకు ముందు నవంబరు తొమ్మిదిన ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో ఆర్థిక సహకార సంస్థ(ఇసిఓ) పదహారవ సమావేశం జరిగింది. దీన్లో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రెయిసీ, టర్కీ అధినేత రిసెప్ తయిప్ ఎర్డోగన్ వంటి వారు పాల్గొన్నారు. 1980 దశకం నుంచి పశ్చిమాసియాలోని పాలకవర్గాలపై అమెరికా పట్టు బిగిస్తున్నది. సోవియట్‌ను కూల్చివేసిన తరువాత అది మరింత వేగం పుంజుకుంది. తన మిలిటరీ, ఆర్థికశక్తితో పూర్తి ఆధిపత్యాన్ని సాధించేందుకు పూనుకుంది. ఇరాన్, సిరియా కొరకరాని కొయ్యలుగా ఉన్నాయి. ఆంక్షలతో వాటిని సాధించేందుకు చూస్తున్నది. మిగిలిన దేశాలన్నీ చేతులెత్తేసిన కారణంగానే తరువాత కాలంలో విస్మరించిన ఓస్లో ఒప్పందాలను 1993, 95లో పాలస్తీనా విమోచనా సంస్థతో బలవంతంగా ఒప్పించారు. అంగీకరించకపోతే మద్దతు వెనక్కు తీసుకుంటామని కొన్ని దేశాలు బెదిరించాయి. దీంతో ఇజ్రాయిల్ మరింతగా రెచ్చిపోతున్నది. ఈ



గాజాతో సరిహద్దును కలిగిన ఈజిప్టు రాఫా వద్ద గేట్లను తెరవాలని ఇజ్రాయెల్, అమెరికా చేసిన వినతిని ఈజిప్టు తిరస్కరించింది. అదే జరిగితే లక్షల మంది పాలస్తీనియన్లను ఈజిప్టులోకి తరమాలన్నది వాటి ఎత్తుగడ. కావాలంటే ఖాళీ చేయించిన పాలస్తీనియన్లను నెగెవ్ ఎడారిలోకి పంపండని కూడా అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసి ఉచిత సలహా ఇచ్చాడు. అయితే అదే పెద్ద మనిషి ఇజ్రాయెల్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా జనంలో వస్తున్న స్పందన చివరికి తన కుర్చీకే ఎసరు తెస్తుందని భావించి నిరసన ప్రదర్శనలు జరిపేందుకు అనుమతించాల్సి వచ్చింది.

పూర్వరంగంలోనే హమాస్ రంగంలోకి వచ్చింది. గాజాపై దాడులతో ఆ ప్రాంతంలోని దేశాలన్నీ తమ వైఖరులను సవరించుకోవాల్సి వచ్చింది. గాజాతో సరిహద్దును కలిగిన ఈజిప్టు రాఫా వద్ద గేట్లను తెరవాలని ఇజ్రాయెల్, అమెరికా చేసిన వినతిని ఈజిప్టు తిరస్కరించింది. అదే జరిగితే లక్షల మంది పాలస్తీనియన్లను ఈజిప్టులోకి తరమాలన్నది వాటి ఎత్తుగడ. కావాలంటే ఖాళీ చేయించిన పాలస్తీనియన్లను నెగెవ్ ఎడారిలోకి పంపండని కూడా అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసి ఉచిత సలహా ఇచ్చాడు. అయితే అదే పెద్ద మనిషి ఇజ్రాయెల్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా జనంలో వస్తున్న స్పందన చివరికి తన కుర్చీకే ఎసరు తెస్తుందని భావించి నిరసన ప్రదర్శనలు జరిపేందుకు అనుమతిం చాల్సి వచ్చింది. 2013లో ఈజిప్టులో సంభవించిన మిలిటరీ తిరుగుబాటు తరువాత ఇలా వీధుల్లోకి జనాన్ని అనుమతించటం ఇదే ప్రథమం అంటున్నారు. ఇజ్రాయిల్‌కు నిరసన తెలుపుతూ టర్కీ తన రాయబారిని వెనక్కు పిలిచింది. జో బైడన్ జోర్డాన్ వచ్చి మంతనాలు జరిపినప్ప టికీ జోర్డాన్ ఇజ్రాయిల్ దాడులను ఖండించక తప్పలేదు. చివరికి అది కూడా రాయబారిని వెనక్కు పిలిచింది. బహెరెయిన్ ఇజ్రాయిల్ రాయబారులను బహిష్కరించింది. ఒక్క ఇజ్రాయిల్‌కే కాదు, సౌదీ అరేబియాకూ ఇరాన్ నుంచి ముప్పు ఉందని అమెరికా చెప్పినప్పటికీ తోసి పుచ్చి సౌదీ గాజా అంశంలో ఇరాన్‌తో కలసి నడుస్తోంది. వీటన్నింటినీ చూస్తే తెల్లవారే సరికి అరబ్-ఇస్లామిక్ దేశాలన్నీ ఇజ్రా యిల్‌ను ఏదో చేస్తాయని చెప్పలేము గాని మధ్య ప్రాచ్యం, పశ్చిమాసియా భౌగోళిక- రాజకీయ చిత్రంలో మార్పులు కనిపిస్తున్నాయి. ఇది అమెరికా ఆధిపత్యాన్ని ధిక్కరించటంలో ఒక ముందడుగే !

ప్రజా పక్షపాతి - సుప్రీం కోర్టు న్యాయమూర్తి
కృష్ణ అయ్యర్

సమాజంలో అట్టడుగు పేదలకు సామాజిక న్యాయం అందించాలని, పేదలందరికి హక్కులు అనుభవించే పరిస్థితులు ఏర్పడాలని ఆ వైపుగా కాంక్షించి, అందుకోసం విశేషంగా కృషి చేసిన విశిష్ట న్యాయమూర్తి క్రిష్ణ అయ్యర్. నవంబర్ 15న ఆయన జన్మదినం సందర్భంగా అతని ఆచరణను గుర్తుచేసుకోవాలి. న్యాయమూర్తులకు అతీంద్రియ శక్తులు ఏమీ ఉండవు. అదే విధంగా జడ్జిలా ఎవరూ న్యాయ శాస్త్రవేత్తలు కూడా కాదు. కాని ప్రజల నిరంతర పోరాట కార్యాచరణలో పాల్గొంటూ ప్రజల మౌళిక సమస్యల కోసం చేస్తున్న ఉద్యమాలను అవగాహన చేసుకోగలిగే క్రియాశీల వ్యక్తి. అలాంటి అవగాహనతో ఉన్న న్యాయమూర్తిగా ఉండి సుప్రీంకోర్టు జడ్జి పదవికే గౌరవాన్ని, గొప్పతనాన్ని తెచ్చినవాడు జస్టిస్ క్రిష్ణ అయ్యర్. అతని తండ్రి వి.వి. రామ అయ్యర్ పేరున్న న్యాయవాది. క్రిష్ణ అయ్యర్ 1935లోనే అన్నామలై విశ్వ విద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో, ఇంగ్లీష్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. జర్నలిస్టు కావాలనే కోరిక ఉన్నా కాని తండ్రి ప్రోద్భలంతో మద్రాసు లా కాలేజీలో చేరి 1937లో న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. పేద రైతులు, శ్రామికుల తరపున ఎలాంటి ఫీజులు లేకుండానే కేసులు వాదించేవాడు. పేద ప్రజల మీద భూస్వాముల దోపిడిని, పోలీసుల దౌర్జన్యాలను తీవ్రంగా వ్యతిరేకించేవాడు. రాజకీయ నాయకులు ప్రత్యేకంగా వామపక్ష నాయకుల విడుదల కోసం కోర్టుల్లో కేసులు వాదించేవాడు. కేరళలో వామపక్ష ఉద్యమాలు బలంగా ఉండి పేద ప్రజల పోరాటాలు కొనసాగడం, నాయకులను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టు చేయడం, క్రిష్ణ అయ్యార్ వారిని విడిపించుకోవడానికి ఎక్కువ కృషి చేయడంలో వామపక్షవాదిగా గుర్తింపు వచ్చింది. 1959లో కేంద్ర ప్రభుత్వం కేరళలో అధ్యక్ష పాలనను విధించింది. కేరళలోని ఈఎంఎస్ ప్రభుత్వాన్ని రద్దు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను మొట్టమొదటి సారిగా ఉపయోగించింది కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం రద్దు కావడంతో కేరళ హైకోర్టులో ప్రాక్టీస్ మొదలుపెట్టాడు.

కృష్ణ అయ్యార్ దృష్టిలో 'ప్రజలు' అంటే ఎవరు అనే విషయంలో స్పష్టమైన వైఖరి ఉంది. రాజ్యాంగ పీఠికలో 'ప్రజలమైన మేము' అంటే కసాయివారు, రొట్టె తయారు చేసేవారు, కొవ్వొత్తులను తయారు చేసేవారు, ఇంకా వెట్టిచాకిరీ చేసేవారు, 'పేవ్‌మెంట్లపై బతికేవారు' అనే అర్థాన్ని చెప్తారు. ఇంకొక సందర్భంలో సమాజంలో బాధలకు గురవుతున్న వారిని సంబోధిస్తూ - నాలుకలేనివారు, చితికిపోయిన వారు, దెబ్బలు తిన్నవారు, పోలీసుల చిత్రహింసలకు బలైనవారు, పేదరికంలో చిక్కుకున్నవారు, అత్యాచారాలకు గురైనవారు, ఫలితంగా గర్భవతులైనవారు, వరకట్న చావులకు గురైనవారు, అగ్నికీలలకు బలైన మహిళలు, చిత్రహింసలకు బలైన ఖైదీలు, మురికివాడల్లో నివసించేవారు, రోడ్లపై నిరాశ్రయులు, వెట్టిచాకిరీ చేసేవారు, చెమటోడ్చే శ్రామికులు, లింగ వివక్షతకు గురైనవారు - వీరంతా మార్క్స్ పరిభాషలో పెద్ద పారిశ్రామిక సైన్యం లేదా డిస్పోజెబల్ ప్రజలు. వీరికి హక్కులు అనుభవించే పరిస్థితిని సామాజిక న్యాయాన్ని కల్పించాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగాన్ని సాధనంగా, ఆయుధంగా ఎంచుకున్నాడు. 'ఎవరైనా సరే, సాధారణ ప్రజలకు సామాజిక న్యాయాన్ని నిరాకరించినా, నిర్లక్ష్యం వహించినా వారు రాజ్యాంగ వ్యతిరేకులే' అని అంటారు. పేదరికం కారణంగా సమాజంలోనే మెజారిటీ ప్రజలు కోర్టులకు రాలేకపోతున్నారనీ, ఫలితంగా తమ హక్కులను పొందలేక పోతున్నారనే ఆలోచనతోనే ప్రజాహిత వ్యాజ్యం (పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్) అనే కొత్త విధానానికి అంకురార్పణ చేశారు కృష్ణ అయ్యర్. రత్లామ్ మునిసిపాలిటీ కేసులో ప్రజాహిత వ్యాజ్యం గురించి వివరించాడు. కృష్ణ అయ్యర్‌తో పాటు జస్టిస్ చిన్నపరెడ్డి కూడ ఈ తీర్పు ఇవ్వడంలో భాగస్వామి. గతంలో బాధితుడు మాత్రమే కోర్టులో ఫిర్యాదు చేయడం లేదా రిట్ పిటిషన్ వేయాలనే నియమం ఉంది. బాధితుల తరపున, ప్రత్యేకించి పేదల తరపున, హక్కులు కోల్పోయిన, బలహీన, బడుగు వర్గాల తరపున, వాళ్ల హక్కుల కోసం ఎవరైనా కోర్టులో రిట్ పిటిషన్ వేయవచ్చని వెసులుబాటు కల్పించారు. దీన్నే ప్రజాప్రయోజన లేదా ప్రజాహిత వాజ్యం అంటారు. ఈ వెసులుబాటులో హక్కుల కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు, పేదల తరపున హక్కుల కోసం ప్రజాహిత వాజ్యాలు వేసి న్యాయం పొందారు. సుప్రీంకోర్టు జడ్జీలు మరింత ముందుకుపోయి ఖైదీలు ఇచ్చిన టెలిగ్రాంలకు, బాధితులు రాసిన ఉత్తరాలను, పత్రికల్లో హక్కుల ఉల్లంఘన జరిగిన సంఘటనల వార్తలను, తమంతకు తామే రిట్ పిటిషన్లుగా స్వీకరించి బాధితులకు ఉపశమనం కల్పించారు. సుప్రీంకోర్టు, హైకోర్టులు బాధితులకు పోరాట కేంద్రాలుగా మారిపోయాయి. ఈ ప్రయోగాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తులందరూ ఆహ్వానించారు.

ప్రత్యేకించి బెంగుళూరు వాటర్ సీవేజ్ కేసులో (1978) పారిశ్రామిక సంబంధాల చట్టంలో 'పరిశ్రమ' అనే పదానికి విస్తృతమైన అర్థాన్ని ఇచ్చారు. ఆసుపత్రులలో, స్కూళ్లలో, యూనివర్సిటీలలో పని చేసే కార్మికులకు ఈ చట్టం వర్తిస్తుందని చెప్పారు. తానే స్వయంగా 'పరిశ్రమ'కు నిర్వచనం ఇచ్చాడు. కాని, ఇంతవరకు పారిశ్రామిక వివాదాల చట్టానికి ప్రభుత్వాల సవరణ తీసుకురాలేదు. పెట్టుబడి దారులు, శ్రామికుల మధ్య వివాదాల్లో ఎప్పుడు శ్రామికుల పక్షమే వహించాడు. బాధితులకు అనుకూలంగా తీర్పులిచ్చాడు. బచ్చన్సింగ్ కేసులో ఉరి శిక్షలపై వ్యతిరేకతను తెలుపుతూనే కేవలం అరుదైన కేసుల్లోనే మరణ శిక్ష విధించాలనే తీర్పు ఉరిశిక్షల రద్దుకై జరుగుతున్న ఉద్యమానికి స్ఫూర్తిని ఇచ్చారు. అంతేకాకుండా ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు గురైన వారికి నష్టపరిహారం చెల్లించాలనే విధానాన్ని తన తీర్పుల ద్వారా వ్యవస్థీకృతం చేశారు. ఆయన తీర్పుల సారాంశాన్ని ఒక్క మాటలో చెప్పాలంటే 'కనీస మానవ అవసరాలైన కూడు, గుడ్డ, నివాసం ప్రాథమిక హక్కులుగా, స్వేచ్ఛలు'గా నిర్వచించాడు.


జస్టిస్ కృష్ణ అయ్యర్ జీవితం, బాధిత ప్రజలపట్ల ప్రేమ, వారి హక్కుల పట్ల నిబద్ధత, మనకు ఆదర్శంగా నిలుస్తాయి. రాజ్యాంగం, చట్టాల్లో ఎన్ని పరిమితులు ఉన్నా వాటిని ప్రజలకు అనుకూలంగా విశ్లేషిస్తూ, అనువదిస్తూ న్యాయం చేసే సృజనాత్మక శక్తికి కృష్ణ అయ్యర్ ఒక ప్రతీక. హక్కులనే ఆయుధంతో కోర్టుల్లో న్యాయం కోసం పోరాటం చేయడం ఎలాగో కృష్ణ అయ్యర్ నుంచి నేర్చుకోవాలి. కృష్ణ అయ్యర్ తీర్పులు, వాటిల్లోని విశ్లేషణ, వ్యాఖ్యానం హక్కుల కార్యకర్తలకు విజ్ఞాన భండారంగా పనికొస్తాయి. ఆయన వెలువరించిన తీర్పులపైనే చాలా మంది పరిశోధనలు చేసి పుస్తకాలు రాశారు. న్యాయ వ్యవస్థ అనేది ఏ సమాజంలో అయినా రాజ్యాంగ యంత్రంలో భాగమైన ఒకా నొక అంగమే తప్ప మరొకటి కాదు. బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ ఉనికిలో ఉంటే, న్యాయ వ్యవస్థ కూడా పూర్తి స్వతంత్రంగా వివరించ గలిగే అవకాశం ఉంటుంది.

(జస్టిస్ క్రిష్ణ అయ్యర్ జన్మదినం సందర్భంగా...)

- ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి, పౌర హక్కుల సంఘం

శాసనసభ ఎన్నికల్లో ఓటర్ల చైతన్యమే కీలకం

2023 నవంబర్ 30న తెలంగాణ శాసనసభకు పోలింగ్ జరుగబోతున్నది. వివిధ రాజకీయ పార్టీలు తమకే ఓటు వేయాలంటూ విస్తృత ప్రచారం సాగిస్తున్నారు. ఆకర్షణీయమైన మ్యానిఫెస్టోలు ప్రకటించారు. గతంలో ప్రకటించిన మ్యానిఫెస్టోలు ఎంతవరకు అమలయ్యాయి? పరిశీలిస్తే పాలక పార్టీల మ్యానిఫెస్టోలు ఎక్కువ శాతం కాగితాలకే పరిమితమయ్యాయి. నామినేషన్లు ప్రారంభం కాకముందు నుండే అభ్యర్థుల ప్రచారం సాగుతున్నది. వాహనాలపై ఆకర్షణీయ ప్రచారం, సోషల్ మీడియా వినియోగం, పట్టుక వచ్చిన జనంతో బహిరంగసభలు, రోడ్‌షోలతో విపరీతమైన హడావిడి చేస్తున్నారు. పాలకవర్గాలు పథకాలు ప్రారంభించడం, అమలు చేయకుండా పక్కన పడేస్తున్నారు. దళితుల మూడెకరాల భూ పంపిణీ, దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, పంటల బీమా, కనీస మద్దతు ధరల అమలు, అందరికీ విద్య అందరికీ వైద్యం, ఆవాసాల కల్పన, ఉపాధి కల్పనల కోసం ఉద్యమాలు సాగిస్తూనే ఉన్నారు. తాత్కాలిక ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కోసం పోరాడుతున్నారు. కనీస వేతనాల అమలుకు నిరంతర ఉద్యమాలు సాగుతున్నాయి. ప్రజల సమస్యల పరిష్కారం పూర్తి కాకుండానే మ్యానిఫెస్టో అమలు జరిగిపోయినట్టు, ప్రజల జీవనా దాయం పెరిగినట్టు ప్రచారం జరుగుతున్నది. రాష్ట్రంలో తలసరి ఆదా యం పెరిగినప్పటికీ, ఆదే స్థాయిలో ప్రజల దారిద్ర్యం కూడా పెరుగుతున్నది. అయి నప్పటికీ దేశంలో రాష్ట్రం ప్రథమ స్థాయిలో ఉన్నట్లు చెపుతున్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో భూ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. పైగా, పాలక వర్గంలోని వారితో సహా పలుకుబడి కలిగిన వారి ఫాంహౌజ్‌ల పేరుతో పేదల భూములు లాక్కుంటున్నారు. చివరి ఆసైన్డ్ భూములతో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణను పెద్దఎత్తున సాగుతున్నాయి. గ్రామీణ సీలింగ్ చట్టం అటకెక్కింది. చట్ట విరుద్ధంగా భూ సేకరణ జరుగుతున్నది. ల్యాండ్ పూలింగ్ అనే కొత్త పథకం ద్వారా ఎలాంటి పరిహారం ఇవ్వకుండా అభివృద్ధి కోసం పేదల భూములు లాక్కుంటున్నారు. సాగుదార్లను, కౌలు దార్లను రెవెన్యూ రికార్డుల నుండి తొలగించారు. రెవెన్యూ కోర్టుల రద్దుతో వేల కేసులు సివిల్ కోర్టుకు వెళ్తున్నాయి. అధిక ఫీజులు చెల్లించి సివిల్ కోర్టులలో కేసులు వేస్తున్నారు. అవి పరిష్కారం కావడానికి విపరీత కాలయాపన జరుగుతున్నది. గ్రామాభివృద్ధి చేస్తామని ఎంతో ఉత్సాహంతో ఎన్నికైన సర్పంచ్‌లు తమ సొంత డబ్బు లేదా అప్పులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఏండ్లు గడిచినా చేసిన పనులకు నిధులు రాకపోవడంతో అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు కూడా సక్రమంగా గ్రామాలకు రావడం లేదు. అక్షరాస్యతలో రాష్ట్రం నేటికి 66.4 శాతం మాత్రమే ఉంది. గ్రామాలలో ప్రయివేటు పాఠశాలల ప్రభావం విస్తరిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గిపోయి, పాఠశాలలు రద్దు చేసే పరిస్థితి ఏర్పడింది. వైద్య రంగం గ్రామీణ స్థాయిలకు విస్తరిస్తుందని చెప్పినప్పటికీ పేదలకు తగిన సహాయం అందడం లేదు. మ్యానిఫెస్టోలలో ఆరోగ్యశ్రీకి లక్షల రూపాయలు కేటాయించి నప్పటికీ ప్రయివేటు హాస్పిటల్స్‌లో పేదలకు వైద్య సౌకర్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. తిరిగి ఆరోగ్య శ్రీకి ప్రతి మనిషికి రూ.15 లక్షల వరకు వైద్యం చేస్తామని ప్రకటించారు. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరుగుతుంది. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో 25-30 శాతం నిరుద్యోగులు పెరిగారు. చేసిన వాగ్దానాలు అమలు కాలేదు. ఉద్యోగాల కోసం జరిగిన పరీక్షలు వృథా అయ్యాయి. పట్టణాలకు వలసొచ్చిన కార్మికులు పనులు కోల్పోయి గ్రామాలకు వెళ్ళిపోతున్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ వల్ల ఉపాధి తగ్గిపోతున్నది. గ్రామాలకు వచ్చిన వలస కార్మికులు వ్యవసాయేతర పనుల కోసం వేట సాగిస్తున్నారు.



సారంపల్లి మల్లారెడ్డి

ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడానికి ప్రజలపై భారాలు

ప్రభుత్వ బడ్జెట్‌కు ఆదాయం పెంచుకోవడానికి మద్యం, భూముల రిజిస్ట్రేషన్, వాహన పన్నుల ద్వారా పేదలపై భారం వేస్తున్నారు. ప్రజలు ఆదాయంలో పెద్ద మొత్తం మద్యం కోసం వ్యయం చేస్తున్నారు. బెల్ట్ షాపుల పేరుతో ప్రతి వార్డుకు షాపులు పెట్టారు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు ఎక్కువ మద్యం అమ్మకాలు సాగాలని ఒత్తిడి తెస్తున్నారు. పేదలు కొనుగోలు చేసిన ఆస్తుల రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగడంతో కొనుగోలు నిలుపుదల చేశారు. దీనికితోడు ఉపాధి హామీ పనుల్లో యంత్రాల శాతాన్ని 45 శాతం వరకు పెంచారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టానికి కేటాయింపులు పెద్ద ఎత్తున తగ్గించింది. ఉపాధి హామీ పనులు జరిగినప్పటికీ చెల్లింపులకు నెలల తరబడి కాలయాపన జరుగుతున్నది. ఆర్థిక భారాలకు తోడు కుల, మత పరమైన తగాదాలతో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయి. మహిళాలపై ఆఘాయిత్యాలు, బాలికల అమ్మకాలు జరుగుతున్నాయి. షీటీంలు పెట్టినప్పటికీ నేరాల సంఖ్య పెరుగుతున్నదే తప్ప, తగ్గడం లేదు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం పెరిగినప్పటికీ 30 శాతం ప్రజల ఆర్థిక ఆదాయం తగ్గి దారిద్ర్యంలోకి నెట్ట బడుతున్నారు. అయినా, పెటుబడిదారులకు లాభాలు కట్టబెట్టే పార్టీలు తమ మ్యానిఫెస్టోలలో పేదలకు అనేక పథకాలు ప్రకటిస్తున్నారు. భ్రమలు కల్పిస్తున్నారు. ఈ పరిస్థితులలో ఓటర్లు రాజకీయ పార్టీల హామీలను, గత చరిత్రను తెలుసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.



ఆర్థిక భారాలకు తోడు కుల, మత పరమైన తగాదాలతో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయి. మహిళాలపై ఆఘాయిత్యాలు, బాలికల అమ్మకాలు జరుగుతున్నాయి. షీటీంలు పెట్టినప్పటికీ నేరాల సంఖ్య పెరుగుతున్నదే తప్ప, తగ్గడం లేదు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం పెరిగినప్పటికీ 30 శాతం ప్రజల ఆర్థిక ఆదాయం తగ్గి దారిద్ర్యంలోకి నెట్ట బడుతున్నారు. అయినా, పెటుబడిదారులకు లాభాలు కట్టబెట్టే పార్టీలు తమ మ్యానిఫెస్టోలలో పేదలకు అనేక పథకాలు ప్రకటిస్తున్నారు. భ్రమలు కల్పిస్తున్నారు.

వామపక్ష పాలిత రాష్ట్రాల అభివృద్ధి

కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపురలలో వామపక్షాలు 30 సంవత్సరాల పాటు పరిపాలన సాగించి దేశంలో అత్యున్నత స్థానంలో రాష్ట్రాలను నిలబెట్టాయి. ప్రస్తుతం కేరళ ప్రభుత్వం మార్గదర్శకంగా, పారదర్శకంగా పనిచేస్తున్నది. ఆ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడానికి వ్యతిరేక వర్గాలు ఎన్ని ప్రయత్నాలు చేసిన అక్కడి ఓటర్లు వరుసగా రెండవ సారి సీపీఐ(ఎం) పార్టీని బలపరిచారు. ఈ రాష్ట్రాలలో భూ సమస్యలు పూర్తిగా పరిష్కరించబడ్డాయి. పేదలందరికీ భూమి లభించింది. ముఖ్యంగా అక్షరాస్యతలో 96-100 శాతం అభివృద్ధి సాధించారు. మహిళల అక్షరాస్యత కూడా 96 శాతానికి పెంచారు. ఈ మూడు రాష్ట్రాల అక్షరాస్యతను పరిగణనలోకి తీసుకోవడం వలన దేశంలో అక్షరాస్యత 74.6 శాతానికి పెరిగింది. ఉపాధిహామీ పనులు ఈ రాష్ట్రాల్లో పారదర్శకంగా జరిగాయి. ప్రజల జీవన ఆదాయం పెంచడానికి ఉపాధి కల్పన పథకాలు పెద్ద ఎత్తున అమలు జరిపారు. వైద్యరంగంలో అభివృద్ధి సాధించారు. ప్రసూతి మరణాలు, శిశు మరణాలు దేశంలోనే అతి తక్కువ ఉన్నాయి. పౌష్టికాహార లోపం 20 శాతానికి తగ్గింది. ప్రతి పనికి కనీస వేతనాలు అమలు చేస్తున్నారు. కేరళలో దినకూలి రూ.758లు ఇస్తున్నారు. ధాన్యానికి బోనస్‌గా క్వింటాలుకు రూ.800లు ఇస్తున్నారు. మధ్య దళారీల పాత్రకు స్వస్తి పలికారు. స్థానిక సంస్థలకు 73,74 రాజ్యాంగాన్ని అమలు జరుపడమేగాక రాష్ట్ర బడ్జెట్‌లో 45 శాతం నేరుగా స్థానిక సంస్థలకు కేటాయించారు. సాగునీటి వనరులు గ్రామ పంచాయితీ నిర్వహిస్తున్నది. అవినీతి రహిత పాలన సాగిస్తున్నారు. 30 ఏండ్ల పాలనలో ఏ ఒక్క మంత్రిగాని, శాసన సభ్యుడుగాని చివరికి గ్రామ పంచాయతీ పాలకులు గానీ అవినీతికి పాల్పడిన దాఖలాలు లేవు. వామపక్షాల పాత్ర లేని రాష్ట్రాలలో అధికారానికి వచ్చిన సంవత్సరంలోపే పెద్ద ఎత్తున అవినీతిని పెంచి పోషిస్తున్నది. కోట్ల రూపాయలు అక్రమ సంపాదన సాగిస్తున్నారు. అంతేగాక కుల, మత ఘర్షణలు సృష్టిస్తున్నారు. మన బానిస కాలం నాటి కుల బహిష్కరణలు నేటికి కొనసాగుతున్నాయి. బానిస సమాజంలోని లక్షణాలను చాలా ప్రాంతాల్లో అమలు చేస్తున్నారు. జోగిని వ్యవస్థ, దేవదాసి వ్యవస్థ, దళితుల అంటరానితనం నేటికి కొనసాగిస్తున్నారు. ఈ అవలక్షణాలు వామపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల్లో కనబడవు. అందువల్ల కమ్యూనిస్టులను గెలిపించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలు పోటీ చేస్తున్న నియోజకవర్గాలలోని అభ్యర్థులను పెద్ద మెజార్టీతో గెలిపించాలి. చైతన్య యుతంగా పరిశీలించి కమ్యూనిస్టులకు ఓట్లు వేసి తెలంగాణ పోరాట చరిత్రను పున:స్థాపితం చేయాలి. అందుకు ఈ శాసన సభ ఎన్నికలలో ప్రజలు చైతన్యయుతంగా ఓట్లు వినియోగించాలి.

రాజకీయ పార్టీలకు ఈసీ షాక్

- పలు ప్రకటనలపై నిషేధం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల సంఘం అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పాటు బీజేపీకి షాక్‌నిచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా ప్రసారం చేస్తున్న పలు ప్రకటనలపై నిషేధం విధించింది. అక్టోబర్ 9 నుంచి ఇప్పటి వరకు 416 ప్రకటనలకు అనుమతివ్వగా వాటిలో కొన్నింటి రూపు రేఖలు మార్చి తప్పుగా ప్రసారం చేసిన 15ప్రకటనల అనుమతులను ఉపసంహరించుకుంటున్నట్టు తెలిపింది. కాంగ్రెస్‌కు చెందిన 6, బీజేపీకి చెందిన 5, బీఆర్ఎస్‌కు చెందిన 4 ప్రకటనలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్టు ఈసీ తెలిపింది. అనుమతి తీసుకున్న ప్రకటన కాకుండా మరో ప్రకటన ప్రసారం చేస్తున్నట్టు గుర్తించినట్టు వెల్లడించింది. ప్రసార మాధ్యమాలు సైతం ప్రకటనలు ప్రసారం చేసే సందర్భంలో వాటి అనుమతులను నిశితంగా పరిశీలించాలని సూచించింది.

పాముకు పాలు పోస్తే కాటేసే రకం

- రాఫినాపై బైండోవర్ కేసా?...ఇంటికొస్తా జాగ్రత్త
- మంత్రి అజయ్‌కి రేణుకా చౌదరి హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పాముకు పాలు పోస్తే కాటేసే రకం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అంటూ కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం కార్పొరేటర్ రాఫినా బేగంపై బైండోవర్ కేసా... ఇంటికొస్తా జాగ్రత్త అని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సునామీ వస్తుందనీ, బీఆర్ఎస్‌ను కడిగేస్తుందన్నారు. ఆ భయంతోనే కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మంగళవారం మాట్లాడారు. ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసి కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. 'అజయ్ నువ్వు ఓడిపోయిన తక్షణం అక్కడి నుంచి పారిపోతావ్. కాంగ్రెస్‌లో గెలిచి పార్టీ మారిన పువ్వాడ అజయ్ లాంటి వారిని దగ్గరకు తీసుకోవడం వల్లే కేసీఆర్ ఓడిపోతున్నారు' అని గుర్తు చేశారు. ఐటీ దాడులు చేస్తారని మేం పైసలు ఇంట్లో పెట్టుకొని కూర్చుంటామా? అవన్నీ తరలించేందుకు తమకు బీఆర్ఎస్‌లో ఎంతమంది కోవర్టులు ఉన్నారో మాకు తెలుసన్నారు. బీఆర్ఎస్‌కు కూడా కాంగ్రెస్‌లో కోవర్టులు ఉన్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 10 సీట్లు గెలుస్తామన్నారు.

ఐదు నెలల్లోనే ఐదు గ్యారంటీలు అమలు

- మా రైతుల పేరుతో బీఆర్ఎస్ డ్రామా
- కర్నాటక మంత్రి దినేష్ గుండురావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కర్నాటక ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నదని కర్నాటక మంత్రి దినేష్ గుండురావు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ హామీ ఇస్తే అమలు కావాల్సిందేనన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కర్నాటక రైతుల పేరుతో బీఆర్ఎస్ డ్రామా ఆడుతున్నదన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు మద్దతు లేకపోయినా కర్నాటకలో బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. దేశంలో లక్షల కోట్ల ఆస్తులను ధనికులు, వ్యాపారులు కొల్లగొడుతున్నారని చెప్పారు. విద్యుత్ విషయంలో తెలంగాణ పరిస్థితులకు కర్నాటక పరిస్థితులకు చాలా తేడా ఉందన్నారు. అయినా కర్నాటకలో ఎలాంటి సమస్య లేదన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు ఏమైనా అనుమానం ఉంటే కర్నాటక విజిట్ చేసేందుకు స్వాగతిస్తామన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సమస్య లేకుండా కరెంట్ చార్జీలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ముక్త భారత్‌ను బీజేపీ కోరుకుంది కానీ కాంగ్రెస్ ఏంటో వివిధ రాష్ట్రాల్లో గెలిచి చూపించామన్నారు. కర్నాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ వేగంగా పుంజుకుందన్నారు. అభివృద్ధి నినాదం మీద ఏర్పడ్డ తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలో ఉందన్నారు. తెలంగాణ మిగులు నిధులతో ఆర్థికంగా బలమైన రాష్ట్రమన్నారు.

రాష్ట్రంలో 18న అమిత్‌షా పర్యటన : ప్రేమేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 18న హోంమంత్రి అమిత్‌షా రాష్ట్రంలో పర్యటించనున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, లీగల్ సెల్ నాయకులు ఆంటోనీ రెడ్డి, జి రామారావు తదితరులు నేడు రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసి గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ఎన్నికల అధికారి తగు చర్యలు తీసుకోకపోతే కేంద్ర ఎన్నికల సంఘానికి, సుప్రీంకోర్టు సైతం వెళ్తామని చెప్పారు.

నిర్మల్ నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తల పైన అధికార పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారనీ, పోలీసులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అమిత్‌షా ఈనెల 18న గద్వాల నియోజకవర్గంలో 10 గంటలకు, నల్లగొండ పట్టణంలో 12 గంటలకు, వరంగల్ తూర్పు నియోజకవర్గం కోటలో మధ్యాహ్నం రెండు గంటలకు వివిధ ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటారని చెప్పారు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహిస్తారని తెలిపారు.

మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుపై విచారణ జరపాలి : ఉపాధ్యక్షులు నిరంజన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మేడిగడ్డ పిల్లర్ కుంగుబాటుపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు అయిందని కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ తెలిపారు. దానిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పిల్లర్లు కుంగిపోయిన అంశంపై కేంద్ర జలవనరుల శాఖ ఓ లేఖ రాసిందన్నారు. అందుకు ప్రతిగా ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రజత్‌కుమార్ లేఖ రాశారని గుర్తు చేశారు. అందులో ప్రభుత్వ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నదని చెప్పారు. ఆ విషయాలపై తాము ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,600	▲	110
22 క్యారెట్లు	- 55,550	▲	100
కిలో వెండి	- 76,000	▲	600



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 99
రిటైల్ (లైవ్)	రూ. 121
స్కిన్‌తో	రూ. 175
స్కిన్‌లెస్	రూ. 200

కాంగ్రెస్ వస్తే.. ఆరు నెలలకో సీఎం ఖాయం

కేసీఆర్‌ను ఓడించడానికి ఇతర రాష్ట్రాల నుంచి గంగిరెద్దుల్లా వస్తున్నారు

- కోమటి బ్రదర్స్‌కు డబ్బు పిచ్చి పట్టింది : మంత్రి కల్వకుంట్ల తారకరామారావు
- చిట్యాలలో రోడ్‌షో



నవతెలంగాణ- చిట్యాల టౌన్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకం ఆరునెలలకు ఒకసారి ముఖ్యమంత్రి మారే పథకమే తప్ప మరేమీ కాదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపును కాంక్షిస్తూ చిట్యాల పట్టణ కేంద్రంలోని పాలసెంటర్ నుంచి కనకదుర్గమ్మ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలంటే నకిరేకల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పరిపాలనలో నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేయలేదని, అలాంటి పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రి అయితే ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న వ్యక్తికి కేసీఆర్ బీమా వర్తింపజేస్తామని తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలోనే నల్గొండ జిల్లా అత్యధికంగా వరి పండించే జిల్లాగా అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే సౌభాగ్య లక్ష్మి పథకం కింద 18 ఏండ్లు నిండిన ప్రతి యువతికీ వివాహం జరిగేంత వరకు నెలకు రూ.3వేల భృతి ఇస్తామని, తెల్ల రేషన్ కార్డు ఉన్నోళ్లందరికీ రూ.400 గ్యాస్ సిలిండర్, రైతుబంధు ఎకరానికి రూ.10వేల నుంచి రూ.16 వేలకు పెంచుతామని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో 42,862 మందికి ఆసరా పెన్షన్లు ఇస్తున్నామని, 10,450 మందికి కల్యాణలక్ష్మి ఇచ్చామని, రైతు వేదిక, శ్మశానవాటికలు, నకిరేకల్ పట్టణంలో రూ.32 కోట్లతో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో చిట్యాల పట్టణంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి, పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. వెలిమినేడ్ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు డబ్బు పిచ్చి పట్టిందని అన్నారు. ఒక్క కేసీఆర్‌ను ఓడించడానికి దేశంలోని ప్రధానమంత్రి మోడీ, అమిత్ షా, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, డీకే శివకుమార్ లాంటి నాయకులు సంక్రాంతి పండుగకు వచ్చే గంగిరెద్దుల్లా వస్తున్నారని, ఇలాంటివారిని తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు. బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ సహకారంతో చిట్యాల పట్టణంలో రూ.39 కోట్లతో అభివృద్ధి పనులు, ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులను పూర్తి చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి పిల్లలే రేపటి పౌరులు

- నవతెలంగాణ బుక్‌హౌస్ మేనేజర్ వాసు
- చిల్డ్రన్స్ డే సందర్భంగా పుస్తక ప్రదర్శనశాల ప్రారంభం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేటి పిల్లలే రేపటి పౌరులని నవతెలంగాణ పబ్లిషింగ్ బుక్‌హౌజ్ జీఎం వాసు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవతెలంగాణ పబ్లిషింగ్ బుక్‌హౌజ్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి పిల్లలే రేపటి నవభారత నిర్మాతలు అని, వారి బంగారు భవిష్యత్ కోసం పుస్తకాల అవసరమన్నారు. పుస్తక ప్రదర్శనలో బాల సాహిత్యం, ఖగోళ చరిత్ర, మహనీయుల సందేశాలు, తదితర అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిని అన్ని సామాజిక తరగతులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా ఈ దేశ సమకాలిన మార్పు కోసం పుస్తకాల అధ్యయనం ఎంతో అవసరమని తెలిపారు. దేశంలో వస్తున్న మార్పులు, సామాజిక అసమానతలు, తెలంగాణ సాయుధ పోరాటం, రష్యా విప్లవం, మాక్సిం గోర్కి, దేశ సంస్కృతి వంటి అనేక విషయాలు పుస్తక పఠనం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఒక చినిగిన చొక్కానైనా తొడుక్కో.. ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న మహనీయని మాటలు గమనంలో ఉంచుకొని పుస్తకాదరణ పెంచుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నవతెలంగాణ మహబూబ్ నగర్ రీజనల్ మేనేజర్ ఎం కార్తీక్, డెస్క్ ఇన్‌చార్జి భాస్కర్, డివిజన్ ఇన్‌చార్జి ప్రవీణ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీలంకలో భూ ప్రకంపనలు

కొలంబో : హిందూ మహా సముద్రంలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత 6.2గా నమోదైంది. వీటి ప్రభావంతో కొలంబోలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయని జాతీయ భూకంపాల కేంద్రం (ఎన్‌సిఎస్) ఎక్స్‌లో పోస్టు పెట్టింది. మధ్యాహ్నం 12.30గంటల సమయంలో భూమి తీవ్రంగా కంపించిందని, సముద్రంలో శ్రీలంకకు ఆగ్నేయంగా 800కిలోమీటర్ల దూరంలో, 10కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం వుందని ఎన్‌సిఎస్ తెలిపింది. శ్రీలంకకు ఎలాంటి ప్రమాదం లేదని అధికారులను ఉటంకిస్తూ స్థానిక మీడియా పేర్కొంది. ఉత్తర సుమత్రా దీవులకు 1295 కిలోమీటర్ల దూరంలో భూ కంపం సంభవించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) తెలిపింది.

మన గెలుపును ఎవరూ ఆపలేరు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ చేతికి అధికారం ఇస్తే ఏం చేశారో మనందరికీ తెలుసని, ఇప్పుడు మళ్లీ వాళ్లకు ఓటేస్తే దళారీల రాజ్యం వస్తదని, రాష్ట్రం మళ్లీ వెనక్కి పోతదని తెలిపారు. అందుకే, ఓటు వేసేటప్పుడు ఒక్కసారి ఆలోచించుకొని, అభ్యర్థి ఎలాంటి వాడో.. అతని వెనకాల ఉన్న పార్టీ చరిత్ర ఏమిటో తెలుసుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. మంగళవారం నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్, జనగామ జిల్లా పాలకుర్తి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడాలేని పథకాలు రాష్ట్రంలో అమలు

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గంలోని అనుములలో జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ.. రైతులకు పెట్టుబడి సాయం, నాణ్యమైన 24 గంటలు ఉచిత కరెంటు, రైతు బంధు, రైతుబీమా పథకం, ధరణి పోర్టల్, మిషన్ భగీరథ నీళ్లు, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, కంటి వెలుగు లాంటి పథకాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అమలు చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ వాళ్లకు ఓటేస్తే మూడు గంటల కరెంట్ మాత్రమే వస్తదని, రైతు బంధు, రైతు బీమా, ధరణి పోర్టల్ మాయమై.. మళ్లీ దళారీల రాజ్యం వస్తుందని తెలిపారు. ప్రజల సొమ్ము దుబారా చేస్తున్నానని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అంటున్నారని, రైతులకు మూడు గంటలు విద్యుత్ సరిపోతుందని రేవంత్ రెడ్డి చెప్తున్నాడని, కర్నాటక ఉప ముఖ్య మంత్రి ఆ రాష్ట్రంలో ఐదు గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటు న్నారని.. అలాంటివారు తెలంగాణకు అవసరమా అని ప్రశ్నించారు. 2014లో తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు.. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తానని అసెంబ్లీలో ప్రకటన చేశానని, అప్పుడు సీఎల్పీ నేతగా ఉన్న జానారెడ్డి అది సాధ్యం కాదని ఎద్దేవా చేశారని, చేసి చూపిస్తానని సవాల్ విసిరితే ఉచిత కరెంటు ఇస్తే కాంగ్రెస్ కండువాను వదిలేసి గులాబీ కండువా కప్పుకుంటానని జానారెడ్డి సభ సాక్షిగా చెప్పారని గుర్తుచేశారు. అష్ట కష్టాలు పడి సంవత్సరం లోపే వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తే జానారెడ్డి కండువా మార్చకుండా మాట తప్పారని విమర్శించారు. ఇక్కడ కమ్యూనిస్టు యోధుడు చాలా కాలం ప్రజల కోసం పనిచేసిన నాయకుడు నోముల నరసింహయ్య చేతిలో జానారెడ్డి ఓడిపోయారని, నరసింహయ్య అకాల మరణంతో ఉప ఎన్నిక వస్తే ఆయన కొడుకు భగత్ చేతిలో మళ్లీ ఓడిపోయారని గుర్తు చేశారు. అలాంటి వారి మాటలను నమ్మొద్దని, నోముల భగత్‌ను గెలిపిస్తే తానే నియోజకవర్గాన్ని అభివద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కె.కేశవ రావు, బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ యాదవ్, ట్రైకా చైర్మెన్ రామచంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లుగా సంక్షేమ పాలన అందించాం

తెలంగాణ ప్రాంత అభివృద్ధి, ఈ ప్రాంత ప్రజల హక్కుల సాధన కోసమే బీఆర్ఎస్ ఏర్పడిందని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంతో పాటు పాలకుర్తి కూడా ఎంతో అభివృద్ధి చెందిందని సీఎం కేసీఆర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటు వేయాలని, లేదంటే రాష్ట్రంతో పాటు మీ బతుకులు ఆగమైతాయని అన్నారు. పదేండ్ల కిందట పాలకుర్తిలో అభివృద్ధి లేదని, వలసలు పెరిగాయని, ఎడారిని తలపించేదని గుర్తుచేశారు. ఈ పదేండ్లలో పాలకుర్తిలో దేవాదుల కాళేశ్వరం ద్వారా 1.35 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామంటున్నారని, కానీ ధరణి వల్లనే మీ భూములపై మీకు హక్కు కల్పించామని, మీ ఖాతాల్లోకి రైతుబంధు, రైతు బీమా పైసలు వస్తున్నాయని తెలిపారు. కృష్ణ, గోదావరి నదులు అందుబాటులో ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్నేండ్లలో ఎందుకు నీళ్లు ఇవ్వలేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో 49 మండలాల్లో గిరిజన సర్పంచులు ఉన్నారని, గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ పెంచుకున్నామని, ఇక గిరిజన బంధు అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఈ సౌకర్యాలు అన్నీ పోతాయని, తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి దయాకర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంటరీ పార్టీ నాయకులు కేశవరావు, ఎంపీ దయాకర్ రావు, రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ సుధాకర్‌రావు, ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ హక్కుల కోసమే బీఆర్ఎస్

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్న నాడు చాలా గందరగోళ పరిస్థితులు ఉండేవని, ఇయ్యాల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి బ్రహ్మాండమైన మౌలిక సదుపాయాలను కల్పించుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసమే బీఆర్ఎస్ ఉందన్నారు. విద్యారంగంలో రాష్ట్రం ఘననీయంగా అభివృద్ధి చెందిందని, దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా 1,019 కాలేజీలు లేవన్నారు. తెలంగాణ వచ్చిన్నాడు తలసరి ఆదాయంలో మన ర్యాంకు 19, 20వ స్థానంలో ఉండేదని, నేడు రూ.3.18 లక్షల తలసరి ఆదాయంతో దేశంలో నెంబర్‌వన్‌గా ఉన్నామని, తలసరి విద్యుత్ వినియోగం కేవలం 1,140 యూనిట్లు ఉండేదని, నేడు 2,200 యూనిట్లకు పెరిగిందని తెలిపారు. మూడు గంటల కరెంట్ సరిపోతుందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, 3 గంటల కరెంటుతో పది హెచ్‌పీ మోటర్‌తో పారుతదట.. పది హెచ్‌పీల మోటర్ ఎవరు కొనివ్వాలని, రైతుల దగ్గర పది హెచ్‌పీల మోటర్ ఉంటదా అని ప్రశ్నించారు. రైతులకు ఉండేది మూడు, ఐదు హెచ్‌పీల మోటర్లని తెలిపారు. మునుగోడు రిజర్వాయర్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగునీరు అందజేస్తామని తెలిపారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజవకర్గాల్లో 100 చెరువులు నింపుతామన్నారు. కార్యక్రమంలో మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, రాజ్యసభ సభ్యులు కె. కేశవరావు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

అత్యంత అమానుషం !



గాజా : ఇజ్రాయెల్ నిరంతరం దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న గాజా నగరంలో అతిపెద్ద ఆసుపత్రి అల్ షిఫాలో అమానుషమైన పరిస్థితులు నెలకొన్నాయి. గత 72 గంటలుగా విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో ఏడుగురు నవజాత శిశువులతో సహా 32 మంది రోగులు మరణించారు. దాడులు, ఆస్పత్రి చుట్టూ బలగాల మోహరింపు కారణంగా బయటకు వెళ్ళే పరిస్థితి లేక చిన్నారులతో సహా 179 మృతదేహాలను ఆసుపత్రి ఆవరణలోనే సామూహిక ఖననం చేసినట్లు ఆస్పత్రి చీఫ్ మొహమ్మద్ అబు సాల్మియా మంగళవారం తెలిపారు. ఆస్పత్రికి నీరు, కరెంటు, ఔషధాల సరఫరా నిలిచిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్పిటల్ సామూహిక సమాధిగా మారిందని మంగళవారం ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమందికి ప్రాణాలు పోయాల్సిన ఆసుపత్రిని ఇజ్రాయెల్ సైన్యం దిగ్బంధించడం వల్ల నేడు సమాధిగా మారిందని అన్నారు. వైద్య సౌకర్యాల లేమితో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇంకా మరికొన్ని మృతదేహాలు ఆసుపత్రి కాంప్లెక్స్‌లో పడి ఉన్నాయని చెప్పారు. ఎక్కడికక్కడ మృతదేహాలు పడి వుండడంతో అవి కుళ్లిపోయి తీవ్రమైన దుర్వాసన వస్తోందని మీడియా వార్తలు పేర్కొన్నాయి. కాగా, ఈ ఆసుపత్రిలో ఆది, సోమవారాల్లో వరుసగా 39 మంది, 36 మంది శిశువులు మృతి చెందినట్లు పిల్లల విభాగం డాక్టర్ మొహమ్మద్ తబాషా సోమవారం మీడియాకు తెలిపారు. రోజురోజుకి ఈ సంఖ్య పెరిగే ప్రమాదముందన్నారు. గాజాలోని 35 ఆసుపత్రుల్లో 23 పూర్తిగా మూతపడ్డాయి. మిగిలిన ఆస్పత్రుల్లో కూడా ఆరోగ్య కార్యకర్తలు మరియు రోగులను ఇజ్రాయెల్ సైన్యం బయటికి అనుమతించడం లేదని పాలస్తీనా ఆరోగ్య శాఖ తెలిపింది. గాజా నగరానికి పశ్చిమాన ఉన్న అల్-రిమాల్, తాల్ అల్-హవా, అల్-తుఫా, షేక్ అజ్లిన్ పరిసరాలు, బీచ్ శరణార్థి శిబిరంపై బాంబు దాడులు జరగగా, శరణార్థుల శిబిరంపై జరిగిన దాడిలో ఏడుగురు చనిపోయారు. ఐక్యరాజ్య సమితి పాఠశాలపై కూడా దాడి జరిగింది. గాజాలో ఇప్పటివరకు 11,360 మందికి పైగా మరణించినట్లు సమాచారం. అయితే కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో కచ్చితమైన సమాచారం లభించడం లేదు. ఈ పరిస్థితుల పట్ల ఐక్యరాజ్య సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు గాజాలోని ప్రధాన ఆస్పత్రి అల్-షిఫాను హమస్ కమాండ్ సెంటర్‌గా ఉపయోగిస్తు న్నారని, ఇందుకు సంబంధించి తమ వద్ద సాక్ష్యాధారాలున్నాయని ఇజ్రాయిల్ చేసిన ఆరోపణలను హమస్ ఖండించింది. ఇందుకు ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని హమస్ సీనియర్ అధికారి పేర్కొన్నారు.

ఆస్పత్రి కింద సొరంగం

గాజా నగరంలోని చిల్డ్రన్స్ రాంటిసి ఆసుపత్రిలో హమాస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని సోమవారం రాత్రి ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. దాడికి పాల్పడిన ఆసుపత్రి కింద సొరంగంలో హమాస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను కనుగొన్నట్లు ఐడిఎఫ్ ప్రతినిధి రియర్ అడ్మ్ డేనియల్ హగారి మీడియాతో తెలిపారు. సూసైడ్ బాంబ్ దుస్తులు, గ్రానైడ్స్, ఎకె-47 రైఫిల్స్, పేలుడు పరికరాలు, ఆర్‌పిజిలు, ఇతర ఆయుధాలు, కంప్యూటర్లు, డబ్బు వంటివి అక్కడ కనుగొన్నట్లు హగారి మీడియాతో తెలిపారు. అయితే ఈ ఆసుపత్రి నుండి సైనికులపై కాల్పులు జరిపిన వారిని హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఓ వీడియో ద్వారా పేర్కొంది.

గాజాపై హమాస్ పట్టు కోల్పోతోంది : ఇజ్రాయెల్ రక్షణ మంత్రి

కీలక ప్రాంతమైన గాజాపై హమాస్ పట్టు కోల్పోతోందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ మీడియాతో చెప్పారు. 'ఇజ్రాయెల్ సైన్యం గాజాను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. దీంతో ఉగ్రవాదులు దక్షిణం దిశగా పారి పోతున్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ రక్షణ బలగాలను ఆపగలిగే శక్తి హమాస్‌కు లేదు.' అని ద టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ అనే ఆన్‌లైన్ వార్తాపత్రికకు గాలంట్ తెలిపారు.

భారీగా పట్టుబడుతున్న నగదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా చేపట్టిన తనిఖీల్లో అధికారులు పెద్దమొత్తంలో నగదు, లిక్కర్, మత్తు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. మంగంళవారం రూ. 2,55,38,080 నగదు, రూ.2,59,52,478 కోట్ల విలువ చేసే మద్యం పట్టుబడింది.రూ. 4,44,250 లక్షల విలువ చేసే మత్తు పదార్థాలు, రూ. 37,27,583 విలువ చేసే ఇతర వస్తువులను అధికారులు పట్టుకున్నారు. కాగా మంగళవారం బంగారం, వెండి లాంటి వస్తువులు పట్టబడలేదని అధికారులు తెలిపారు. అక్టోబర్ 9 నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ. 571, 80 98,991 కోట్ల విలువ చేసే నగదు, బంగారం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు.

మార్పు కావాలంటే.. కాంగ్రెస్ రావాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ జిల్లా వర్ధన్నపేట, కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గాల్లో నిర్వహించిన బహిరంగ సభల్లో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించకుంటే 30 లక్షలమంది నిరుద్యోగ యువకులు అడవిబాట పట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. తల్లిదండ్రులపై భారం మోపలేక పట్టణాల్లో విద్యార్థులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2004 వైఎస్సార్ హయాంలో రూ.12వేల కోట్లతో రైతు కరెంటు బకాయిల రద్దు, 9 గంటల కరెంటు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వెంటనే ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలు అమలు చేస్తామని స్పష్టంచేశారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్‌లో వంద పడకల ఆస్పత్రి, డిగ్రీ కళాశాల నెలకొల్పే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. నిరుద్యోగం, రైతు ఆత్మహత్యలు, కరువు, ఆడబిడ్డలపై అత్యాచారాల్లో మొదటి స్థానం తప్ప, ఏ విషయంలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందో కేసీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. సీఎం అయిన తర్వాత ఏడాదికి 1800 బార్లు, 3000 వైన్ షాపులు, 62వేల బెల్టు షాపులు తెరిచి, రూ.36 వేల కోట్ల ప్రజల ఆస్తులను కొల్లగొట్టిన నాయకుడు.. దేశంలో ఏక్కడా లేడన్నారు. ఎర్రబెల్లి దయాకరరావు పంచాయతీ శాఖ మంత్రిగా ఉన్నా.. గ్రామాల్లో బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఖాళీ సీసాలు అమ్ముకుని బతుకమని చెపుతున్న అసమర్థుడని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ భవిష్యత్తు, అభివృద్ధి ఇక్కడి ప్రజల చేతుల్లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి సింగపురం ఇందిరను గెలిపించాలని పిలుపునిచ్చారు. సభలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, రాష్ట్ర అబ్జర్వర్ శోభారాణి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఉపాధ్యక్షులు జగదీష్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, లింగాజీ, చేపూరి చిరంజీవి, అనిల్, దిలీప్ రెడ్డి, మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారు

వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని మామునూరు లక్ష్మీపురం వద్ద జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత దోచుకున్నారన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు కేసీఆర్ కుటుంబం మింగిందని ఆరోపించారు. కుంగిన మేడిగడ్డ బ్యారేజ్‌ను చూడటానికి వెళితే అక్కడి వరకు పోకుండా పోలీసులను పెట్టి అడ్డుకున్నారన్నారు.

గజ్వేల్‌లో కేసీఆర్.. వెయ్యి ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో గడీలు నిర్మించుకున్నారని, కానీ నిరుద్యోగులకు ఉద్యోగాలు మాత్రం ఇవ్వలేదని విమర్శించారు. ఆరూరి రమేష్ లాండ్ పులింగ్ పేరుతో తమ భూములను లాక్కోవద్దని పేదలు నిరసన తెలిపితే పోలీస్ బుట్లతో తొక్కించారని తెలిపారు. ఆ జీవో ఇంకా రద్దు కాలేదన్నారు. పేదలందరూ కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారని, తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు, నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి, హన్మకొండ నియోజకవర్గం అభ్యర్థి రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, హన్మకొండ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అధికారంలో ఉంటే ఉద్యోగాలు రావు



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేటలో నిర్వహించిన సభలో రేవంత్ మాట్లా డుతూ.. సీఎం కేసీఆర్ కుటుంబం అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగాలు వస్తలేవని, తెలంగాణ రాష్ట్రం వస్తే లక్షల ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతా యని ఆశపడ్డ యువతకు నిరాశే మిగిలిందన్నారు.

నిరుద్యోగులు 'నిరుద్యోగ గోస' బ్యానర్ పట్టుకున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు ఖాళీ కడుపుతో రెక్కల కష్టం చేసి పిల్లలను చదివిస్తే.. ప్రభుత్వం పరీక్షా పత్రాలు అమ్ముకుందని, దాంతో నిరుద్యోగు లు ఉద్యోగం రాక, ఊర్లో ముఖం చూపించక ఉరేసుకుని చస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, రైతుల ఆత్మహత్యలూ ఆగలేదని, రామా రెడ్డికి చెందిన లింబయ్య పంట నష్టపోయి పట్నం లో బతకలేక ట్యాంక్ బండ్‌పై ఉరేసుకున్నాడని, ధాన్యం కుప్పపై చలికి, వానకు గుండె ఆగిపోయి బీరయ్య అనే రైతు చనిపోయాడని గుర్తుచేశారు. ఆ బాధిత కుటుంబాలను సీఎం, ఎమ్మెల్యేలు పరామ ర్శించిన పాపాన పోలేదన్నారు. మాస్టర్ ప్లాన్‌తో భూములు గుంజుకునేందుకు కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నాడని స్పష్టం చేశారు. అడవిలో పులి ఊర్లలో మనుషులను, పెంపుడు జంతువులను తినడానికి వస్తే.. పక్క ఊరి నుంచి తనను వేటగాడిగా అధిష్టానం పంపిందని, కేసీఆర్‌ను వెంటాడి కామారెడ్డి ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ సభ సందర్భంగా మండలంలోని బట్టు తాండ సర్పంచ్ రెడ్డినాయక్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షబ్బీర్ అలీ, అరికెల నర్సారెడ్డి, అద్దంకి దయాకర్, యూసుఫ్ అలీ, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్లూ ఘటనపై దోషులను శిక్షించాలి

మానవ హక్కుల కమిషన్‌కు ఐద్వా వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇఫ్లూలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన దోషులను శిక్షించాలని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మితో పాటు సంఘం ఉపాధ్యక్షులు కేఎన్ ఆశాలత, నాయకురాలు వి కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మానవ హక్కుల కమిషన్‌లో ధరఖాస్తు చేశారు. విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన దోషులను నెల రోజులైనా గుర్తించకపోవటం విచారకరమని తెలిపారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెడు తున్నారని తెలిపారు యూనివర్సిటీ లో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ వైస్‌ఛాన్సలర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైస్‌ఛాన్సలర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీని చట్టం నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని కోరారు.

విశ్వేశ్వరయ్య, విద్యాసాగర్‌రావు మహానుభావులు

- కేంద్ర ప్రభుత్వ హైడ్రో పవర్ ప్రాజెక్టుల పరిష్కారాల శాఖ మాజీ చైర్మెన్ పీబీ చారి
- పలువురికి అవార్డుల అందజేత



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశంలో ఇంజినీరింగ్ కమ్యూనిటీకి విస్తృత సేవలు అందించిన మోక్ష గుండం విశ్వేశ్వర్యయ్య, తెలంగాణ వాటర్‌మెన్ విద్యాసాగర్‌రావు మహానుభావులని కేంద్ర ప్రభుత్వం హైడ్రోపవర్, ఇరిగేషన్ ప్రాజెక్టు పరిష్కారాల శాఖ మాజీ చైర్మెన్ పీబీ చారీ వ్యాఖ్యానించారు. తరతమ స్థాయిల్లో కృషిచేశారని గుర్తు చేశారు. ఇంజినీర్లుగానే కాకుండా పరిపాలకులుగా పేరుగాంచారని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ భవనంలో తెలంగాణ ఏడో సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్లు, తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్స్ అసోసియేషన్, సాగునీటి శాఖ, హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్, తెలంగాణ ఇరిగేషన్ గ్రాడ్యుయేట్స్ ఇంజినీర్స్ అసోసియేషన్ తదితర సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న పీబీ చారి మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గురించి రాసిన పుస్తకాలను ప్రతిఒక్క ఇంజినీరు చదవాలని కోరారు. ఇరిగేషన్‌లో హైడ్రాలజీ శాఖ చాలా కఠినంగా ఉంటుందన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం ఎన్నో అంశాలపై ఉంటుందన్నారు. ప్రధానంగా నీటిపై అధికంగా పనిచేస్తుందని గుర్తు చేశారు. ఇరిగేషన్ ఇంజినీర్లకు తరచుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ప్లానింగ్, డిజైన్, బిల్డింగ్, తదితర అంశాల్లో శిక్షణ కచ్చితంగా అవసరమని వివరించారు. మనకు ప్రస్తుతం విజ్ఞానమే లేదనీ, నీళ్ల గురించి ఆలోచిస్తున్నా మన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ కర్నాటక శాఖ చైర్మెన్ (ఎలెక్ట్) ఎం. నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వా లు ఇంజినీర్లను గౌరవించాలని కోరారు. విద్యాసాగర్ రావు పేర అవార్డులు ఇవ్వడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యమంత్రులను ఆహ్వానించాలని కోరారు. కర్నాటకలో రెండు రోజులపాటు ఇంజినీర్లకు సంబంధించి కార్యక్రమాలను నిర్వహించా మన్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేని సమయంలో విశ్వేశ్వరయ్య పనిచేశారని గుర్తు చేశారు.

'మోక్షగుండం' పుస్తక అనువాదం

మోక్షగుండం విశ్వేశ్వరయ్య రాసిన ' నావృత్తి జీవితం-అనుభవాలు' పుస్తకాన్ని తెలుగులోకి సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే అనువదించారు. దీన్ని ఎం. నాగరాజు ఆవిష్కరించారు. పుస్తకం గురించి దేశ్‌పాండే వివరించారు. పుస్తకాన్ని ఏ పరిస్థితుల్లో రాయాల్సి వచ్చిందో తెలిపారు.

పలువురికి విద్యాసాగర్‌రావు అవార్డులు

ఏడో ఇరిగేషన్ డేతోపాటు విద్యాసాగర్‌రావు పుట్టిన రోజు ఉత్సవాల నేపథ్యంలో పలువురు ఇంజినీర్లకు విద్యాసాగర్‌రావు పేర అవార్డులు అందజేశారు.ఇందులో సాగునీటి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్(జనరల్) జి. అనిల్ కుమార్, సీఈలు బి. ప్రసాద్, వి. అజయ్‌కుమార్, ఇతర ఇంజినీర్లు జి.శ్రీనివాసరెడ్డి, బి.శైలజ, జి. స్నేహను మెమొంటో, శాలువాతో సత్కరించారు.

ముఖ్యమంత్రిపై నామినేషన్ల అస్త్రం

సీఎం పోటీలో ఉన్న రెండు చోట్ల భారీగా దాఖలు



- స్థానిక సమస్యలు, నిరుద్యోగుల బాధలు తెలిపేందుకే
- గజ్వేల్, కామారెడ్డిలతో పాటు ఐదు చోట్ల ఇదే తంతూ
- ఉపసంహరింప జేసేందుకు గులాబి నేతల తంటాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సోమవారం నామినేషన్ల పరిశీలన అనంతరం 2,898 మంది బరిలో నిలిచారు. ముఖ్యమంత్రి పోటీ చేస్తున్న గజ్వేల్, కామారెడ్డిలతో పాటు మొత్తం 5 నియోజక వర్గాల్లో 50కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. గజ్వేల్‌లో అత్యధికంగా 114, మేడ్చల్‌లో 67, కామారెడ్డిలో 58, ఎల్బీ నగర్‌లో 57, మునుగోడులో 50 నామినేషన్లు దాఖలయ్యాయి. 2018 ఎన్నికల్లో సైతం ముఖ్యమంత్రి పోటీ చేసిన గజ్వేల్‌లో భారీ స్థాయిలో నామినేషన్లు దాఖలు కాగా చివరికి వాటిని విత్‌డ్రా చేయించారు. ఉపసంహరణకు బుధవారం వరకు గడువు ఉండటంతో బుజ్జగింపుల పర్వం కొనసాగుతోంది. ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచే వారు ఎంత మంది అనేది వెల్లడికానుంది.

గజ్వేల్‌లో చెరుకు రైతులు,. భూబాధితులు

ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పోటీ చేస్తున్న గజ్వేల్, నియోజక వర్గంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 114 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. రంగారెడ్డి జిల్లా వట్టి నాగుల పల్లి, శంకర్ పల్లికి చెందిన ప్లాట్ల బాధితులు అధికంగా ఇక్కడి నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నో ఏళ్లుగా తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినా పరిష్కారం కాక పోవడంతో ముఖ్యమంత్రిపై పోటీ చేసి తమ నిరసనను తెలియ జేసేందుకు వీరు ఎన్నికల రంగంలోకి దిగారు. అలాగే. జగిత్యాల జిల్లాలో మూత పడ్డ ముత్యం పేట చెరుకు ఫ్యాక్టరీని తెరిపిస్తామని బీఆర్ఎస్‌తో పాటు బీజేపీలు గతంలో హామీ ఇచ్చాయి. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ప్రతి ఎన్నికల్లో ఈ సమస్య ప్రధాన అంశంగా మారుతోంది. దాంతో చెరుకు రైతులతో పాటు భూ బాధితులు ఎక్కువగా నామినేషన్లు దాఖలు చేశారు.

కామారెడ్డిలోనూ అదే సీను

ముఖ్యమంత్రి పోటీ చేస్తున్న మరో నియోజక వర్గమైన కామారెడ్డిలోను గజ్వేల్ పరిస్థితే నెలకొంది. ఇక్కడ తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు మొత్తం 58 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇక్కడ నిరుద్యోగులు, అమరవీరుల కుటుంబాలకు చెందిన పలువురు సీఎంకు వ్యతిరేకంగా బరిలోకి దిగారు. . టీపీపీఎస్ ద్వారా ఉద్యోగాల భర్తీలో జరుగుతున్న జాప్యంతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అమర వీరుల కుటుంబాలకు చెందిన పలువురు తమను పట్టించుకోవడం లేదనే ఆగ్రహంతో ఉన్నారు. వీరంతా సర్కారుకు తమ సమస్యలను తెలియ జేసేందుకు నామినేషన్ల అస్త్రాన్ని ఎంచుకున్నారు.

చిన్నారిపై లైంగికదాడి, హత్య కేసులో నిందితుడికి మరణశిక్ష

కొచ్చి : కేరళలోని అలువలో జరిగిన చిన్నారి కిడ్నాప్, లైంగికదాడి కేసులో నిందితుడు అష్ఫక్ ఆలమ్‌కు ఎర్నాకుళం పోక్సో కోర్టు మంగళవారం (నవంబర్ 14) మరణశిక్ష విధించింది. ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ వాదనల అనంతరం జడ్జి కే సోమన్ మంగళవారం తీర్పును వెల్లడించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సోమన్ ఈ కేసు గురించి మాట్లాడుతూ.. ప్రాసిక్యూషన్ చేసిన వాదనలను కోర్టు అంగీకరించింది. ఇది అత్యంత అరుదైన కేసు. ఈ కేసులో నిందితుడికి ఎలాంటి క్షమాపణ అవసరం లేదు. ఇలాంటి నిందితుడు సమాజానికే సమస్య అన్నారు. దాదాపు 110 రోజుల పాటు ఈ కేసులో సుదీర్ఘ వాదనలు జరిగిన అనంతరం బాలల దినోత్సవం రోజునే తీర్పు వెలువడడం గమనార్హం.ఈ కేసులో ఆధారాలు ధ్వంసం చేసినందుకు నిందితుడు అష్ఫక్‌కు కోర్టు ఐదేండ్ల జైలు శిక్ష విధించింది. అలాగే మైనర్‌కు డ్రగ్స్ ఇచ్చినందుకు మూడేండ్లు శిక్ష, మైనరుపై లైంగికదాడికి జీవితకాల జైలుశిక్ష, మర్డర్ చేసినందుకు మరణశిక్షను విధిస్తున్నట్టు కోర్టు తెలిపింది.

లైంగికదాడికి పాల్పడే వారికి ఇదో హెచ్చరిక: విజయన్

తిరువనంతపురం అలువాలో బాలిక హత్య కేసులో కోర్టు ప్రకటించిన తీర్పు నేరాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరిక అని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసే దారుణమైన క్రూరత్వానికి చిన్నారి బలైందని, బాలల దినోత్సవం రోజునే వచ్చిన ఈ తీర్పు చిన్నారులను అఘాయిత్యాలకు బలిపశువులను చేసే వారికి గట్టి హెచ్చరిక అని ముఖ్యమంత్రి అన్నారు. సమగ్ర విచారణ ద్వారా దోషికి గరిష్టంగా శిక్ష పడేలా చేసిన దర్యాప్తు బందాన్ని, ప్రాసిక్యూషన్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు.

ఎడ్‌సెట్ ప్రత్యేక విడతలో 2,604 మందికి సీట్ల కేటాయింపు

- 17 వరకు కాలేజీల్లో చేరేందుకు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో 2,604 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఎడ్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 3,988 మంది అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు. కన్వీనర్ కోటాలో 6,419 బీఎడ్ సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బుధవారం నుంచి ఈనెల 17 వరకు కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు ఫీజు చెల్లించి ధ్రువపత్రాలను సమర్పించి చేరాలని కోరారు. బీఎడ్‌లో ఇంకా 3,815 సీట్లు మిగిలిపోయాయని పేర్కొన్నారు. మొదటి విడతలో 14,267 సీట్లుంటే 9,417 మందికి సీట్లు కేటాయించామనీ, వారిలో 4,674 మంది కాలేజీల్లో రిపోర్టు చేశారని వివరించారు. రెండో విడతలో 9,593 సీట్లకుగాను 6,223 మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. వారిలో 3,578 మంది కాలేజీల్లో చేరారని పేర్కొన్నారు.

బాసుదేవ్ ఆచార్య మరణం తీరని లోటు

ఏఐఆర్ బీఈఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఐటీయూ జాతీయ నేత బాసుదేవ్ ఆచార్య మరణం కార్మికోద్యమాలకు తీరని లోటని ఆల్ ఇండియా రిజర్వ్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐఆర్‌బీఇఏ) విచారం వ్యక్తం చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సమీర్ ఘోష్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వెస్ట్ బెంగాల్లో మారుమూల ప్రాంతంలో జన్మించిన ఆయన జీవితం ప్రజలతో మమేకమైందని గుర్తు చేశారు.

సీపీఐ (ఎం) అభ్యర్థిగా ఆయన్ను ప్రజలు 1980 నుంచి 2014 వరకు తొమ్మిది సార్లు పార్లమెంటుకు ఎన్నుకున్నారని తెలిపారు. ఉపాధ్యాయునిగా కెరీర్‌ను ప్రారంభించిన ఆచార్య ఉపాధ్యాయ ఉద్యమంలో నాయకునిగా, కార్మికవర్గ పోరాటంలోనూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

ఉద్యోగాన్ని వదిలి బొగ్గు గని కార్మికులు, రైల్వే కార్మికుల హక్కుల పోరాటంలో భాగస్వాములయ్యారని తెలిపారు. 1974 లో జరిగిన చారిత్రక రైల్వే సమ్మెలో ముందు వరసలో నిలబడి అరెస్ట్ అయ్యారని గుర్తుచేశారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచార్య మరణం పట్ల తీవ్ర సంతాపాన్నీ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నీ లెక్క తేలుస్తాం

- బ్రిజ్‌భూషణ్ ప్రకటనపై రెజ్లర్లు
- ఒక రేపిస్టు వేధింపులపై గళమెత్తడం ఆశ్చర్యంగా ఉంది : బ్రిజ్‌భూషణ్‌కు నెటిజన్లు చురకలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తప్పకుండా నీ లెక్క తేలుస్తామని బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు రెజ్లర్లు బదులిచ్చారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ, మాజీ రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ మంగళవారం ట్విట్టర్ (ఎక్స్) వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై చేసిన ఆరోపణలకు ఎవరి దగ్గర ఆధారాలు లేవని, ఆరోపణలు చేసిన ఆటగాళ్లు ఉదయం ఒకలా, సాయంత్రం మరోలా మాట్లాడుతున్నారని అన్నారు. మహిళా రెజ్లర్లకు తగిన న్యాయం జరిగిందని పేర్కొన్న ఆయన, జంతర్ మంతర్ వద్ద వాళ్లు నిరసనలు తెలిపినప్పుడు వారికి మద్దతుగా రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్‌తో పాటు సచిన్ పైలట్, ప్రియాంక గాంధీ వచ్చారన్నారు. మహిళా రెజ్లర్లకైతే న్యాయం జరిగింది కానీ, వారికి మద్దతుగా జంతర్ మంతర్ వద్దకు వచ్చిన రాజస్థాన్ సీఎం మాత్రం తన రాష్ట్రంలోని మహిళలకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ మహిళా విభాగానికి న్యాయకత్వం వహిస్తున్న ప్రియాంక గాంధీ మౌనం పాటించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లో ప్రతిరోజూ పదుల సంఖ్యలో లైంగికదాడి ఘటనలు జరుగుతున్నాయని, రాజస్థాన్‌లో మహిళలు న్యాయం కోసం అడుగడుగునా పోరాడుతున్నారని బ్రిజ్ భూషణ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ఘటనలకు పక్కా ఆధారాలు ఉన్నాయి కాబట్టే.. ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రియాంక గాంధీని అడుగుతున్నానని చెప్పారు. అంతేకాదు.. ఈ ఘటనలపై సోనియా గాంధీ ఎందుకు స్పందించడం లేదని, ఆమె నోటికి ఎవరు తాళం వేశారని నిలదీశారు. రాష్ట్రంలోని ఆడవాళ్లకు గెహ్లాట్, పైలట్ ఎప్పుడు న్యాయం చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. దీంతో నెటిజన్లు సైతం బ్రిజ్‌భూషణ్‌పై తిట్లపురాణం సంధిస్తున్నారు. ఒక రేపిస్టు వేధింపులకు వ్యతిరేకంగా గలమెత్తడం ఆశ్చర్యంగా ఉందని చురకలంటిస్తున్నారు. దీంతో.. బజరంగ్ పునియా, వినేశ్ ఫోగట్ ఆయనపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. నీ లెక్కలు తప్పకుండా తేలుస్తామని హెచ్చరించారు.

బ్రిజ్‌భూషణ్ చేసిన ట్వీట్‌ని రెజ్లర్ బజరంగ్ పునియా రీట్వీట్ చేస్తూ.. "మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తి, ఇతరులకు అద్దం చూపిస్తున్నాడు. బ్రిజ్ భూషణ్ అధికార పార్టీకి చెందిన ఎంపీ కాకపోయి ఉంటే, ఆయన కథ మొత్తం బట్టబయలై ఉండేది. అధికార రక్షణలో రెజ్లింగ్‌ని కబ్జా చేసి, నువ్వు చేసిన దారుణ పనులు.. భారత క్రీడా చరిత్రలో నల్ల అక్షరాలతో లిఖించబడతాయి" అని మండిపడ్డారు. అనంతరం బ్రిజ్‌భూషణ్‌పై వినేశ్ ఫోగట్ ధ్వజమెత్తుతూ.. "మహిళా రెజ్లర్లకు ఎలాంటి న్యాయం దక్కలేదు. నీలాంటి రేపిస్ట్‌లకు కూడా ఏదో ఒక రోజు వస్తుంది. ప్రస్తుతం నువ్వు ప్రభుత్వ రక్షణలో రెజ్లింగ్ విభాగంపై ఆధిపత్యం చెలాయిస్తున్నావు. బాధిత మహిళా రెజ్లర్లకు సవాల్ విసురుతున్నావ్. నన్ను నమ్ము.. కచ్చితంగా మహిళా రెజ్లర్లు నీ లెక్క తేలుస్తారు. మహిళల రాడికల్ ఉద్యమం నుంచి మేమెంతో నేర్చుకున్నాం. నీ లెక్క తేల్చే తీరుతాం" అంటూ హెచ్చరించారు.

రేపటినుంచి టెన్త్, ఇంటర్ దూరవిద్య ప్రవేశాలు

- తుది గడువు 30
- ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన టాస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్ ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టింది. ఈ మేరకు టాస్ డైరెక్టర్ పివి శ్రీహరి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి, ఇంటర్‌లో ప్రత్యేక ప్రవేశాల ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. వాటిలో చేరేందుకు తుది గడువు ఈనెల 30 వరకు ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లోనూ చేరేందుకు అవకాశముందని తెలిపారు. ఇతర వివరాల కోసం https://www.telanganaopenschool.org వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయం : కోలేటి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ క్లీన్‌స్వీప్ చేయబోతున్నదనీ, మరోసారి హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నదని తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాలతో లబ్దిపొందుతున్న వారి సంఖ్య ఎక్కువేనని తెలిపారు. ప్రభుత్వం మారితే ఆ పథకాలు ఆగిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఉచిత కరెంట్, ఇరిగేషన్ పనుల విషయంలోనూ, పెట్టుబడులను ఆకర్షించడంలోనూ కేసీఆర్ సర్కారు ఇతర రాష్ట్ర ప్రభుత్వాల కంటే ముందు వరుసలో ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాలకే కేసీఆర్ ప్రభుత్వానికి రక్ష అని పేర్కొన్నారు.

బరోడియా నౌనాగిర్ గ్రామంలో అడుగుపెట్టగానే దళిత సెటిల్‌మెంట్‌లో భాగంగా ముందుగా కనిపించేది సప్నా ఇంటి బయట కాపలాగా నిలబడి ఉన్న ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లే.

నా బిడ్డ లాడ్లీ బెహన్ కాదా?

- మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ చౌహాన్‌ను దళిత కుటుంబం నిలదీత
- దళితులపై అఘాయిత్యాల్లో మధ్యప్రదేశ్ తిరుగులేని రికార్డు









సాగర్ (మధ్యప్రదేశ్): 2019 ఆగస్టు 24న అధికార బీజేపీతో సంబంధం ఉన్న వ్యక్తుల గుంపు మార్కెట్ నుంచి తిరిగి వస్తున్న సప్నా 18 ఏండ్ల సోదరుడిని సప్నా, ఆమె తల్లి కండ్లముందే అడ్డగించి దారుణంగా దారుణంగా హత్య చేశారు. అంతేకాదు ఆమె తల్లి దుస్తులు విప్పి మరీ నిందితులు కర్కశంగా ప్రవర్తించారు. దీంతో ఆ దారుణానికి పాల్పడిన 13 మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

అప్పటి నుంచి జిల్లా యంత్రాంగం అందించిన పోలీసు రక్షణలో దళిత కుటుంబం బతుకుతోంది. ఇప్పటికీ బెదిరింపులు , అభద్రతను నిరంతరం గుర్తు చేసుకుంటోంది.

నిందితులపై తాను చేసిన లైంగిక వేధింపుల ఫిర్యాదును ఉపసంహరించుకోలేదని వారు తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారని సప్నా వాపోయింది. ఆ హింసాకాండతో ఇంకా సప్నా , ఆమె తల్లి కలవరపడుతూనే ఉన్నారు. మధ్య భారత రాష్ట్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఎంత ఘోరంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు.

"హమ్ బచేంగే నహీ. (మేం మనుగడ సాగించలేం). బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే మేం మా ఇల్లు , ప్రాంతాన్ని వదిలి వెళ్ళవలసి వస్తుంది" అని సప్న తన ఇంటి వెలుపల ఒక మంచం మీద కూర్చొని బంజరు, రాతి పాచ్ భూమిని ఎదుర్కొంటోంది. మధ్యప్రదేశ్‌లో మళ్లీ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే తనకు న్యాయం జరగదని, నిందితుల నుంచి ఎదురుదెబ్బ తగలాల్సి ఉంటుందని ఆమె అభిప్రాయపడింది.

ఈ కేసులో ప్రధాన నిందితులకు శివరాజ్ సింగ్ చౌహాన్ నేతత్వంలోని బీజేపీ ప్రభుత్వంలో కీలకమైన మంత్రి హస్తమున్నదన్న ఆరోపణలున్నాయి. పైగా ఖురాయ్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి భూపేంద్ర సింగ్‌తో సంబంధం ఉందని బాధిత కుటుంబంతో పాటు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

రాజీ కుదుర్చుకోవాలని ఒత్తిడి

అధికార పార్టీ మంత్రితో సంబంధం ఉన్న నిందితులు రాజీ కుదుర్చుకోవాలని తనపై ఒత్తిడి తెస్తున్నారని సప్న ఆరోపించారు. ఈ సంవత్సరం ఆగస్టు 24 సాయంత్రం కోమల్ సింగ్ ఠాకూర్, ఆజాద్ ఠాకూర్ , బిక్రమ్ ఠాకూర్ అనే ముగ్గురు వ్యక్తులు ఆమె ఇంట్లోకి చొరబడి కేసును ఉపసంహరించుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని సప్నా , ఆమె తల్లిని బెదిరించారు. కాగా కోమల్ సింగ్ ఠాకూర్ అనే వ్యక్తి బీజేపీ మంత్రి భూపేంద్ర సింగ్ యొక్క నామినేటెడ్ ప్రతినిధి అని కాంగ్రెస్ ఆరోపణలు చేసింది. కోమల్ సింగ్ బరోడియా నౌనగిర్ గ్రామ పంచాయతీ అధినేత భర్త కూడా ఉన్నాడంటూ తెలిపింది.

" నువ్వు గ్రామంలో నివసించడానికి అనుమతించం. కొట్టి తరిమేస్తాం. మీ పిల్లలపై ప్రేమ లేదా?' అని వారు నన్ను బెదిరించారు." అని సప్నా తల్లి మున్నీదేవి వాపోయింది. ఇప్పటికీ మున్నీ దేవి తన కుడి చేతికి తెల్లటి కట్టును ధరించి ఉంది. ఆమె గాయం నుండి పొడవాటి , ముదురు కుట్టు గుర్తులను కలిగి ఉంది.

బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సప్నా మాట్లాడుతూ ఈ సంఘటన తర్వాత అధికారుల దష్టికి తెచ్చినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేసింది. 'మాకు న్యాయం జరగలేదు. వారి ఇండ్లను కూల్చివేయలేదు. ఎఫ్ఐఆర్‌లో ప్రధాన నిందితుడు అంకిత్ సింగ్ పేరు లేదు. మాకు పునరావాసం కల్పించలేదు" అని వాపోయింది.

" ఆ గుంపు తమ ఇంటిని ధ్వంసం చేసింది. మా రోజువారీ పాత్రలను కూడా విడిచిపెట్టలేదు" అని మున్నీ దేవి ఇటుక ఇంటి దెబ్బతిన్న భాగం ముందు నిలబడి చెప్పింది.

పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన తల్లి చేయి విరగడం లేదా ఆకతాయిలు ఆమెను వివస్త్రను చేసి కొట్టడం వంటి వివరాలను పొందుపరచలేదని సప్నా తెలిపింది.

శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ (మహిళలు)హమారీ లడ్లీ బెహనా. నేను అడగాలనుకుంటున్నాను, మా అమ్మ అతని లాడ్లీ బెహనా కాదా? "

లాడ్లీ బెహనా అంటే హిందీలో ప్రియమైన సోదరి అని అర్థం, ఇది శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న ప్రముఖ ద్రవ్య సహాయ ఫ్లాగ్‌షిప్ పథకానికి సూచన, దీని కింద వయోజన మహిళలు రాష్ట్రం నుంచి ప్రతి నెలా రూ. 1,000 (ఇప్పుడు రూ. 1,200కి పెంచారు) అందుకుంటున్నారు.

రాష్ట్రంలో మహిళలు , బాలికల కోసం తాను అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో చౌహాన్ సంవత్సరాలుగా 'మామాజీ' లేదా మామగారు అని పేరు సంపాదించారు. ఈ ఎన్నికల్లో, మహిళా ఓటర్లకు చేరువయ్యేందుకు ఆయన ప్రచారంలో ఈ పథకం ప్రధాన భాగం కానుంది.

దళితులపై అఘాయిత్యాల్లో తిరులేని రాష్ట్రంగా రికార్డు

వచ్చే వారం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్ దళితులపై అత్యంత దారుణంగా నేరాలు జరుగుతున్న రాష్ట్రంగా తిరుగులేని రికార్డును కలిగి ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం, రాష్ట్రంలో 2021లో షెడ్యూల్డ్ కులాల సభ్యులపై 63.6 నేరాల రేటు (జనాభాలో లక్ష మందికి) నమోదైంది. సంవత్సరానికి జాతీయ సగటు 25.3. దాదాపు రెండు దశాబ్దాలుగా బీజేపీ పాలనలో ఉన్న రాష్ట్రం, 2019 , 2020లో (46.7 , 60.8) దళితులపై నేరాల రేటును జాతీయ సగటు 22.8 , 25కి వ్యతిరేకంగా నమోదు చేసింది.

రాష్ట్ర జనాభాలో దళితులు దాదాపు 16 శాతం మంది ఉన్నారు. వెనుకబడిన ప్రాంతాలైన బుందేల్‌ఖండ్ , చంబల్-గ్వాలియర్ బెల్ట్‌లలో ఒక ముఖ్యమైన ఓటింగ్‌ను కలిగి ఉన్నారు. రాష్ట్రంలో దళితులపై అఘాయిత్యాల కేసులు నమోదవుతున్నప్పుడల్లా కాంగ్రెస్ క్రమం తప్పకుండా బీజేపీని లక్ష్యంగా చేసుకుంటూనే ఉంది. అయితే ఈ అంశం ఎన్నికల ప్రచారంలో ప్రధాన భాగం కాదు. ఇది సంక్షేమ పథకాలు, నిరుద్యోగం, అవినీతి, సామాజిక వంటి సాధారణ సమస్యలపై ఎక్కువగా దృష్టి సారించింది.

రాష్ట్రంలో ఎస్సీ/ఎస్టీ చట్టం అమలును సమీక్షిస్తామని పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. తాము అధికారంలోకి వస్తే చట్టం ప్రకారం నమోదైన కేసులను అదనపు పోలీసు సూపరింటెండెంట్ స్థాయి అధికారి దర్యాప్తు చేస్తారని పేర్కొంది. అయితే దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలు రెండు ప్రధాన పార్టీలకు చర్చనీయాంశం కావటంలేదని దళిత సంఘాలు విమర్శిస్తున్నాయి.

బరోడియా నౌనాగిర్‌లో దళిత కుటుంబాల్లో ఉన్న అభద్రత, రాష్ట్రంలో కుల ఆధారిత అఘాయిత్యాలకు గురైన బాధితులు అనుభవించిన ఒంటరితనమే సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ కుటుంబానికి చెందిన ఇరుగుపొరుగు దళితులు కూడా వ్యక్తిగతంగా సానుభూతి చూపుతున్నప్పటికీ, వారు చేసిన దారుణ హత్య , దౌర్జన్యంపై వ్యాఖ్యానించడానికి ఇష్టపడకపోవడానికి అధికార పార్టీ ఎమ్మెల్యే నుంచి వెంటాడుతున్న భయమే కారణంగా మారింది.

- దళితులపై జరుగుతున్న నేరాల్లో భాగంగా 2019లో రాష్ట్రంలో దళితులపై 5,300 అట్రాసిటీ కేసులు నమోదవగా, 2020లో 6,899కి, 2021లో 7,214కి పెరిగింది.
- ఎన్నికలకు నెలరోజుల ముందు కూడా ఇలాంటి దారుణ ఘటనలు నిత్యం నమోదవుతూనే ఉన్నాయి.
- ఏప్రిల్‌లో, మందసోర్‌లో దళిత సరిహద్దు భద్రతా దళం జవాన్ వివాహ ఊరేగింపుపై అగ్రవర్ణ వ్యక్తులు దాడి చేశారు. మే నెలలో దేవాస్‌లో పెళ్లి ఊరేగింపులో పెళ్లాన్ని స్వారీ చేయించినందుకు దళిత వరుడిపై రాళ్లతో దాడి చేశారు.
- జూన్‌లో, ఛతర్‌పూర్‌లో గుర్రపు స్వారీ చేయకుండా అడ్డుకునే ప్రయత్నంలో దళిత వరుడి ఊరేగింపుపై రాళ్లు విసిరారు, ఫలితంగా 50 మంది వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదైంది. జూలైలో, ఛతర్‌పూర్‌లోని ఒక దళిత వ్యక్తి, ఆధిపత్య వెనుకబడిన కులానికి చెందిన వ్యక్తి ప్రమాదవశాత్తూ తాకడంతో తన ముఖం , శరీరంపై మానవ విసర్జనకు పూసుకున్నాడని ఆరోపించారు.

ఆగస్టులో బరోడియా నౌనాగిర్ ఘటన జరిగినప్పుడు, అది చాలా రాజకీయ ఆగ్రహానికి దారితీసింది. శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వ హయాంలో సాగర్ జిల్లా దళితుల అఘాయిత్యాల ప్రయోగశాలగా మారిందని కాంగ్రెస్ నేత కమల్ నాథ్ అన్నారు.

వ్యక్తిగత వివాదం వల్లే ఈ ఘటన జరిగిందని, రాజకీయం చేయవద్దని సంబంధిత మంత్రి అన్నారు. దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలకు అంతేలేదు. మరోసారి అదికారంలోకి బీజేపీ వస్తే...తమ బతుకులకు భరోసా ఉండదన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

అభివృద్ధి కనిపించట్లే...

మధ్యప్రదేశ్ గ్రామీణ మంత్రి నియోజకవర్గంలో విద్యుత్, రోడ్లు ఏవి?



భోపాల్ : నియోజకవర్గానికి మంత్రి ప్రాతినిథ్యం వహిస్తే..అభివృద్ధి పరుగులు తీస్తుందని ఆ ప్రాంత ప్రజలు భావించటం కామన్. అయితే డబుల్ ఇంజిన్ సర్కారు ఉండి, పైగా రూరల్ మినిస్టర్ ఉంటే.. నియోజవర్గం డెవలప్‌మెంట్‌కు ఆనవాళ్లు అవుతుంది. కానీ ఇక్కడ రూ. 22 వేల కోట్లు ఖర్చుపెట్టినా.. కనుచూపుమేరలో అభివృద్ధి కానరావట్లేదు.

కరెంటు లేని చాలా గ్రామాలు, నీటి కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలు, రోడ్డు ద్వారా చేరుకోలేని స్థావరాలు , శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు.. మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలోని బమోరి నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో నెలకొన్న దారుణ పరిస్థితి ఇది.

పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి , బమోరి ఎమ్మెల్యే మహేంద్ర సింగ్ సిసోడియా నాలుగు నెలల క్రితం తన నియోజకవర్గంలో విద్యుత్, రోడ్లు, పాఠశాలలతో సహా అభివృద్ధి పనులకు రూ.22,000 కోట్లు వెచ్చించారని పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సహాయకుడైన సిసోడియా 2020లో బీజేపీలో చేరారు. 2020లో జరిగిన ఉపఎన్నికతో సహా బమోరి నుంచి మూడు ఎన్నికల్లో గెలిచారు. అతను 50,000 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే ఈ ప్రాంతంలో "సంజు భయ్యా" అని పిలవబడే ఎమ్మెల్యే, అసెంబ్లీ సెగ్మెంట్‌లో నిర్ణయాత్మక ఓటు ఉన్న గిరిజనుల మధ్య ఆగ్రహంతో ఈసారి తీవ్ర పోరాటాన్ని ఎదుర్కొంటున్నారు.

లాభమా..నష్టమా..?



స్వతంత్ర అభ్యర్థుల ఓట్లపై విశ్లేషణలు

- నష్టం చేకూరేలా ఉంటే విత్‌డ్రా కోసం విజ్ఞప్తి
- మేలు జరిగేలా ఉంటే ప్రోత్సాహం
- బేరీజు వేసుకుంటున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు
- వక్ఫ్‌బోర్డు బాధితుల నామినేషన్లు

స్వతంత్ర అభ్యర్థుల వల్ల తమకు నష్టమా..? లాభమా..? వారు బరిలో ఉంటే తమకు పడాల్సిన ఓట్లు చీలిపోతాయా..? లేదంటే వ్యతిరేకత ఓటు చీలిపోయి మేలు జరుగుతుందా..? ఇలా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు లోతైన విశ్లేషణల్లో నిమగ్నమయ్యారు. తమ గెలుపు కోసం పకడ్బందీ వ్యూహాలతో ముందుకెళుతున్న అభ్యర్థులు ఏ చిన్న అవకాశాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. నష్టం చేసే అవకాశాలున్న చోట్ల స్వతంత్రులతో నామినేషన్లు ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లాభం చేకూర్చే అవకాశాలుంటే బరిలో ఉండాలని ప్రోత్సహిస్తున్నారు. మేడ్చల్ పరిధిలో వక్ఫ్‌బోర్డు బాధితుల నామినేషన్లు అధికంగా ఉన్నాయి.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో నామినేషన్లు, పరిశీలన పర్వం ముగిసింది. ప్రస్తుతం ఉపసంహరణ కొనసాగుతోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం 5 అసెంబ్లీ స్థానాలకుగాను అన్ని చోట్ల స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేశారు. కొందరు స్వతంత్రులు తమ సమస్యను ప్రజల దృష్టికి తీసుకొచ్చేందుకు నామినేషన్లు దాఖలు చేయగా.. మరికొందరు ప్రతి ఎన్నికల్లో బరిలో ఉండాలని నామినేషన్లు వేశారు.

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని..

గతంలో స్వతంత్ర అభ్యర్థుల కారణంగా కొందరు ప్రధాన పార్టీల అభ్యర్థుల భవితవ్యం మారిపోయింది. ప్రధాన పార్టీల అభ్యర్థుల గుర్తును పోలిన గుర్తులు వీరికి కేటాయించడంతో తీవ్రంగా నష్టపోయారు. కొన్ని చోట్ల అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం పడిందని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

వక్ఫ్‌బోర్డు బాధితుల మూకుమ్మడి నామినేషన్లు

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 116 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో 85నామినేషన్లు బోడుప్పల్ వక్ఫ్‌బోర్డు బాధితుల వే. వీరంతా మంత్రి మల్లారెడ్డిపై వ్యతిరేకతతో బరిలో నిలిచారు. బోడుప్పల్ ప్రాంతంలో ఆర్ఎన్ఎస్‌కాలనీ, పెంటారెడ్డికాలనీ, మారుతీ నగర్, ఘట్‌కేసర్‌కు చెందిన మధురానగర్ తదితర 30 కాలనీల్లో ప్రజలు నాలుగేండ్లుగా విచిత్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. బోడుప్పల్ ప్రాంతంలో 30 సర్వే నెంబర్లలో 300 ఎకరాలు, ఘట్‌కేసర్ పరిధిలో 10 ఎకరాల భూమి ఉంది. 40 ఏండ్ల కిందట అవన్నీ వెంచర్లుగా మారిపోయాయి. బోడుప్పల్, పీర్జాదిగూడ నగర శివారు ప్రాంతాలు కావడంతో శరవేగంగా అభివృద్ధి సాధించాయి. రియల్టర్లు భూములను కొనుగోలు చేసి వెంచర్లు ఏర్పాటు చేశారు. చట్టబద్ధంగా వినియోగదారులకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు ప్లాట్లు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకున్నారు. దాదాపు 80 కాలనీల్లో 7 వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. 2018 వరకు అంతా సాఫీగానే ఉన్నా ఆ తర్వాతే అసలు కథ మొదలైంది. 2018లో ఓ వ్యక్తి కాలనీలు అన్నీ వక్ఫ్ భూముల్లో ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. దీంతో 7వేల కుటుంబాల వారు జేఏసీగా ఏర్పడి పోరాటం మొదలుపెట్టారు. 2022లో 30 కాలనీల్లో ఉన్న భూములన్నీ ప్రభుత్వ నిషేధిత జాబితాలో చేర్చడంతో కాలనీల్లో ఇల్లు కట్టుకున్న వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. జేఏసీ తరఫున పోరాటాలు చేసినా పాలకులు, ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. దీంతో సమస్యపై పాలకులు స్పందించాలని డిమాండ్ చేస్తూ ఏకంగా 89 నామినేషన్లు వేశారు. కాగా ఏండ్ల కిందట చట్ట ప్రకారంగా కొనుగోలు చేసిన భూముల్లో వక్ఫ్‌బోర్డు బాధితులు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే ఓ వ్యక్తి ఫిర్యాదుతో వారి స్థలాలను వక్ఫ్ భూములని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో తమ సమస్యలను పట్టించుకోవాలని అప్పటి నుంచి బాధితులు పోరాటం చేస్తూనే ఉన్నారు.

నియోజకవర్గం	మొత్తం నామినేషన్లు	స్వతంత్ర అభ్యర్థులు
మేడ్చల్	116	51
మల్కాజిగిరి	51	11
కుత్బుల్లాపూర్	44	7
కూకట్‌పల్లి	47	8
ఉప్పల్	52	9

బ్యాలెట్ యూనిట్లు పెంచాల్సిన పరిస్థితి..

బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య పెరిగితే బ్యాలెట్ యూనిట్లను పెంచాల్సిన అవసరం ఉంటుంది. నిర్ణీత సంఖ్యలోపు అభ్యర్థులుంటే ఒక్క బ్యాలెట్ యూనిట్‌తో సరిపెట్టొచ్చు. కానీ ఎక్కువ మంది ఉంటే బ్యాలెట్ యూనిట్లను పెంచాల్సి ఉంటుంది. దీంతో ఓటర్లు అభ్యర్థుల గుర్తులను వెతుక్కోవడంలో కొంత మేరకు అయోమయం నెలకొనే అవకాశం ఉంది.

నేటితో ముగియనున్న ఉపసంహరణ గడువు..

నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఈనెల 15న (నేడు) మధ్యాహ్నం 3 గంటలకు ముగియనుంది. ఈ నేపథ్యంలో వీలైనంత ఎక్కువ మంది స్వతంత్రుల నామినేషన్లను ఉపసంహరించుకునేలా చేస్తే అధిక మెజారిటీ సాధించొచ్చని ప్రధాన పార్టీల అభ్యర్థులు భావిస్తున్నారు. స్వతంత్రులను కలిసి నామినేషన్లు ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు.



పార్లమెంట్ సమీపంలో ఎంపీల ఛాంబర్లు

వెయ్యికోట్లకుపైగా ప్రాజెక్టుకు టెండర్లు

న్యూఢిల్లీ : నూతన పార్లమెంట్ భవనం సమీపంలో ఎంపీల కోసం కార్యాలయాలు నిర్మించాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం తాజాగా యోచిస్తోంది. ఎంపీల ఛాంబర్ల నిర్మాణం కోసం ప్రతిపాదించిన రూ. 1,210 కోట్ల ప్రాజెక్టుకు ప్రభుత్వం సంవత్సరం క్రితమే ప్రీ-క్వాలిఫికేషన్ బిడ్లను ఆహ్వానించింది. రాజధాని నడిబొడ్డున సెంట్రల్ విస్టా డెవలప్‌మెంట్, దానికి సంబంధించిన ఇతర ప్రాజెక్టుల అభివృద్ధి కోసం గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోంది. ఈ శాఖ ఇప్పుడు ఎంపీల ఛాంబర్ల ప్రాజెక్టును సమీక్షిస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ భవన్, శ్రమశక్తి భవన్ ఉన్న చోటే ఎంపీలకు ఛాంబర్లను నిర్మించాలని తొలుత భావించారు. నూతన పార్లమెంట్ భవన నిర్మాణం పూర్తి కావడంతో ఇప్పుడు ఎంపీల కార్యాలయాల నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించారు.


యువశక్తికి ఊరడింపులే..

కేంద్ర ప్రభుత్వంలో కొరవడిన ఆసక్తి

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే మన దేశంలో యువత అత్యధిక సంఖ్యలో ఉన్నారు. సామాజిక విభజనను అడ్డుకోవడంలో వారు కీలక పాత్ర పోషిస్తారు. తీవ్రవాద ప్రాబల్యాన్ని నిరోధించేందుకు సమర్థవంతమైన విధానాలు రూపొందించి, వాటిని అమలు చేయడంలో యువతకు భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో జావేద్ అబిది ఫౌండేషన్ (జేఏఎఫ్) కన్వీనర్ షమీర్ రిషాద్ జాతీయ యువజన ముసాయిదా విధానం (ఎన్‌వైపీ)పై కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖకు ఆర్‌టీఐ ద్వారా దరఖాస్తు చేశారు. శాంతి, భద్రతలకు సంబంధించి తీసుకునే విధానపరమైన నిర్ణయాలలో యువతకు భాగస్వామ్యం కల్పించాలంటూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే ముసాయిదా విధానంపై ఇంకా సంప్రదింపులు జరుగుతున్నాయని, కాబట్టి సమాచారం ఇవ్వలేమని మంత్రిత్వ శాఖ జవాబిచ్చింది.

బీజేపీకి బీఆర్ఎస్ ఎప్పుడూ మద్దతుగానే నిలిచింది

- కేంద్ర మాజీ మంత్రి మనీశ్ తివారీ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంటులో అవకాశం వచ్చినప్పుడల్లా బీజేపీ సర్కారుకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని కేంద్ర మాజీ మంత్రి మనీశ్ తివారీ గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని బీఆర్ఎస్ సర్కారు నెరవేర్చలేదని విమర్శించారు. నోట్ల రద్దును అన్ని పార్టీలూ వ్యతిరేకించినా బీఆర్ఎస్ మాత్రం సమర్థించిందన్నారు. వ్యవసాయ చట్టాలను అన్ని పార్టీలు వ్యతిరేకించినా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని చెప్పారు. రాష్ట్రాల సమాఖ్యవాదాన్ని కేంద్రం దెబ్బతీస్తున్నా ఆ పార్టీ అండగా నిలిచిందన్నారు. జమ్మూ, కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని కేంద్రం రద్దు చేస్తే అనుకూలంగా ఓటేసిందని విమర్శించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మంగళవారం మాట్లాడారు. రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తున్నదన్నారు. రాష్ట్రం వచ్చినప్పుడు మిగులు రాష్ట్రంగా ఉంటే, ఇప్పుడు అప్పుల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. ఆ పార్టీ నాయకులు అన్ని స్కీముల్లో అవినీతికి పాల్పడుతున్నారని చెప్పారు. దళితబంధు, డబుల్ బెడ్రూం ఇండ్ల స్కీమ్‌ల్లో కమీషన్లు తింటున్నారని ఆరోపించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సచివాలయం, మిషన్ భగీరథ వంటి వాటిలో కేసీఆర్ దోచుకున్నారని చెప్పారు. అందుకే ఈ ప్రభుత్వాన్ని పారదోలాల్సిన అవసరముందన్నారు. వచ్చే ఎన్నికల్లో కొత్త ప్రభుత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది పోరాడారని తెలిపారు. వందలాది మంది బలిదానాలు చేశారన్నారు. తొలి,మలి విడత పోరాటాలు 2014 వరకు చాలా సుదీర్ఘంగా సాగాయన్నారు. 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్‌లో బిల్లు పెట్టామన్నారు. యువత బలిదానాలు, పోరాటం చూసి సోనియా రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారనీ, తెలంగాణ వచ్చి తొమ్మిదేండ్లు అవుతున్నా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు.

మళ్లీ అధికారంలోకి వస్తే 24 గంటలు నీటి సరఫరా : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ దఫా మళ్లీ అధికారంలోకి వస్తే ... హైదరాబాద్ లో 24 గంటలు నీటి సరఫరా చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. మంగళవారం నగరంలోని ఒక ప్రయివేటు హోటల్‌లో తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సుస్థిరమైన ప్రభుత్వం, సమర్థ నాయకత్వముంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనీ, అది కేసీఆర్‌తోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపించిన కర్నాటక దీపావళి పండుగను అంధకారంలో చేసుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆ పార్టీ నీరు, ఉద్యోగాలు, సాంఘిక, ఆర్థిక భద్రత కల్పించడంలో విఫలం కావడంలో కొంత మందిని నక్సలిజం వైపునకు వెళ్లేలా నెట్టిందని తెలిపారు. పీఎం మోడీకి, రాహుల్ గాంధీకి 28 రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని తెలిపారు. వారికి తెలంగాణలో గెలవాలనీ ఉందనీ, కానీ బీఆర్ఎస్‌కు మాత్రం తెలంగాణ గెలవాలని ఉందన్నారు. కాంగ్రెస్ నాయకుల కారణంగానే మూసి నదికి దుస్థితి పట్టిందని దుయ్యబట్టారు. హైదరాబాద్ విస్తరించిందనీ, 330 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్డు భువనగిరి, చౌటుప్పల్, షాద్ నగర్, సంగారెడ్డిలను కలుపనుందని తెలిపారు.

TRANSGENE BIOTEK LIMITED

Regd. Off: 69 & 70 IDA Bollaram, Sangareddy District 502 325, Telangana State

మొత్తం రూ. లక్షల్లో

	వివరాలు	స్టాండ్అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం		ముగిసిన అర్థ సంవత్సరం	ముగిసిన త్రైమాసికం		ముగిసిన అర్థ సంవత్సరం
		30-09-23	30-09-22	30-09-23	30-09-23	30-09-22	30-09-23
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	8.88	4.38	23.26	8.88	4.38	23.26
2	నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల మరియు లేదా/ అసాధారణ ఐటంలకు ముందు)	(13.26)	(176.96)	(26.41)	(13.26)	(176.96)	(27.14)
3	నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపుగల మరియు లేదా/ అసాధారణ ఐటంల తరువాత)	(13.26)	(176.96)	(26.41)	(13.26)	(176.96)	(27.14)
4	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు లేదా/ అసాధారణ ఐటంల తరువాత)	(13.26)	(176.96)	(26.41)	(13.26)	(176.96)	(27.14)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైజింగ్ లాభం/నష్టం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	0.00	0.00	0.00	0.00	0.00	0.00
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (రూ. 10/-వాటా ఒక్కింటికి రాబడి)	7577.00	7577.00	7577.00	7577.00	7577.00	7577.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (వార్షికం కానిది)						
	బేసిక్	(0.02)	(0.23)	(0.03)	(0.02)	(0.23)	(0.04)
	డైల్యూటెడ్	(0.02)	(0.23)	(0.03)	(0.02)	(0.23)	(0.04)

గమనికలు:

1) పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు 14.11.2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.

2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం & సంవత్సరం ముగింపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నది సారాంశం. పరిమిత సమీక్ష రిపోర్టుతోపాటు త్రైమాసికం ఆర్థిక ఫలితాల (స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్) యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.transgenebiotek.com పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

3) కన్సాలిడేటెడ్ ఫలితాలు అనుబంధ సబ్సిడరీ యొక్క అంకెలతో కలిపి ఉన్నాయి.

బోర్డు తరుపున మరియు కొరకు
సం/-
కె కోటేశ్వర రావు
మేనేజింగ్ డైరెక్టర్, డిఐఎన్: 02287235

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

G. R. CABLES LIMITED

Regd. Office. #36, Santosh Nagar, Mehidipatnam, Hyderabad-500028, Telangana.
Website: www.gayatribioorganics.com, CIN: L31300TG1992PLC013772
Tel: +91 40 23513456, email: grcablesltd@gmail.com

30.09.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

పూర్తి మొత్తాలు భారతీయ రూపాయలు లక్షల్లో, షేర్ డాటా మినహా

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి రెవెన్యూ	1.67	1.66	-	3.33	-	
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగలవి/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	0.67	0.66	-	1.33	(0.25)	(23.28)
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.67	0.66	-	1.33	(0.25)	(23.28)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.67	0.66	-	1.33	(0.25)	(23.28)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)						
6	ఈక్విటీ వాటా మూలధనం	2,889.49	2,889.49	2,889.49	2,889.49	2,889.49	2,889.49
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	(4,028.46)
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (ముఖ విలువ రూ. 10/-చొప్పున)						
	1) బేసిక్ :	0.002	0.002	-	0.005	(0.001)	(0.081)
	2) డైల్యూటెడ్ :	0.002	0.002	-	0.005	(0.001)	(0.081)
9	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (ముఖ విలువ రూ. 10/-చొప్పున)						
	1) బేసిక్ :	0.002	0.002	-	0.005	(0.001)	(0.081)
	2) డైల్యూటెడ్ :	0.002	0.002	-	0.005	(0.001)	(0.081)

గమనికలు :

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ నందు లభించును. (ఫైలింగ్స్ యూఆర్ఎల్: www.bseindia.com)

1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 14 నవంబర్, 2023న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

2) వర్తించు విస్తృతమైన పాలసీలు మరియు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133మరియు ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.

3) గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

4) కంపెనీ ఒక సెగ్మెంట్‌ను నిర్వహిస్తున్నది.

For G.R. Cables Limited
సం/-
నితిన్ కుమార్ మధూర్
పూర్తికాలిక డైరెక్టర్
DIN #06451862

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

ORTIN LABORATORIES LTD.

CIN: L24110TG1986PLC006885
D.No.1-8-B4, Ground Floor, F3 HIG, Block-4, Street No:3, Baghlingampally, Hyderabad - 500 044. Telangana (INDIA). Ph.No: 040-27567266 / 27562055

30.09.2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్థ సంవత్సరం		ముగిసిన సం.
		Sep. 30 2023	Jun 30 2023	Sep. 30 2022	30.09-2023	30.09.2022	31.03.2023
		ఆడిట్ చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	మొత్తం ఆదాయం	26.54	157.37	78.66	183.91	340.85	606.23
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల & /లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-110.54	1.56	-38.39	-108.98	-35.13	(8.38)
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-110.54	1.56	-38.39	-108.98	-35.13	(11.05)
4	పన్ను తరువాత నికర లాభం/(మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-112.08	1.64	8.08	-110.44	-34.59	(9.36)
5	కాలవ్యవధికి పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైజింగ్ లాభం & ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	-112.08	1.64	8.08	-110.44	-34.59	(9.36)
6	చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ఈక్విటీ వాటాలు రూ. 10/- చొప్పున)	813.14	813.14	813.14	813.14	813.14	813.14
7	గత ముగిసిన సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రిజర్వులు (రివ్యాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)						273.35
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/-చొప్పున) (వార్షికం కానిది)						
	ఎ) బేసిక్	-1.38	0.02	0.10	-1.36	-0.43	(0.12)
	బి) డైల్యూటెడ్	-1.38	0.02	0.10	-1.36	-0.43	(0.12)

పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2023 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి మరియు పరిగణలోకి తీసుకోబడినవి.

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన అర్థ వార్షికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. అర్థ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్స్ www.bseindia.com మరియు www.nseindia.com పై అందుబాటులో ఉంటాయి.

For ORTIN LABORATORIES LIMITED
సం/-
ఎస్. మురళీ క్రిష్ణ మూర్తి
మేనేజింగ్ డైరెక్టర్, (డిఐఎన్ 00540632)

తేది: 14-11-2023
ప్రదేశం: హైదరాబాద్

SAMSRITA LABS LIMITED

(Formerly Known as DR Habeebullah Life Sciences Limited)

Regd. Office: 6-3-354/13/B2, Flat No.B2, Suryateja Apartments, Hindinagar, Punjagutta, Hyderabad - 500 082, Telangana State, India., Contact No. 9490424639.,
E-mail id: investorrelations@drhlsl.com || pcproductsindia@gmail.com
CIN No : L85110TG1996PLC099198 || Website : www.drhlsl.com

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

వివరాలు	ముగిసిన త్రైమాసికం					
	ముగిసిన 3 నెలలకు 30.09.2023	గత సం॥లో ముగిసిన సంబంధిత 3 నెలలకు 30.09.2022	ముగిసిన ప్రీసిడింగ్ 3 నెలలకు 30.06.2023	ముగిసిన అర్థ సంవత్సరం 30.09.2023	ముగిసిన అర్థ సంవత్సరం 30.09.2022	ముగిసిన సంవత్సరం 31.03.2023
	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	4.52	-	-	8.92	30.68
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(4.85)	0.03	(8.61)	(13.46)	(4.47)	(70.57)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(4.85)	0.03	(8.61)	(13.46)	(4.47)	(70.57)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(4.85)	0.03	(8.61)	(13.46)	(4.47)	(70.57)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(4.85)	0.03	(8.61)	(13.46)	(4.47)	(70.57)
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 10/-చొప్పున)	1,480.87	1,480.87	1,480.87	1,480.87	1,480.87	1,480.87
వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) (రూ. 10/-చొప్పున)						
బేసిక్:	(0.03)	0.00	(0.06)	(0.09)	(0.03)	(0.48)
డైల్యూటెడ్:	(0.03)	0.00	(0.06)	(0.09)	(0.03)	(0.48)

గమనికలు:

1. 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు చట్టబద్దమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి, మరియు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు మంగళవారం, 14 నవంబర్, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద మరియు భారతదేశంలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలు మరియు సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 నియమాలను అనుసరించి నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ (ఐఎన్‌డి ఏఎస్) అనుసరిం ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3. కంపెనీ ఒకే ఒక రిపోర్టబుల్ సెగ్మెంట్ అనగా హెల్త్ కేర్ సెక్టార్‌ను నిర్వహిస్తున్నది. కావున, సెగ్మెంట్ సమాచారంపై వేరుగా డిస్‌క్లోజర్ అవసరం లేదు.
4. పోల్చడం నిమిత్తం అవసరమైనచోట సంబంధిత గత సంవత్సరం/ కాలవ్యవధుల యొక్క అంకెలు రీ-గ్రూప్/ రీ-అరెంజ్ చేయబడినవి

For SAMSRITA LABS LIMITED
సం/-
కె. కృష్ణం రాజు
ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్
(DIN 00874650)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

Southern Online Bio Technologies Limited

(CIN: L72900TG1998PLC030463)
Regd Office : A3, 3rd Floor, Office Block Samrat Complex, Saifabad, Hyderabad-500 004, Telangana, India.
Phone : +91 40 2324 1999, +91 40 4434 1999, Fax : +91 40 2324 1444, E-Mail: info@sol.net.in
Corporate Office : Flat No. 602, 6th Floor, Swarna Jayanthi Complex, Beside Maitrivanam, Ameerpet, Hyderabad, 500038, Telangana, India. Phone: 040-23746600

Extract of Unaudited Financial Results for the Quarter and Half year ended 30th September, 2023

Particulars	Standalone (Rs. Lakhs)					
	Quarter ended 30.09.2023 (Unaudited)	Quarter ended 30.06.2023 (Unaudited)	Quarter ended 30.09.2022 (Unaudited)	Half year ended 30.09.2023 (Unaudited)	Half year ended 30-09-2022 (Unaudited)	Year ended 31-03-2023 (Audited)
Total Income from Operations	2,561.56	1,162.89	530.34	3,724.45	611.82	1,497.86
Net Profit / (Loss) for the period (Before Tax, Exceptional and/or extraordinary items)	(155.28)	(225.64)	(39.97)	(380.92)	(31.64)	(515.48)
Net Profit / (Loss) for the period before tax (After Exceptional and/or extraordinary items)	(155.28)	(225.64)	(39.97)	(380.92)	(31.64)	(515.48)
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or extraordinary items)	(155.28)	(225.64)	(39.97)	(380.92)	(31.64)	(515.48)
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(155.48)	(225.64)	(41.35)	(381.12)	(33.03)	(515.59)
Paid up Equity Share Capital	4,500.00	4,500.00	4,500.00	4,500.00	4,500.00	4,500.00
Reserves (excluding Revaluation Reserve)	(383.11)	(227.63)	480.57	(383.11)	480.57	(1.98)
Net worth	4,116.89	4,272.37	4,980.57	4,116.89	4,980.57	4,498.02
Earnings Per Share (of Rs. /- each) (for continuing and discontinued operations)						
Basic (Rs)	(0.35)	(0.50)	(0.09)	(0.85)	(0.07)	(1.15)
Diluted (Rs)	(0.35)	(0.50)	(0.09)	(0.85)	(0.07)	(1.15)

Notes:
The above is an extract of the detailed format of Quarterly / Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the LODR Regulations. The Full format of the Quarterly / Annual Financial Results are available on the websites of the BSE Ltd (www.bseindia.com) and the Company. (www.sol.net.in)

Date: November 14th, 2023
Place: Hyderabad

For Southern Online Bio Technologies Limited
Sd/-
Dr. Pagidipati Devaiah
Chairman & Managing Director
(DIN: 05147621)

MANOR ESTATES AND INDUSTRIES LIMITED

Regd.Office.: S.No. 321, Kallakal Village, Toopran Mandal, Medak Dist. Telangana - 502336, India
CIN: L45400TG1992PLC014389 Phone: 8897642711 Email: meilmedak@gmail.com Website: www.meilmedak.in

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	-	-	2.87
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	(14.90)	(18.38)	(60.01)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(14.90)	(18.38)	(60.01)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(14.90)	(18.38)	(60.01)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(14.90)	(18.38)	(60.01)
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 10/- చొప్పున)	823.50	823.50	823.50
రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వ్‌ను మినహాయించి) గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా)	(1,050.02)	(990.01)	(990.01)
వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)			
(ఎ) బేసిక్	(0.18)	(0.22)	(0.73)
(బి) డైల్యూటెడ్	(0.18)	(0.22)	(0.73)

1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2023న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్స్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.meilmedak.in పై అందు బాటులో ఉంటాయి.

సం/-
రిషభ్ అగర్వాల్
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 06963740

ప్రదేశం: మెదక్
తేది: 14-11-2023

PHAARMASIA LIMITED

CIN L24239TG1981PLC002915
Regd. Office : Plot No.16, Phase III, I.D.A. Jeedimetla, Hyderabad-500055
Website: phaarmasia.in, e-mail: phaarmasia@gmail.com, Phone : 040-23095002

30.09.2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ. లక్షల్లో)

క్ర సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్థ సంవత్సరం		ముగిసిన సంవత్సరం
		31-03-23	30-06-23	30-09-22	30.09.23	30.09.22	31.03.23
1	పూర్తి ఆదాయం	884.22	701.92	680.06	1,586.14	1,230.56	2,800.57
2	నికర లాభం (పన్ను, మినహాయింపు గల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(17.12)	(26.92)	(29.60)	(44.05)	(56.59)	(143.20)
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(17.12)	(26.92)	(29.60)	(44.05)	(56.59)	(143.20)
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(16.26)	(26.53)	(29.03)	(42.79)	(57.47)	(125.92)
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(16.26)	(26.53)	(29.03)	(42.79)	(57.47)	(123.44)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం(ఈక్విటీ వాటాకు రూ. 10/- చొప్పున)	682.70	682.70	682.70	682.70	682.70	682.70
7	ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లు రిజర్వులు (రివ్యాల్యూ వేషన్ రిజర్వు మినహాయించి)						398.28
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- ల చొప్పున) (వార్షికం కానిది)						
	ఎ) బేసిక్:	(0.24)	(0.39)	(0.43)	(0.63)	(0.84)	(1.84)
	బి) డైల్యూటెడ్:	(0.24)	(0.39)	(0.43)	(0.63)	(0.84)	(1.84)

పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు 14.11.2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.

గమనిక: సెబీ (లిస్టింగ్ మరియు అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.phaarmasia.in పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్ www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

for PHAARMASIA LIMITED
సం/-
వై.ఎస్.భాస్కర్ రావు
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 00019052

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

OXYGENTA PHARMACEUTICAL LIMITED

(Formerly known as S.S. Organics Ltd.)
Regd. Office: Survey No.252/1, Aroor village, Sadasivapet Mandal, Medak District, Medak, Telangana, 502291, India.
Phone No. 040-23355938. CIN: L24110TG1990PLC012038
Email IDs: md@oxygentapharma.com, cs@oxygentapharma.com, website: www.oxygentapharma.com

UNAUDITED FINANCIAL RESULTS FOR QUARTER ENDED AND HALF YEAR ENDED 30.09.2023

[See Regulation 47(1) (b) of the SEBI (LODR) Regulations, 2015]

(Rs.in Lakhs)

Sl. No.	Particulars	Quarter Ending			Half Year Ended		Year Ended
		30.09.2023 (Unaudited)	30.06.2023 (Unaudited)	30.09.2022 (Unaudited)	30.09.2023 (Unaudited)	30.09.2023 (Unaudited)	31.03.2023 (Audited)
1	Total Income from Operations	1,307.71	686.39	605.65	1,994.10	1,494.97	3,100.52
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(314.97)	(442.99)	(199.88)	(757.95)	(369.28)	(1,063.83)
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(317.99)	(455.88)	(233.58)	(773.86)	(402.97)	(1,137.27)
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(316.00)	(455.88)	(233.58)	(771.87)	(402.97)	(1,157.10)
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(316.00)	(455.88)	(233.58)	(771.87)	(402.97)	(1,157.10)
6	Equity Share Capital	3,348.35	3,348.35	1,420.13	3,348.35	1,420.13	1,420.13
7	Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year ended)						(6,040.13)
8	Earnings Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations)						
	1. Basic:	(0.87)	(1.65)	(1.64)	(2.52)	(2.84)	(8.15)
	2. Diluted:	(0.76)	(1.65)	(1.64)	(2.41)	(2.84)	(8.15)

Notes

1. The above results have been reviewed by the Audit committee and approved by the Board of Directors at its meeting held on 14th November 2023 at Corporate office, Plot no: 43, Sy no. 55 to 58, The Park View 1st Floor, Lumbini Avenue, Gachibowli, Hyderabad – 500032.
2. The Statutory Auditors have Carried out Limited Review of the above results for the Quarter and Half Year ended 30th September, 2023.
3. The above is an extract of the detailed format of Quarterly Financial Results field with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on company's website at http://oxygentapharma.com/ and the stock exchange's website, www.bseindia.com.

For and on behalf of the Board of Directors
OXYGENTA PHARMACEUTICAL LIMITED
(Formerly Known as S. S. ORGANICS LIMITED)
Sai Sudhakar Vankineni
Managing Director (DIN: 00733001)

Place : Hyderabad
Date : 14-11-2023

VIRINCHI LIMITED

CIN: L72200TG1990PLC011104
Registered Office: 8-2-672/5&6, 4th Floor, Ilyas Mohammed Khan Estate
Road#1, Banjara Hills, Hyderabad - 34, Telangana, 040-48199999. Email: investors@virinchi.com, www.virinchi.com

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికం కొరకు విరించి లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ. లక్షల్లో ఈక్విటీ షేరడాటా మినహా)

క్ర సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థసంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థసంవత్సరం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,250.37	7,901.29	15,280.83	15,480.67	31,193.51
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	14.87	-229.04	404.06	-126.08	2,069.19
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	14.87	-229.04	404.06	-126.08	2,069.19
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	147.14	-353.91	588.12	-534.89	1,271.58
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమీకృత ఆదాయం (పన్ను తరువాత)	152.42	-348.39	598.72	-526.83	1,284.90
6	ఈక్విటీ వాటా మూలధనం	9,091.70	8,114.22	9,091.70	8,114.22	8,363.90
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)					
	1) బేసిక్	0.17	-0.43	0.68	-0.65	1.56
	2) డైల్యూటెడ్	0.14	-0.43	0.65	-0.65	1.56

ముఖ్యాంశాలు :

1. 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికం కొరకు పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 నవంబర్, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. చట్టబద్ధమైన ఆడిటర్ల ద్వారా ఈ ఫలితాలు పరిమితంగా సమీక్షించబడినవి.
2. కన్సాలిడేటెడ్ ఫలితాలు అనగా అన్ని రకాల సబ్సిడరీ కంపెనీలు అనగా విరించి హెల్త్ కేర్ ప్రయివేట్ లిమిటెడ్, కెసాఫ్ట్ సిస్టమ్స్ తదితరమైన కలుపబడినవి.
3. కంపెనీ మరియు దీని సబ్సిడరీల ఆపరేట్స్ 4 మేజర్ సెగ్మెంట్స్ అనగా సాస్ బిజినెస్ ఇన్ ఫిన్‌టెక్ డొమైన్, ఐడిసి & ఐటి సర్వీసెస్, హెల్త్ కేర్ సర్వీసెస్ మరియు పేమెంట్ & క్రెడిట్ సర్వీసెస్ ను నిర్వహిస్తున్నది.
4. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.virinchi.com పై అందుబాటులో ఉంటాయి.
5. కంపెనీ యొక్క స్టాండ్అలోన్ ఫైనాన్షియల్ సమాచారం దిగువ విధంగా ఉన్నది.

(రూ. లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థసంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థసంవత్సరం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3,247.08	3,429.42	6,817.01	6,694.76	13,677.73
పన్నుకు ముందు లాభం	41.23	359.36	380.20	715.93	1,390.82
కాలవ్యవధి కొరకు లాభం	72.52	249.48	376.28	618.15	1,242.97

For Virinchi Limited
సం/-
ఎం.వి. శ్రీనివాస రావు
పూర్తికాలపు డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 00816334

తేది: 13-11-2023
ప్రదేశం: హైదరాబాద్

మారో తీన్‌మార్



1 ప్రపంచకప్‌లో భారత బౌలర్ల ప్రదర్శన శిఖర సమానం. అత్యధిక వికెట్లు (85/90), ఉత్తమ ఎకానమీ రేటు(4.5), ఉత్తమ సగటు (19.6), ఉత్తమ స్ట్రయిక్‌రేట్ (26.2) పరంగా భారత్ ముందంజలో కొనసాగుతుంది.

205/6 విరాట్ కోహ్లి, టిమ్ సౌథీ సవాల్ ఆసక్తికరం. సౌథీపై 101 స్ట్రయిక్‌రేట్‌తో కోహ్లి 205 పరుగులు చేయగా.. భారత స్టార్‌ను సౌథీ ఏకంగా ఆరు సార్లు అవుట్ చేశాడు. మరోసారి రసవత్తర పోటీకి సై అంటున్నారు.

2 వన్డేల్లో కనీసం 1000 పరుగులు చేసిన ఓపెనింగ్ జోడీల్లో రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ రెండో అత్యధిక సగటు కలిగి ఉన్నారు. రోహిత్, గిల్ జోడీ 74.8 సగటుతో పరుగులు రాబట్టగా.. డెవిడ్ వార్నర్, ట్రావిశ్ హెడ్ 80.1 సగటుతో ముందున్నారు.

6.5 ప్రపంచకప్‌లో వేగంగా పరుగులు చేయటంలో న్యూజిలాండ్ ముందుంది. కివీస్ అత్యధిక రన్‌రేట్ (6.5) కలిగి ఉంది.

అజేయ శక్తికి ఎదురుందా?

- భారత్, న్యూజిలాండ్ సెమీఫైనల్ నేడు
- టీమ్ ఇండియాకు నాకౌట్ ఒత్తిడి!
- 2019 పునరావృతంపై కివీస్ ఆశలు
- 2023 ఐసీసీ ప్రపంచకప్

మధ్యాహ్నం 2 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



అజేయ భారత్. గ్రూప్ దశలో తొమ్మిదికి తొమ్మిది విజయాలు సాధించిన టీమ్ ఇండియా ప్రపంచకప్‌లోనే తనకు ఎదురులేదని చాటింది. మరోవైపు, ఆఖరు వరకు పట్టువిడువని న్యూజిలాండ్. పరాజయాలు పలుకరించినా, గాయాలు వేధించినా, గెలుపు తథ్యమైన మ్యాచ్‌లో ఓటమి వెక్కిరించినా.. ఆ జట్టు పోరాట స్ఫూర్తి వీడలేదు.

ప్రపంచకప్ సెమీఫైనల్లో వరుసగా రెండోసారి భారత్, న్యూజిలాండ్ సమరానికి రంగం సిద్ధమైంది. నాలుగేండ్ల కిందట మాంచెస్టర్‌లో టీమ్ ఇండియాకు న్యూజిలాండ్ మానని గాయం చేసింది. ఇప్పుడు వాంఖడె స్టేడియంలో న్యూజిలాండ్‌కు ఆ వేదన మిగిల్చేందుకు రోహిత్ సేన సిద్ధమవుతోంది.

ఇటు బ్యాట్‌తో విరాట్, రోహిత్, రాహుల్.. అటు విలియమ్సన్, రచిన్ రవీంద్ర, డెవాన్ కాన్వే. ఇటు బంతితో బుమ్రా, షమి, కుల్దీప్.. అటు ట్రెంట్ బౌల్ట్, టిమ్ సౌథీ, మిచెల్ శాంట్నర్. ఏ కోణంలో చూసినా భారత్‌తో సమవుజ్జీగా నిలిచే న్యూజిలాండ్.. గ్రూప్ దశలో తలొంచినా సెమీఫైనల్లో కఠిన ప్రత్యర్థి. 'ఒత్తిడి' ఫలితాన్ని శాసించే నాకౌట్ సమరంలో తొలి తప్పు ఎవరు చేస్తారో వారిదే వెనుకంజ!. భారత్, న్యూజిలాండ్ సెమీఫైనల్ పోరు నేడు.

నవతెలంగాణ-ముంబయి

ఉరిమే ఉత్సాహం

బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా ఏ రంగంలో చూసినా టీమ్ ఇండియాకు ఎదురులేదు. బ్యాటింగ్ లైనప్‌లో రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ భీకర ఫామ్‌లో ఉన్నారు. అందరూ ఏదో ఒక మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. అదనపు బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ సరైన సమయంలో జట్టుకు ఉపయుక్తమైన ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. లక్ష్యాన్ని నిర్దేశించినా, లక్ష్యాన్ని ఛేదించినా టీమ్ ఇండియాకు తిరుగులేదు. ఆరంభంలో ఓపెనర్లు ఎదురుదాడి మంత్రతో ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెడుతుండగా.. మిడిల్ ఓవర్లలో విరాట్, అయ్యర్ చూసుకుంటున్నారు. డెత్ ఓవర్లలో పరుగుల వేగం పని సూర్య, రాహుల్ బాధ్యత. ప్రపంచకప్‌లో తొమ్మిది మ్యాచుల్లో టెయిలెండర్లు బ్యాట్ పట్టాల్సిన అవసరం రాలేదు. ఆ స్థాయిలో టీమ్ ఇండియా బ్యాటర్లు రచ్చ చేస్తున్నారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా భారత బౌలింగ్‌ను మార్చివేశాడు. బుమ్రా లేనియ 2022 టీ20 ప్రపంచకప్‌లో భారత్ తేలిపోయింది. తాజా ప్రపంచకప్‌లో బుమ్రా పవర్‌ప్లేలో సంధించిన 80 శాతం బంతులు (175/228) డాట్ బాల్స్ కావటం గమనార్హం. ఓ ఎండ్‌లో బుమ్రా పరుగుల నియంత్రణతో బ్యాటర్లపై ఒత్తిడి పెంచగా మరో ఎండ్‌లో సిరాజ్, షమి వికెట్ల జాతర చేస్తున్నారు. ఆరంభంలో, మిడిల్‌లో, డెత్ ఓవర్లలో ఎప్పుడైనా బుమ్రాను ఎదుర్కొనేందుకు బ్యాటర్లు తంటాలు పడుతున్నారు. మహ్మద్ షమి స్వింగ్ జోరు, మహ్మద్ సిరాజ్ సీమ్ దూకుడు జత కలవటంతో భారత పేస్ త్రయాన్ని ఎదుర్కొవటం కష్టసాధ్యమైంది. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజాలు మాయ చేయటంలో ఎప్పుడూ నిరాశపరచలేదు.

సమిష్టితత్వమే రక్ష

న్యూజిలాండ్ ఎప్పుడూ బలమైన జట్టు. వ్యక్తిగత ప్రదర్శనలు, ఒకరిద్దరు ఆటగాళ్లపై ఆధారపడటం ఆ జట్టుకు అత్యంత అరుదు. తాజా ప్రపంచకప్‌లో రచిన్ రవీంద్ర అనూహ్య ప్రదర్శన న్యూజిలాండ్‌కు కొండంత బలమైంది. ఓ వైపు విలియమ్సన్ గాయంతో బెంచ్‌కు పరిమితమైనా.. కివీస్ ఏమాత్రం జోరు తగ్గలేదు. ఆసీస్‌తో ఛేదనలో ఆఖర్లో తడబడినా.. పాక్‌పై 401 కొట్టినా ఓటమి చవిచూసినా న్యూజిలాండ్ చిరునవ్వుతోనే స్వీకరించింది!. క్రీడాస్ఫూర్తి, స్నేహభావంతో కూడిన సమిష్టితత్వం ఆ జట్టును మరింత ప్రమాదకరంగా మార్చాయి. కేన్ విలియమ్సన్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, టామ్ లేథమ్ సహా డార్లీ మిచెల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. పరుగుల వేటలో వెనక్కి తగ్గటం లేదు. గ్లెన్ ఫిలిప్స్ ప్రపంచకప్ గ్రూప్ దశ మ్యాచులు ముగిసేసరికి ఆల్‌రౌండర్ అవతారం ఎత్తాడు. ఇక బంతితో కివీస్ పేసర్లు భారత్‌కు ఎప్పుడూ కొరకరాని కొయ్యే. బంతి వికెట్‌కు ఇరువైపులా స్వింగ్ అయితే విరాట్, రాహుల్, రోహిత్, శ్రేయస్‌లకు ట్రెంట్ బౌల్ట్ నుంచి ప్రమాదం పొంచి ఉంటుంది. వికెట్లను లక్ష్యంగా చేసుకుని బంతిని సంధించే బౌల్ట్ పవర్‌ప్లేలోనే ఎల్బీడబ్ల్యూ రూపంలో గట్టి దెబ్బ కొట్టగలడు. టిమ్ సౌథీ, లాకీ ఫెర్గుసన్ సైతం ఏమాత్రం తక్కువ కాదు. బౌల్ట్‌తో సమానంగా ప్రత్యర్థులను దెబ్బకొట్టగలరు. స్పిన్నర్ మిచెల్ శాంట్నర్‌కు ఇక్కడి పిచ్‌లపై మంచి అనుభవం, రికార్డు ఉన్నాయి. మిడిల్ ఓవర్లలో అతడిని జాగ్రత్తగా ఎదుర్కొవాలి.



తొలి ప్రత్యర్థి 'ఒత్తిడి'

ప్రపంచకప్‌లో అసలు మజా నాకౌట్ దశలోనే ఉంటుంది. గ్రూప్ దశలో విజయాలు ఇక లెక్కలోకి రావు. 2023 ప్రపంచకప్‌లో భారత్ గ్రూప్ దశలో తొమ్మిదికి తొమ్మిది విజయాలు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. గ్రూప్ దశలో టాప్ లేపటం భారత్‌కు కొత్త కాదు. 2015 ప్రపంచకప్‌లో గ్రూప్-బిలో భారత్ ఆరుకు ఆరు విజయాలు సాధించి అగ్రస్థానంలో నిలువగా.. 2019 ప్రపంచకప్‌లో తొమ్మిదింట ఏడు విజయాలు సాధించి నం.1గా నిలిచింది. కానీ కీలక సెమీఫైనల్లో 2015లో ఆసీస్‌కు, 2019లో కివీస్‌కు ఫైనల్ బెర్త్ కోల్పోయింది. ముచ్చటగా మూడోసారి భారత్ గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచింది. మళ్లీ టీమ్ ఇండియా ముంగిట సెమీఫైనల్ రూపంలో నాకౌట్ సమరం ఎదురుచూస్తుంది. గ్రూప్ దశలో ఓటమి పెద్ద విషయం కాదు. పొరపాట్లు సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. కానీ నాకౌట్‌లో ఏ చిన్న తప్పు చేసినా భారీ మూల్యం తప్పదు. సెమీఫైనల్‌లో టీమ్ ఇండియా తొలి ప్రత్యర్థి 'ఒత్తిడి'. న్యూజిలాండ్ కంటే ముందు భారత్ ఒత్తిడిని జయించాలి. అప్పుడే అహ్మదాబాద్‌లో టైటిల్ పోరుకు సిద్ధమవగలదు.



గ్రూప్ దశలో ఐదో మ్యాచ్ నుంచి భారత్ తుది జట్టులో మార్పులు చేయలేదు. బ్యాటింగ్ లైనప్‌ను సూర్య కుమార్, బౌలింగ్ లైనప్‌ను మహ్మద్ షమి మరింత పటిష్టం చేశారు. సెమీస్ పోరుకు తుది జట్టులో మార్పులు ఉండబోవు. ఇక న్యూజిలాండ్‌ను గాయాలు వెంబడించినా సెమీస్ మ్యాచ్‌కు అందరూ సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నారు. లాకీ ఫెర్గుసన్ తుది జట్టులోకి రానున్నాడు

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, మహ్మద్ షమి, కుల్దీప్ యాదవ్, జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

న్యూజిలాండ్ : డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్ (కెప్టెన్), డార్లీ మిచెల్, టామ్ లేథమ్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్‌మాన్, మిచెల్ శాంట్నర్, టిమ్ సౌథీ, లాకీ ఫెర్గుసన్, ట్రెంట్ బౌల్ట్.

పిచ్, వాతావరణం



ముంబయి వాంఖడె పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. ఫ్లడ్‌లైట్ల వెలుగులో బంతి స్వింగ్ అవుతోంది. తొలుత బ్యాటింగ్ ఎంచుకుని.. బంతితో ఆ అనుకూలతను సొమ్ము చేసుకోవాలని ఇరు జట్లు భావిస్తున్నాయి. భారత్, న్యూజిలాండ్ సెమీస్‌కు రిజర్వ్ డే లేదు. అయినా, మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తుంది. వాతావరణ సమస్యలతో సెమీస్ ఫలితం తేలకంటే గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన టీమ్ ఇండియా నేరుగా ఫైనల్లోకి ప్రవేశించనుంది.

నవచిత్రం

చిల్డ్రన్స్ డేకి సైంధవ్ స్పెషల్ గిఫ్ట్



వెంకటేష్, బేబీ సారా

వెంకటేష్ నటిస్తున్న తన 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం నుంచి సోమవారం చిల్డ్రన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేశారు. పోస్టర్‌లో బేబీ సారాని బైక్ పై స్కూల్‌కి తీసుకెళ్తూ చిరునవ్వుతో కనిపించారు వెంకటేష్.

ఇది చిల్డ్రన్స్ డేకి పర్ఫెక్ట్ పోస్టర్‌గా అందరినీ అలరిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'సైంధవ్ టీజర్‌కు నేషనల్ వైడ్‌గా ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. వెంకటేష్‌ని శైలేష్ కొలను మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్‌లో ప్రెజెంట్ చేశారని ప్రశంసలు అందుకున్నారు.

ఈనెల 21న సినిమాలోని ఫస్ట్ సింగిల్-'రాంగ్ యూసేజ్' లాంచ్ ద్వారా మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేయనున్నారు మేకర్స్. సంతోష్ నారాయణన్ ఈ చిత్రం కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్‌ని కంపోజ్ చేశారు.

నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న అన్ని దక్షిణ భారత భాషలు, హిందీలోనూ విడుదల కానుంది.

'బలమైన కథ, అంతకుమించి ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకుల్ని కచ్చితంగా థ్రిల్ చేస్తాయి. సరికొత్త వెంకీని చూడబోతున్నారు' అని చిత్ర బృందం తెలిపింది.

అందమైన గ్రామీణ నేపథ్య ప్రేమకథ..



వినాయక్ దేశాయ్, అపర్ణా దేవీ హీరో, హీరోయిన్లుగా గోనల్ వెంకటేష్ నిర్మిస్తున్న అందమైన ప్రేమ కథా చిత్రం 'రాధా మాధవం'. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ చిత్రానికి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహిస్తున్నారు. వసంత్ వెంకట్ బాలా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలను అందించారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రయూనిట్ ప్రమోషన్‌ను ప్రారంభించింది.

ఇందులో భాగంగా మూవీ ఫస్ట్ లుక్‌ను నిర్మాత రాజ్ కందుకూరి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'వినాయక్‌కు లీడ్‌గా ఇది రెండో చిత్రం. పోస్టర్ చాలా ఇంటెన్స్‌గా ఉంది. కంటెంట్ బాగుంటే చిన్న చిత్రాలను కూడా ప్రేక్షకులు ఎంకరేజ్ చేస్తారు. పోస్టర్ నాకు చాలా నచ్చింది. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను' అని తెలిపారు.

'ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసిన రాజ్ కందుకూరికి థ్యాంక్స్. ప్రేక్షకులు మమ్మల్ని ఆశీర్వదించాలి' అని హీరో వినాయక్, దర్శక, నిర్మాతలు ఇస్సాకు, వెంకటేష్ చెప్పారు. రైటర్ వసంత్ వెంకట్ బాలా మాట్లాడుతూ.. 'నన్ను సపోర్ట్ చేసిన మా టీమ్‌కి థ్యాంక్స్. మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు. ఈ చిత్రానికి సంగీతం : చైతు కొల్లి, కెమెరామెన్ : తాజ్ జీడీకే, ఎడిటర్ : కే రమేష్, ఫైట్స్ : రాబిన్ సుబ్బు.



యాక్షన్ ఎపిసోడ్‌తో షురూ..

నాని, వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో రెండో సినిమాగా వస్తున్న 'సరిపోదా శనివారం' గత నెలలో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. నానిని యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసిన యూనిక్ అడ్రినలిన్ రష్‌తో కూడిన అన్‌చైన్డ్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తున్నారు.

ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ సోమవారం హైదరాబాద్‌లో యాక్షన్ ఎపిసోడ్‌తో ప్రారంభమైంది. రామ్-లక్ష్మణ్ మాస్టర్లు ఈ హైవోల్టేజ్ ఎపిసోడ్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్‌తో పాటు కొన్ని టాకీ పార్ట్‌కి సంబంధించిన సన్నివేశాలను కూడా చిత్రీకరించనున్నారు. నానితో పాటు సినిమాలోని ప్రధాన ఆర్టిస్టులు షూటింగ్‌లో భాగం కానున్నారు.

ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తుండగా, ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

సౌండ్ పార్టీ రిలీజ్‌కి రెడీ



వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన చిత్రం 'సౌండ్ పార్టీ'. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా ఈనెల 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.

ఈ సందర్భంగా నిర్మాత రవి పోలిశెట్టి మాట్లాడుతూ, 'ఇప్పటికే విడుదలైన మా చిత్ర టీజర్, సాంగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేశాయి. బిజినెస్ పరంగా కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ఆడియెన్స్ ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాలను బాగా ఆదరిస్తున్నారు. అదే తరహాలో తెరకెక్కిన మా చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారన్న నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు. 'పాటలు, టీజర్ సినిమాను ఇప్పటికే పబ్లిక్‌లోకి తీసుకెళ్లాయి. దర్శకుడు సంజయ్ శేరికి ఏ నమ్మకంతో సినిమా ఇచ్చామో దాన్ని నిలబెట్టుకున్నాడు. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తీశాడు' అని సమర్పకుడు జయ శంకర్ చెప్పారు.

దర్శకుడు సంజయ్ శేరి మాట్లాడుతూ, 'ఇటీవల సినిమా చూసి యూనిట్ అంతా హ్యాపీగా ఫీలయ్యాం. ఈ నెల 24న వస్తోన్న సినిమాకు కూడా అదే రెస్పాన్స్ వస్తుందని నమ్ముతున్నాం' అని అన్నారు.

అల్లు అర్జున్‌కి కథ నచ్చడంతో

మా నమ్మకం మరింత పెరిగింది

'మంగళవారం' సినిమాతో పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్ కుమార్తె స్వాతి రెడ్డి గునుపాటి నిర్మాతగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు అజయ్ భూపతికి చెందిన 'ఏ' క్రియేటివ్ వర్క్స్ సంస్థతో కలిసి ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఎం.సురేష్ వర్మతో ఈ చిత్రాన్ని నిర్మించారు. పాయల్ రాజ్‌పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా రూపొందిన ఈ సినిమా ఈనెల 17న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాతలు స్వాతి, సురేష్ వర్మ మీడియాతో మాట్లాడారు.

'మా కుటుంబం ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో 30 ఏళ్ల నుంచి ఉంది. నాకూ చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి. అజయ్ చెప్పిన కథ బాగా నచ్చింది. ఈ కథ మీద నాకు మరింత కాన్ఫిడెన్స్ పెరగటానికి కారణం అల్లు అర్జున్ వల్ల సినిమా చేయాలనే ధైర్యం రావడం. 'ఎందుకు కలగా వదిలేయాలి. నువ్వు ట్రై చెయ్. చేసినప్పుడు నీతో ఎవరినైనా పార్ట్నర్ ఉంటే బావుంటుంది' అని అల్లు అర్జున్ చెప్పాడు. సురేష్ వర్మకి కూడా సేమ్ డ్రీమ్ ఉండటంతో ఇద్దరం కలిసి ఫిల్మ్ ప్రొడక్షన్ స్టార్ట్ చేశాం. నిర్మాతగా అడుగులు వేస్తున్నప్పుడు పెద్ద హీరోల సినిమాలతో ప్రెజర్ పెట్టుకోవడం కంటే చిన్న సినిమా చేయడం మంచిదని అనుకున్నా. ఇప్పుడు ఈ సినిమాకు వస్తున్న స్పందనను కలలో కూడా ఊహించలేదు. కమర్షియల్ సినిమా, లవ్ స్టోరీ చేయడం కంటే డార్క్ థ్రిల్లర్ ఎలా వస్తుందో ఊహించడం కష్టం. అజయ్ భూపతి నేరేషన్ విని 'ఈ మూవీ చేస్తే బావుంటుంది' అనిపించింది. సినిమాలో ఓ సందేశాన్ని చెప్పిన విధానం బాగా నచ్చింది. ఇందులో మ్యూజిక్, ఎమోషన్స్, మెసేజ్... అన్నీ ఉన్నాయి. విడుదలకు ముందు టేబుల్ ప్రాఫిట్ రావడం ఎవరికైనా సంతోషం కలిగించే వార్తే కదా! మా మొదటి ప్రయత్నానికి అందరి నుంచి మంచి మద్దతు లభించింది. ఈ మూమెంట్‌ని ఎంజాయ్ చేస్తున్నాం. అలాగే ట్రైలర్ ట్వీట్ చేసి నా గురించి చిరంజీవి బాగా చెప్పడమనేది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్'

- స్వాతి రెడ్డి



స్వాతిరెడ్డి, ఎం.సురేష్ వర్మ

"మంగళవారం' కంటే ముందు రెండు మూడు కథలు విన్నామంతే! 'ఆర్ఎక్స్ 100' టైంలో అజయ్ భూపతి ఈ కథ నాకు చెప్పారు. ఎగ్జైట్ చేసిన కథ ఇది. అజయ్ తన సొంత సంస్థలో చేయాలని అనుకున్నాడు. కథ బాగా నచ్చడంతో నేను, స్వాతి నిర్మాతలుగా దీన్ని ప్రొడ్యూస్ చేశాం. ఇది డార్క్ థ్రిల్లర్ అయినప్పటికీ... ఈ సినిమాలో ఎమోషన్స్ అన్నీ ఉన్నాయి. ముందు నుంచి రెగ్యులర్ సినిమా చేయాలని మేం అనుకోలేదు. అదీ ఈ సినిమా చేయడానికి ఓ కారణం. ప్రతి పాత్రకు ప్రాముఖ్యం ఉంది. ముఖ్యంగా పాయల్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలి. తను చాలా కష్టపడింది. ఇందులో ఫేస్ మాస్క్ డిజైన్ ఐడియా అజయ్ భూపతిదే. ఫస్ట్ డే నుంచి అల్లు అర్జున్ మమ్మల్ని ఎంకరేజ్ చేశారు. పోస్టర్ రిలీజ్ నుంచి ప్రతి విషయంలో ఎగ్జైట్ అయ్యారు. తెలుగుతోపాటు మిగతా భాషల నుంచి కూడా మంచి స్పందన ఉంది. తమిళంలో ట్రైడెంట్ రవి విడుదల చేస్తున్నారు. ఆయన చాలా హ్యాపీగా ఉన్నారు. నేను చిరంజీవికి పెద్ద ఫ్యాన్. చిన్నప్పుడు చూస్తే చాలు అని ఫీలయ్యా. ఈ రోజు మా సినిమాకు ఆయన ట్వీట్ చేయడం జీవితంలో మర్చిపోలేని అనుభూతి'.

- సురేష్ వర్మ

చారి 111గా వెన్నెల కిశోర్

'వెన్నెల' కిశోర్ కథానాయకుడిగా నటిస్తున్న సినిమా 'చారి 111'. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తున్నారు. టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్తా విశ్వనాథన్ కథానాయిక. మురళీ శర్మ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సోమవారం సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేశారు.


ఈ సందర్భంగా దర్శకుడు టీజీ కీర్తి కుమార్ మాట్లాడుతూ, 'ఇదొక స్పై యాక్షన్ కామెడీ సినిమా. సిల్లీ మిస్టేక్స్ చేసే కన్ఫ్యూజ్డ్ స్పై 'వెన్నెల' కిశోర్ ఓ పెద్ద కేసును ఎలా సాల్వ్ చేశాడనేది సినిమాలో చూడాలి. గూఢచారి సంస్థ హెడ్‌గా కథలో కీలకమైన పాత్రలో మురళీ శర్మ కనిపిస్తారు' అని చెప్పారు. 'స్పై జోనర్ సినిమాల్లో 'చారి 111' కొత్తగా ఉంటుంది. 'వెన్నెల' కిశోర్ నటన, టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం సినిమాకు హైలైట్ అవుతాయి. చిత్రీకరణ పూర్తి అయ్యింది. ఫస్ట్ లుక్ ఫెంటాస్టిక్ రెస్పాన్స్ అందుకుంటోంది' అని నిర్మాత అదితి సోనీ చెప్పారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా 'చారి 111' పాటలు విడుదల కానున్నాయి.



వెన్నెల కిశోర్, సంయుక్తా విశ్వనాథన్

అనారోగ్యంతో ఆస్పత్రికి వెళితే ముందు మనల్ని పలకరించేది అక్కడి నర్సులు. మనకేం కావాలన్నీ దగ్గర రుండి చూసుకునేది వారే. అంతెందుకు కరోనా సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వైద్య సేవలు అందించిన వారిలో నర్సుల పాత్రే కీలకం. అలాంటి నర్సుల శ్రమకు మన దేశంలో విలువ లేకుండా పోతుంది. వారికి కనీస వేతనాలేవు. శ్రమ దోపిడికి గురవుతున్నారని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆ వివరాలేంటో తెలుసుకుందాం...





పనెక్కువ.. వేతనం తక్కువ...

నలభై ఐదేండ్ల పరిణీతి... లక్నోలోని యూనివర్సిటీ నుంచి నాలుగేండ్ల కిందట నర్సింగ్‌లో డిప్లొమా చేసింది. వ్యాధిగ్రస్తులకు సేవ చేయాలని ఎప్పటి నుంచో కోరిక. కానీ గత ఏడాది లక్నోలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తూ తన ఉద్యోగాన్ని వదిలివేయవలసి వచ్చింది. చేయని తప్పుకు ఒక వైద్యుడు ఆమెను రోగులు, వార్డు అటెండెంట్ల ముందు చెప్పుతో కొట్టాడు. ఇప్పుడు లక్నోలోని మిశ్రా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో పని చేస్తున్న పరిణీతి చెప్పింది. 'నేను నా రాజీనామా ఇచ్చేందుకు వెళితే అప్పటికే నన్ను ఉద్యోగం నుండి తొలగించినట్టు డాక్టర్ చెప్పారు. ఐదుగురు ఉన్న మా కుటుంబంలో సంపాదించేది నేనొక్కదాన్నే. నా జీతం పది వేలు. ప్రతి నెలా 18వ తేదీ వరకు జీతం రాదు' అని ఆమె చెప్పింది.

డిమాండ్ పెరిగినప్పటికీ

డబ్ల్యూహెచ్ఓ 2018 నివేదిక ప్రకారం భారతదేశంలో 20.5 శాతం పురుష నర్సులు, 80 శాతం మహిళా నర్సులు ఉన్నారు. దేశంలో ప్రతి వెయ్యి మంది జనాభాకు 1.96 మంది నర్సులు ఉన్నారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ మరో గణాంకాలు చెబుతున్నాయి. ఆరోగ్య సంరక్షణ కార్మికులకు డిమాండ్ పెరిగినప్పటికీ, ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి తర్వాత. అయినా మహిళా నర్సులు వేతన వ్యత్యాసం, లైంగిక వేధింపులు, పెరిగిన పనిభారం, అపరిమిత పని గంటలు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నారు. లైంగిక వేధింపుల కారణంగా 41 ఏండ్ల కోమాలో ఉన్న నర్సు అరుణా షాన్‌బాగ్ విషాద కథ వ్యవస్థలోని నర్సుల దుర్భల స్థితికి ప్రతిబింబం. 2022లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అంతర్గత కమిటీల ఏర్పాటు, వార్షిక ఆరోగ్య పరీక్షలు, క్రెచ్ సదుపాయం, వారానికి 40 గంటలకు మించని పని గంటలు, ఇతర చర్యలతో పాటు పని పరిస్థితులను మెరుగు పరిచేందుకు ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ ఈ మార్పులు నర్సింగ్ హెూమ్‌లు, ఆసుపత్రులలో అమలుకు నోచుకోలేదు.

వృత్తిపరమైన విభజన

'కోల్‌కతా ఇన్ స్పేస్, టైమ్ అండ్ ఇమాజినేషన్ వాల్యూం 2' అనే పుస్తకంలో నగర చరిత్రలో అట్టడుగున ఉన్న శ్రామిక రంగాల (స్త్రీలుగా ఉన్నవాటితో సహా) గురించి క్రియా విశ్వవిద్యాలయంలో ఆంత్రోపాలజీ అండ్ జెండర్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్ పాంచాలి రే ఎత్తి చూపారు. వైద్యరంగంలో మహిళల విషయానికి వస్తే శిక్షణ పొందిన లేడీ డాక్టర్, వంశపారంపర్యం గురించి ఎక్కువగా దృష్టి పెడుతుంది. శిక్షణ పొందిన నర్సులను నియమించుకుంటే ఖర్చు ఎక్కువ. అందుకే శిక్షణ పొందని నర్సునో లేదో రీట్రైన్డ్ వారిని నియమించుకుంటున్నారు. అందువల్ల బెంగాల్‌లో చట్టం (1920) ప్రకారం శిక్షణ లేని నర్సును తొలగించడం మొదలుపెట్టారు. 'అయినప్పటికీ, ఇది నైపుణ్యాలు, నమోదు, శిక్షణ ఆధారంగా కొత్త సమస్యలను సృష్టించింది. నర్సింగ్ సేవల నుండి పాక్షికంగా-శిక్షణ పొందిన/శిక్షణ లేని మహిళను తొలగించలేకపోయింది' అని రే జతచేస్తుంది.

కాంట్రాక్ట్ కార్మికులుగా

ఈ కాలంలో నర్సింగ్ కోర్సుల్లో ఎన్నో విభాగాలు ఉన్నాయి. మూడేండ్ల జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ (GNM) శిక్షణ లేదా నాలుగేండ్ల BSc నర్సింగ్ కోర్సును పూర్తి చేసిన నర్సులు ఉన్నారు. వీరంతా UK లేదా ఆల్ ఇండియాలో నేషనల్ హెల్త్ సర్వీస్ (NHS) వంటి అగ్రశ్రేణి సంస్థల్లో రిజిస్టర్డ్ నర్సింగ్ ఉద్యోగాలను పొందవచ్చు. భారతదేశంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS)లో అధికారిక విద్యను పొందలేని వారు పాక్షిక శిక్షణ లేదా ఏడాది డిప్లొమా పొందుతున్నారు. చిన్న నర్సింగ్ సెంటర్లు, ప్రైవేట్ ఆసుపత్రులలో కాంట్రాక్ట్ కార్మికులుగా నియమించబడుతున్నారు. ఇవి తరచుగా నిబంధనలను ఉల్లంఘించే, శ్రమ దోపిడీకి గురయ్యే, వేతనాలు ఇవ్వని పరిస్థితులకు దారితీస్తున్నాయి.

ఫిర్యాదు చేసే ధైర్యం లేదు


50 పడకల కంటే తక్కువ ఉన్న ఆసుపత్రుల్లో పనిచేసే నర్సుల కనీస వేతనం రూ.20,000గా ఉండాలని 2022 నుంచి కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దేశవ్యాప్తంగా వేలాది ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్‌హెూమ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండటంతో ఉల్లంఘనలు నిరాటంకంగా జరుగుతున్నాయని AIRNF యూపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. 'వాటిలో చాలా వరకు స్థానిక ఎమ్మెల్యేలు, రాజకీయంగా ప్రభావవంతమైన కుటుంబాలచే నిర్వహించబడుతున్నాయి. తక్కువ వేతనం, లైంగిక వేధింపులు, ఓవర్‌టైమ్ వర్క్ వంటి సవాళ్ల ఎదుర్కొంటున్నట్టు నర్సులు చెబుతున్నారు. మేము ఈ ఫిర్యాదులను రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు తీసుకువెళ్లినప్పటికీ నర్సులు స్వయంగా రాతపూర్వక ఫిర్యాదు ఇస్తే తప్ప వారు చర్య తీసుకోరు. అలా చేయడానికి వారికి ధైర్యం లేదు' అని ఆయన చెప్పారు.

విదేశాల్లో ఉద్యోగం చేసి

జార్ఖండ్, బీహార్, మణిపూర్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలతో తన పరిశోధనలో భాగంగా, చిన్న గ్రామాలకు చెందిన చాలా మంది గిరిజన బాలికల తల్లిదండ్రులు నర్సింగ్ కోర్సుల కోసం తమ భూమిని తనఖాలో పెట్టారని రే కనుగొన్నారు. 'దీనికి ప్రధానంగా కారణం వారు విదేశాలకు వెళ్లి పని చేసి రుణాలు తిరిగి చెల్లించాలి' అని రే చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా నర్సుల కొరత ఉందని, అటువంటి లోటును ప్రపంచ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలని ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సుల మార్చి 2023 నివేదిక పేర్కొంది. 'మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యం చారిత్రాత్మకంగా తక్కువగా ఉంది. వెనకబడిన మహిళలు చేయగలిగిన పని గృహ పని, సెక్స్ వర్క్, నర్సింగ్ మాత్రమే. ఇవన్నీ సాంప్రదాయకంగా స్త్రీ కార్మికులుగా పరిగణించబడతాయి. వలస వచ్చిన నర్సులు భారతదేశంలో చేసే దానికంటే విదేశాలలో మెరుగైన జీతాలు పొందుతున్నప్పటికీ, వారు చాలా జాత్యహంకారానికి గురవుతారని రే చెప్పారు.

యూనియనీకరణ

కోవిడ్ -19 మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా సంరక్షణ కార్మికులు నిరంతరం షిఫ్టులలో పని చేస్తున్నారు. పరీక్షలు చేయించుకోకుండా, అనారోగ్యానికి గురవుతున్నారు. వారి సెలవులు రద్దు చేయబడ్డాయి, చాలా మంది వేతనాన్ని కూడా కోల్పోయారు. అయితే ప్రైవేట్ నర్సింగ్‌లోని మహిళలు వేతనాలు, లీవ్‌లు, ప్రసూతి ప్రయోజనాలు, పని గంటల వంటి విషయాల్లో ఎక్కువ సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వీటన్నిటినీ యూనియన్‌ల ద్వారా మాత్రమే పరిష్కరించుకోగలరని రే చెప్పారు.



ఎదుర్కొంటున్న సవాళ్లు

ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2023-24 కేంద్ర బడ్జెట్‌లో రూ. 89,155 కోట్ల కేటాయింపులను పొందింది. ఇది 2022-23కి సవరించిన బడ్జెట్ అంచనాలకు కేవలం 12.6శాతం పెరుగుదల. హెల్త్‌కేర్‌లో తక్కువ బడ్జెట్‌లు ఇప్పటికే నర్సుల వేతనాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్‌హెూమ్‌లలో పనిచేసే నర్సులకు ప్రభుత్వ నర్సులతో సమానంగా వేతనాలు, పని పరిస్థితులు ఉండాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాన్ని పట్టించు కోవడం లేదు. అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య శ్రామిక శక్తిలో మహిళలు పురుషుల కంటే 24శాతం తక్కువ వేతనం పొందుతున్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్‌లలో ఆల్ ఇండియా రిజిస్టర్డ్ నర్సుల ఫెడరేషన్ (AIRNF) పోరాడుతున్న డిమాండ్లలో ఇది ఒకటి.



ఎర్ర చందనం వ్యాపారం ఇక చట్టబద్ధం

న్యూఢిల్లీ : ఎర్ర చందనం ఎగుమతులపై అమలులో ఉన్న ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. దీంతో ఎర్ర చందనం ఎగుమతులకు సంబంధించి కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పైసిస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా (సీఐటీఈఎస్) 'ప్రతికూల' జాబితా నుంచి భారత్‌ను తొలగించారు. దీనివల్ల ఎర్ర చందనం వ్యాపారంలో రైతులు చట్టబద్ధంగానే ప్రవేశించవచ్చునని, మంచి ఆదాయం పొందవచ్చునని ప్రభుత్వం చెబుతోంది. సీఐటీఈఎస్ నిబంధనలను పాటించడం, దేశీయ చట్టాల్లో సవరణలు చేయడంతో ఈ వెసులుబాటు లభించిందని తెలిపింది. ఎర్ర చందనాన్ని ఫర్నీచర్, హస్తకళలకు సంబంధించిన వస్తువుల తయారీకి ఉపయోగిస్తారు. జౌళి, మందుల తయారీ పరిశ్రమల్లో కూడా దీనిని వాడతారు. గతంలో ఎర్ర చందనం అక్రమ రవాణాపై పలు ఉదంతాలు వెలుగు చూడడంతో సీఐటీఈఎస్ భారత్‌ను 'ప్రతికూల' దేశాల జాబితాలో చేర్చింది. గణనీయ వాణిజ్య సమీక్ష (ఆర్ఎస్‌టీ) నుంచి తొలగించింది. 2004 నుంచి ఇది కొనసాగుతోంది. నిబంధనలు పాటించని దేశాలపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఈ జాబితా ద్వారా సీఐటీఈఎస్‌కు దఖలు పడింది. గతంలో మన దేశం కూడా వ్యాపార సస్పెన్షన్‌కు గురైంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల్లో ఎర్ర చందనం చెట్లను పెంచుతున్నారు. ఇప్పుడు లభించిన వెసులుబాటుతో దాని పెంపకందారులు చట్టబద్ధంగానే వ్యాపారం చేసుకోవచ్చు. ఎర్ర చందనాన్ని ఇప్పటి వరకూ చాలా మంది అక్రమంగానే సాగు చేస్తున్నారు. చెట్లు పెరిగిన తర్వాత వాటిని కొట్టేసి దొంగచాటుగా రవాణా చేస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము ఆర్జిస్తున్నారు. దీనివల్ల సహజ అడవులు అంతరించిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయంపై పర్యావరణ వేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కేరళ సీఎంకు క్లీన్ చిట్

(మొదటిపేజి తరువాయి)

లోకాయుక్త తీర్పు ఇచ్చింది. ఈ సందర్భంగా కేరళ సీఎం విజయన్‌తో పాటు 18 మంది మాజీ క్యాబినెట్ మంత్రులపై వేసిన పిటిషన్‌ను లోకాయుక్త తిరస్కరించింది. బంధుప్రీతి లేదా అవినీతి జరిగిందనడానికి ఎలాంటి ఆధారాల్లేవని లోకాయుక్త జస్టిస్ సిరియాక్ జోసెఫ్, ఉప లోకాయుక్తలు జస్టిస్ హరూన్ అల్ రషీద్, జస్టిస్ బాబు మాథ్యూ పి జోసెఫ్ తో కూడిన లోకాయుక్త ధర్మాసనం పేర్కొంది. సీఎండీఆర్ఎఫ్ లోని నిధులను దుర్వినియోగం చేశారంటూ 2018లో సీఎంతో పాటు, పలువురు మంత్రులపై కేసు నమోదైంది. నిబంధనలకు విరుద్ధంగా ఎన్సీపీ మాజీ చీఫ్ ఉజ్వూర్ విజయన్ కుటుంబానికి రూ.25 లక్షలు, దివంగత ఎమ్మెల్యే రామచంద్రన్ నాయర్ కుటుంబానికి రూ.9 లక్షలు, ప్రమాదంలో మరణించిన పోలీసు అధికారి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేత ఆర్ఎస్ శశికుమార్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సిరియాక్ జోసెఫ్, జస్టిస్ హరున్ ఉల్ రషీద్లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ వ్యాజ్యాన్ని విచారించింది. అయితే సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు రావడంతో ధర్మాసనం ఏకగ్రీవ నిర్ణయానికి రాలేకపోయింది. దీంతో 2023 మార్చిలో ఈ కేసును విస్తృత ధర్మాసనానికి రిఫర్ చేసింది. దీంతో ఇప్పుడు పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

తోషఖానా, అల్-ఖదిర్ ట్రస్టు కేసుల్లో ఇమ్రాన్‌పై విచారణ

ఇస్లామాబాద్ : సిఫర్ కేసులో అరెస్టయి ఇప్పటికే అదియాలా జైల్లో వున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను తోషఖానా బహుమతుల కేసులో, అల్-ఖదిర్ ట్రస్టు కేసులో కూడా అవినీతి నిరోధక బ్యూరో అధికారులు అరెస్టు చేసినట్లు మీడియా వార్తలు మంగళవారం తెలిపాయి. అరెస్టు వారంట్లను అకౌంటబిలిటీ కోర్టు జడ్జి మహ్మద్ బషీర్ ధ్రువీకరించి, వెంటనే అమలు చేయాల్సిందిగా అదియాలా జైలు సూపరింటెండెంట్‌ను ఆదేశించడంతో సోమవారం ఎన్ఎబి (నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో) అధికారులు అరెస్టు చేశారని డాన్ వార్తా పత్రిక పేర్కొంది.

ఇదేం తీరు..!

(మొదటిపేజి తరువాయి)

తరాలి పంపింగ్ స్టోరేజీ ప్రాజెక్ట్ ప్రతిపాదనలతో అక్టోబర్ 17 సమావేశానికి చౌదరి హాజరైనట్లు అధికారిక రికార్డులు సూచిస్తున్నాయి.

ఈ కమిటీ ఏజీఈఎల్ ప్రాజెక్ట్ లే అవుట్‌లో మార్పులకనుగుణంగా ప్రాజెక్ట్ నిబంధనల (టీఓఆర్)లో మార్పులను కోరింది. ప్రతిపాదిత నీటి వాహక వ్యవస్థ ఇప్పటికే ఉన్న విండ్ ఫామ్‌తో కలుస్తుందని తెలుసుకున్నప్పుడు ఈ సర్దుబాటు అవసరం అయింది. ఈ వ్యవస్థ భూగర్భంలో నిర్మించబడిందా? లేదా విండ్ టర్బైన్ పునాదుల క్రింద నిర్మించబడిందా? అనే నిర్మాణ సవాళ్లను ఎదుర్కొంటుంది. చర్చల తర్వాత, అదానీకి చెందిన ఏజీఈఎల్ అభ్యర్థనను ఈఏసీ ఆమోదించడం గమనార్హం. ఈ విషయంలో, చౌదరి మాట్లాడుతూ ఏజీఈఎల్ ప్రాజెక్ట్‌పై ఈఏసీ చర్చలో తాను పాల్గొనలేదని అన్నారు. "విషయం చర్చకు వచ్చినప్పుడు నేను దూరంగా ఉన్నాను" అని ఆయన అన్నారు. అయితే, సమావేశం మినిట్స్‌లో ఆయన తిరస్కరణ ప్రస్తావనే లేదు.

పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ప్రకారం 2006 ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఈఐఏ) నోటిఫికేషన్ ద్వారా నిర్దేశించబడిన ప్రాజెక్ట్‌లకు అనుమతి మంజూరు చేసే బాధ్యత ఈఏసీకి ఉంది. నిర్దిష్ట ప్రాజెక్ట్‌లకు ముందస్తు పర్యావరణ అనుమతి (ఈసీ) అవసరం. వివిధ రంగాల్లోని ప్రతిపాదనల క్లియరెన్స్‌పై నిర్ణయం తీసుకునే బాధ్యతను ఈఏసీలు కలిగి ఉంటాయి. అలాంటి కీలకమైన

ఈఏసీ సభ్యునిగా చౌదరి నియామకం ఆందోళనలు రేకెత్తిస్తోంది. ప్రత్యేకించి అదానీకి చెందిన పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లన్నీ అదే కమిటీ పరిశీలనలో ఉన్న సమయంలో ఈ నియామకం జరగటమే ఈ ఆందోళనలకు కారణం.

కమిటీ ముందు అనుమతి కోసం అదానీ ప్రాజెక్టులు

ఈఏసీ ముందు అనుమతులు కోసం అదానీ కి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ లోని రైవాడలో 850 మెగావాట్లు, పెదకోటలో 1800 మెగావాట్లు, మహారాష్ట్రలోని పట్‌గావ్ లో 2100 మెగావాట్లు, కోయినా-నివాకనేలో 2,450 మెగావాట్లు, మల్షేజ్ ఘాట్ లో 1500 మెగావాట్లు, తాలూలో 1500 మెగావాట్లు ప్రాజెక్టులు ఉన్నాయి. ఇంకా ఈ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో రూ.15,740 కోట్ల పెట్టుబడితో అదనంగా 3.7 గిగావాట్ల పంప్డ్ స్టోరేజీని అభివృద్ధి చేయాలని భావిస్తోంది.

ప్రతిపక్షాల ఆగ్రహం

అదానీకి చెందిన 10,300 మెగావాట్లతో కూడిన 6 ప్రాజెక్టులు అనుమతుల కోసం కమిటీ ముందు ఉన్నాయని, ఆ కమిటీ సభ్యుడిగా అదాని కంపెనీ సలహాదారుడిని నియమించడం దారుణమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది "జాతీయ భద్రత పేరుతో ఎన్నికైన ఎంపీపై ఎథిక్స్ కమిటీ చర్యలకు ప్రతిపాదించింది. మరి పర్యావరణ మంత్రిత్వ శాఖలో ప్రయివేట్ కంపెనీ వ్యక్తిని ఏ నిబంధనలు ప్రకారం నియమించారు?" అంటూ ప్రశ్నించింది. టీఎంసీ ఎంపీ మహువా మోయిత్రా "మోడీజీ పర్యావరణ మంత్రిత్వ శాఖ అదానీ ఉద్యోగి జనార్దన్ చౌదరిని ఈఏసీలో సభ్యునిగా నియమించింది. అదానీకి చెందిన ఆరు ప్రాజెక్టుల ఆమోదానికేనా ..?" అంటూ విమర్శించారు.

బరిలో 2,898 మంది అభ్యర్థులు...

(మొదటిపేజి తరువాయి)

119 అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 4,798 నామినేషన్లు వేశారు. సోమవారం జరిగిన స్క్రూటినీలో వాటిలో 608 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. పరిశీలన అనంతరం మిగిలిన 2,898 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.

అత్యధికంగా గజ్వేల్‌లో 114 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. మేడ్చల్‌లో 67, కామారెడ్డిలో 58 మంది, ఎల్బీనగర్‌లో 50 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

కొడంగల్‌లో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. అత్యల్పంగా నారాయణపేటలో కేవలం ఏడుగురు అభ్యర్థులు, బాల్కొండ బరిలో తొమ్మిది మంది ఎన్నికల బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం మధ్యాహ్నం వరకు గడువు ఉంది.

వీడని చిక్కుముడి..?

(మొదటిపేజి తరువాయి)

కొనసాగుతోంది. ఈ గ్రామాల సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉంది.కెరమెరి మండల పరిధిలో ఉన్న 12 గ్రామాలకు కలిపి అంతకుముందు రెండు గ్రామపంచాయతీలు ఉండేవి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్- మహారాష్ట్రకు సంబంధించి పరందోలి, అంతాపూర్ గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. దీంతో ఒకే గ్రామపంచాయతీకి ఇద్దరు సర్పంచులు ఎన్నికయ్యారు. ఒకరు ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ కాగా, మరొకరు మహారాష్ట్ర సర్పంచ్. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రెండు గ్రామపంచాయతీలు కాస్త నాలుగయ్యాయి. పరందోలి, అంతాపూర్, బోలాపటార్, ముకధంగూడ గ్రామపంచాయతీ లుగా ఏర్పడ్డాయి. నాలుగు గ్రామ పంచాయతీల పరిధిలో 4242 జనాభా ఉండగా, 3283 మంది ఓటర్లు ఉన్నారు. ఈ వివాదాస్పద గ్రామాలు అటు మహారాష్ట్రలోని రాజుర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోకి, ఇటు తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయి. ఒకే ఇంట్లో రెండు రాష్ట్రాలకు చెందిన ఓట్లు ఉంటాయి. మహారాష్ట్ర పాఠశాల, మరొకటి తెలంగాణ పాఠశాల ఉంటుంది. ఎవరికి ఇష్టం వచ్చిన స్కూల్లో వారు చదువుకోవచ్చు.

ఏండ్లుగా వివాదం..!

ఈ గ్రామాల సరిహద్దు వివాదం ఇప్పటిది కాదు.. 1987లో ప్రారంభమైంది. అప్పటి ఆంధ్రప్రదేశ్- మహారాష్ట్ర మధ్య సరిహద్దులు నిర్ణయించేందుకు కేకే నాయుడు కమిటీని 1989 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నియమించింది. మహారాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని రాజురా ఎమ్మెల్యే ప్రభాకర్ మహెూల్కర్, అప్పటి ఆంధ్ర అధికారులు కలిసి సరిహద్దులు నిర్ణయించారు. అయినా, సమస్య కొలిక్కిరాలేదు. 1990లో మహారాష్ట్ర ప్రభుత్వం పరందోలి గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయగా, అదే గ్రామాన్ని ఆంధ్ర ప్రభుత్వం సైతం గ్రామపంచాయతీగా తీర్చిదిద్దింది. 1992లోనే వివాదాస్పద గ్రామాలకు అప్పటి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసింది. ఎస్సీ కార్పొరేషన్ కింద రుణాలు సైతం అందజేసింది. మహారాష్ట్రకు చెందిన అప్పటి ఎమ్మెల్యే వామన్‌రావు చాటర్ "మరాఠీ భాషాసాంస్కృతిక పరిరక్షణ" ఉద్యమాన్ని మొదలుపెట్టారు. 1996లో వివాదాస్పద 12 గ్రామాలు ఆంధ్ర రాష్ట్రం పరిధిలోకి వస్తాయని అప్పటి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని నిరసిస్తూ అప్పటి మహారాష్ట్ర ఎమ్మెల్యే వామన్‌రావు, కలెక్టర్ ఆరోముగం సుప్రీం కోర్టుకెక్కారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు మార్చి 10తేదీ 1996లో ఈ వివాదాస్పద గ్రామాల అభిప్రాయ సేకరణకు రాజ్యసభ సభ్యులు కేఏ ఖాన్ వచ్చారు. ఆయన సమక్షంలోనే ఇరు రాష్ట్రాల మద్దతుదారుల మధ్య ఘర్షణలు సైతం చెలరేగాయి. ఏప్రిల్ 1996లో సుప్రీంకోర్టు స్టే విధించింది. 12 వివాదాస్పద గ్రామాల సమస్య పరిష్కారం అయ్యేవరకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు జరగాలని, అభివృద్ధి కూడా కొనసాగాలని ఆదేశించింది. దీంతో సరిహద్దు గ్రామాల్లో అభివద్ధి పనులు మాత్రం కొనసాగుతున్నాయి. 35 ఏండ్లుగా మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు గ్రామాల సమస్య కొలిక్కి రావడం లేదు.

సమస్య సుప్రీంకోర్టు పరిధిలో ఉండటం కారణంగా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సరిహద్దు గ్రామాల్లో దళితులు ఎక్కువగా నివసిస్తున్నారు. కొంతమంది ఎస్టీల భూములకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అటవీ హక్కు పత్రాలు జారీ చేసింది.

శాశ్వత పరిష్కారం చూపించాలి
రాథోడ్ రాధిక, పరందోలి గ్రామం

సరిహద్దు గ్రామాలపై ఇరు రాష్ట్రాల మధ్య వివాదం 35 ఏండ్లుగా నడుస్తోంది. సమస్య కోర్టు పరిధిలో ఉంది. ఇరు రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలి.

రెండు రాష్ట్రాల నుంచి సర్పంచ్‌గా ఎన్నికయ్యాను



మొదట మహారాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పరందోలి గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికయ్యాను. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎన్నికల్లో సైతం సర్పంచ్‌గా ప్రజలు ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి.

\- కాంబ్లే లక్ష్మణ్, మాజీ సర్పంచ్

చట్టసభల్లో కమ్యూనిస్టులుండాలి

(మొదటిపేజి తరువాయి)

కనీస వేతనాల అమలు గురించి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని, దాని వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోగా ఉన్న పరిశ్రమల్లో కార్మికుల కష్టాలనూ తీర్చేలేదన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ, అంగన్వాడీ, ఆశా, జీపీ, మున్సిపల్ ఇలా అనేక రకాల కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వందకు పైగా సమ్మె పోరాటాలు నిర్వహించినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పైగా సమ్మె చేసే వారితో తాను మాట్లాడబోనని, అధికారులు, మంత్రులు చర్చలు కూడా జరపకూడదని చెప్పిన కేసీఆర్‌కు ఎందుకు కార్మికవర్గం ఓటేయాలో చెప్పాలని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించని నీరో చక్రవర్తి లాంటి కేసీఆర్ నియంతల పాలనను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. బీజేపీ, ఎంఐఎంతో జతకట్టిన బీఆర్ఎస్ జీఎస్టీ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. ఆనాడు సీపీఐ(ఎం) మాత్రమే అసెంబ్లీలో జీఎస్టీ బిల్లును వ్యతిరేకించగా, బీఆర్ఎస్ మాత్రం సంపూర్ణ మద్దతు ఇచ్చిందన్నారు. పదేండ్ల తర్వాత ఆర్థిక మంత్రి హరీశ్ రావు కేంద్రం నుంచి నిధులు రావడం లేదంటూ ఓ పెద్ద బిచ్చగాడిలా నిధులివ్వండీ అంటూ అడుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. రహదారులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలను తెగ నమ్ముతున్న బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఏనాడు పోరాడింది లేదన్నారు. సీపీఐ(ఎం) మాత్రం బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కొడుతూ ఉద్యమించిందన్నారు. పదేండ్లు అధికారం లేని కాంగ్రెస్ ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బావిలో కప్పలా ఉండిపోయిన కాంగ్రెస్ ఈ పదేండ్లలో ఏనాడైనా కార్మికుల వేతనాలు, కష్టజీవులకు సమస్యలపై మాట్లాడింది లేదని తెలిపారు. రాష్ట్రంలో 150 ప్రాంతాల్లో పేదలు ఇండ్ల స్థలాల కోసం పోరాడి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే అధికార పార్టీ వాటిని పోలీసుల చేత జులుం ప్రదర్శించి వేసిన గుడిసెలను కూల్చివేసిందని గుర్తుచేశారు. పాలక పార్టీలు చెప్పే అభివద్ధి అంటే ఎమ్మెల్యేలు, మంత్రులు అభివృద్ధి చెందడం.. రియల్ ఎస్టేట్ దందాలు పెరగడం కాదన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగం, కనీస సదుపాయాల కల్పన, వేతనాల పెంపు, ధరల నియంత్రణ, అందరూ గౌరవంగా జీవించడం కోసం పరిపాలన చేయడమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. అందుకే ఎర్రజెండా అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు ఆలోచించి వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్యుడు సైతం పోటీ చేసి గెలిచేలా కల్పించబడిన ఓటు హక్కును పాలక పార్టీలు ధన రాజకీయాలు చేస్తూ ఓటును 'సరుకు' గా మార్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైపాల్ రెడ్డి యాజమాన్యాలకు వత్తాసు పలకడం తప్ప కార్మికుల వేతనాలు, కష్టాల గురించి ఏనాడూ మాట్లాడలేదన్నారు. కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపించుకోవడం ద్వారా పటాన్‌చెరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి పాలక పార్టీలే కారణమన్నారు. సభలో ఆ పార్టీ నాయకులు బీరం మల్లేశం, వాజీద్ అలీ, పాండురంగారెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వర్‌రావు, వీఎస్‌రాజు, అనంతరావు, సంతోష్‌కుమార్‌గౌడ్, నాగప్రసాద్, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధం అవశేషమే జి-7

- ఉత్తర కొరియా విమర్శ

సియోల్ : ప్రచ్ఛన్న యుద్ధం అవశేషంగా జి-7 దేశాలను ఉత్తర కొరియా విమర్శించింది. ఆ దేశాలు తమ స్వంత ప్రయోజనాల కోసం ఘర్షణలు సృష్టిస్తాయని, ఇతర దేశాల సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘిస్తాయని విమర్శించిందంటూ ప్రభుత్వ మీడియా కెసిఎన్ఎ మంగళవారం తెలిపింది. గత వారం టోక్యోలో సమావేశానంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఉత్తర కొరియా ఆత్మరక్షణ చర్యలను, చట్టబద్ధమైన సార్వభౌమాధికారాన్ని జి-7 దేశాల విదేశాంగ మంత్రులు విమర్శించడాన్ని ప్యాంగాంగ్ విదేశాంగ శాఖ ఉన్నతాధికారి ఒకరు తీవ్రంగా తప్పుబట్టారు.



జెండాలు మార్చే వారిని ఓడించండి

ప్రజాసమస్యలపై పోరాటం చేసే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి : పాలేరు అభ్యర్థి తమ్మినేని



నవతెలంగాణ-ఖమ్మం రూరల్

"నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపించాలి.. స్వార్థం కోసం జెండాలు మార్చే వారికి ఓట్లేయొద్దు.. అలాంటి వారిని ఓడించాలి" అని సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు.

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం తమ్మినేని వీరభద్రం ప్రచారం నిర్వహించారు. పలుచోట్ల ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పేద ప్రజల తరుపున మాట్లాడే వారిని చట్టసభలకు పంపించాలని ఓటర్లను కోరారు. గతంలో తాను పార్లమెంట్, అసెంబ్లీ సభ్యుడిగా పని చేశానని చట్టసభల్లో పేదల గొంతును వినిపించేందుకే కృషి చేశానన్నారు. పాలేరులో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నోట్ల కట్టలతో ఓట్లు కొనేందుకు వస్తున్నారని, ఆ డబ్బులు తీసుకొని నిజాయితీపరులకు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. గుదిమళ్ళ గ్రామంలో పటేల్ నాసరయ్య, జాటోత్ నాగేశ్వరరావు, సుమారు 15 కుటుంబాల వారు సీపీఐ(ఎం)లో చేరారు. సీపీఐ(ఎం) పాలేరు ఇన్‌చార్జి బండి రమేష్, మండల కార్యదర్శి సంద్ర ప్రసాద్, మండల ఇన్‌చార్జి ఉరడి సుదర్శన్ రెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఖమ్మం వన్ టౌన్ ప్రాంతాల్లో సీపీఐ(ఎం) ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విస్తృతంగా ప్రచారం చేశారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితమే పాత బస్టాండ్ కొనసాగింపు అని, ఆ పోరాటానికి నాయకత్వం వహించిన తనకు ఓటేయండని విజ్ఞప్తి చేశారు. తమ పార్టీ పాలనా కాలంలోనే ఖమ్మం సకల అభివృద్ధి చెందిందని చెప్పారు.

చింతకానిలో సీపీఐ(ఎం) మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో అభ్యర్థి కారం పుల్లయ్య ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు.

ప్రజా నాయకున్ని ఎన్నుకోండి

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్

పల్లెల్లో కమ్యూనిస్టులకు పూర్వ వైభవం

అడుగడుగునా జన హారతులు

నవతెలంగాణ -వేములపల్లి

'పదేండ్లలో మిర్యాలగూడ నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన చరిత్ర మీకుందా.. అది రంగన్నకే సాధ్యం అందుకే ప్రజల పక్షం పోరాడే నాయకున్ని ఎన్నుకోండి' అని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం, మొల్కపట్నం, రావులపెంట, లక్ష్మీదేవి గూడెం, అమనగల్ గ్రామాల్లో మిర్యాలగూడ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రతి గ్రామంలోనూ మహిళలు తిలకం దిద్ది, హారతులు పట్టి, పూలమాలలతో స్వాగతం పలికారు. తోపు చర్ల పిర్కాలో ఎన్నికల ప్రచారం కమ్యూనిస్టుల పూర్వ వైభవాన్ని తలపించేలా డప్పు వాయిద్యాలతో కోలాటాలతో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడ్డాక బీఆర్ఎస్ పార్టీ విధానం మీద, ప్రజల సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి రంగన్న అని, అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. నియోజకవర్గంలో ఏం చేయడానికి బీఆర్ఎస్ నాయకులు ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. మళ్లీ గెలిచి మరొక రూ.1000 కోట్లు సంపాదించడానికి బరిలో నిలిచారన్నారు. ఎమ్మెల్యేగా అభ్యర్థిగా రంగన్న గెలిచినట్లయితే వారు సంపాదించిన కోట్లను కక్కించి ప్రజలకు పంచుతారన్నారు. స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి సేవ ముసుగులో వ్యాపారం చేయడానికి సిద్ధమై ఎన్నికల్లో నిలిచారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పేరుతో మళ్లీ దొరల పాలన, గడీల పాలన సాగించడానికి సిద్ధమయ్యారని తెలిపారు. రంగన్న నియోజకవర్గంలో ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి కృషి చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీ మతోన్మాదానికి లొంగి మాట మార్చిందని తెలిపారు. డబ్బు సంచులు, కాంట్రాక్టర్లు ఒకవైపున.. ప్రజల మనిషి రంగన్న మరోవైపున ఉన్నారని.. ప్రజలే ఆలోచించి తమ ఓటు హక్కుని వినియోగించుకుని ప్రజల నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. చట్ట సభల్లో వెనుక బెంచ్‌లో కూర్చున్న వారికి, సమస్యలపై ప్రశ్నించే దమ్ము లేని వారికి ఎమ్మెల్యే పట్టం కట్టొద్దన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, పోరాటనాయకుని, ప్రజల నాయకుల్ని ఎన్నుకుంటారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేసిన వాగ్దానాలులేవీ అమలు చేయలేదన్నారు. దళిత బంధు, బీసీ బందు, రైతుబంధు కార్యక్రమాలు పెట్టి.. ప్రజా సమస్యల పరిష్కారాన్ని అసలుకే బందు పెట్టారని విమర్శించారు. ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పార్టీకి పూర్వవైభం వచ్చిందని కమ్యూనిస్టుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) పార్టీని గెలిపించాలని కోరారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమ మాట్లాడుతూ.. సేవ పేరుతో నియోజకవర్గాన్ని దోచుకునే మనిషి కావాలో.. బతుకు భరోసానిచ్చే రంగన్న కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. మోడీ పాలనలో రైతు వ్యతిరేక చట్టాల కోసం పోరాడిన వ్యక్తి రంగన్న అని, రైతాంగం మొత్తం మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. 50 ఏండ్లుగా పోరాటమే మార్గంగా ఎంచుకొని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాడిన వ్యక్తి రంగన్న అని, అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాలని కోరారు. ప్రచారంలో సీపీఐ(ఎం) నాయకులు డబ్బికార్ మల్లేష్, గౌతమ్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, పాదురు శశిధర్ రెడ్డి, గోవర్ధన, రొండి శ్రీనివాస్, పాల్వాయి రామ్ రెడ్డి, రెమిడాల పరశు రాములు, పోలబోయిన వరలక్ష్మి, రవి నాయక్ ,వడ్డగాని సైదులు, శీలం బిక్షం, రెమిడాల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే కోనప్పను నిలదీస్తున్న చిన్నగుడిపేట గ్రామస్తులు

సిర్పూరు ఎమ్మెల్యే కోనప్పకు నిరసన సెగ

మళ్లీ ఎందుకొచ్చావని గ్రామస్తుల ఆగ్రహం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా సిర్పూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు సోమవారం నిరసన సెగ తగిలింది. ఐదేండ్ల కిందట ఓట్ల కోసం వచ్చి.. మళ్లీ ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్యేను గ్రామస్తులు ప్రశ్నించారు. మంచిర్యాల జిల్లా భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామ పంచాయతీ సిర్పూరు నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. ఈ పంచాయతీ పరిధిలో 1400 పై చిలుకు ఓట్లుండగా, ఈ గ్రామానికి ఇటు దహెగాం మండల కేంద్రం నుంచి, అటు భీమిని మండల కేంద్రం నుంచి సరైన రోడ్డు సౌకర్యం లేదు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు వేస్తామని హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కోనప్ప మంగళవారం గ్రామానికి ప్రచారం నిమిత్తం వెళ్లారు. స్థానికులు సమస్యల గురించి అడిగారు. వారికి సర్ది చెప్పిన ఎమ్మెల్యే గ్రామంలోనే మరో వాడకు వెళ్లగా, అక్కడ కూడా ఇదే నిరసన ఎదురైంది. దీంతో నిగ్రహం కోల్పోయిన ఎమ్మెల్యే దురుసుగా మాట్లాడటంతో.. "మా ఓట్లు అవసరం లేనప్పుడు ఎందుకు వచ్చావంటూ" నిలదీశారు. భీమిని ఎస్ఐ ప్రశాంత్ జోక్యం చేసుకొని గ్రామస్తులకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుండగానే కోనేరు కోనప్ప తన వాహనం ఎక్కి వెళ్లిపోయారు.

పంచ్ తంత్రం!

తెలుపన్నదంతయూ తెల్లగేముండదు
నలుపంటె సొంతిమి నలుపుగాదు
మంచిగా కనబడ్డ మాత్రాన నమ్మకు
గురివిందనీతులు గుర్తుకొచ్చు
గలగల్ల పల్కులూ గంభీర వదనాలు
కనిపించినదె నిజమ్మనుకోబోకు
వరములూ శాపాలు ఒకచోటనుండేను
అనుమాట ఎన్నికలౌను నిజము

వారుజేసిన వాగ్దానమరచి చూడు
వెన్కనున్నట్టి చరితల ఉనికిగాంచు
నటనలేవియో నిజమైనఘటనలేవో
తరచి ఓటేయు బాధ్యత మరవలేము

- ఏనుగు నరసింహారెడ్డి



పారిశ్రామికవాడలకు కేరాఫ్ అడ్రస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా. ఈ జిల్లాలో కార్మికులు పెద్ద మొత్తంలో ఉన్నారు. వలస కార్మికులూ ఎక్కువే. ప్రస్తుత ఎన్నికల్లో వీరి ఓట్లు కీలకం కాను న్నాయి. జిల్లాలోని సుమారు ఐదారు నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపోటములు వీరి చేతుల్లోనే ఉన్నాయి. దాంతో శ్రామికవర్గ ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ఆయా రాజకీయ పార్టీలు వెంపర్లాడుతున్నాయి. అయితే, తాయిలాలకు తలొగ్గేది లేదని, తమ హక్కులను కాపాడే వారికే తమ మద్దతు ఉంటుందని కార్మికులు స్పష్టం చేస్తున్నారు. పలు నియోజకవర్గాల్లో కీలకంగా మారనున్న కార్మికులపై కథనం.

వలస కూలీలు ఎటువైపు..?

ఆ నియోజకవర్గాల్లో వారి ఓట్లే కీలకం

- శ్రామికవర్గాన్ని మచ్చిక చేసుకునేందుకు ఆయా పార్టీల వెంపర్లాట
- తమ హక్కులు కాపాడే వారికే మద్దతంటున్న కార్మికులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల్లో నెగ్గలాంటే ప్రతి ఓటూ కీలకమే. ఓటరును మచ్చిక చేసుకోవడానికి ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా పరిశ్రమలకు కేంద్రంగా ఉండటంతో ఇక్కడ పెద్ద సంఖ్యలో కార్మికుల ఓట్లు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో కార్మికుల ఓట్లు 'కీ' రోల్‌గా మారనున్నాయి. రాజేందర్‌నగర్, శేరిలింగంపల్లి, షాద్‌నగర్, మహేశ్వరం, తాండూరు, ఎల్‌బీనగర్ నియోజకవర్గాల్లో వారి ఓట్లే ప్రభావం చూపనున్నాయి. రాజేందర్‌నగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ పారిశ్రామికవాడలో పనిచేస్తున్న కార్మికులు అత్యధికులు వలస కార్మికులే. వలస కార్మికుల్లో 50 శాతం మంది స్థానికంగా ఓటు హక్కును కలిగి ఉన్నారు. వీరికి తోడు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు కూడా అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించనున్నారు.

భవన నిర్మాణ రంగం కార్మికులు శేరిలింగంపల్లి, ఎల్‌బీనగర్‌లో ఎక్కువగా ఉన్నారు. భవన నిర్మాణ రంగంలో ఉత్తరప్రదేశ్, ఒడిషా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన కార్మికుల్లో ఎక్కువ మంది ఇక్కడే స్థిరపడ్డారు. ఈ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికుల్లో 40 శాతం మంది స్థానికంగా ఓటు హక్కు కలిగి ఉన్నారు. వీరితోపాటు ట్రాన్స్‌పోర్టు రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఓట్లు కూడా ఎక్కువగా ఉన్నాయి. బతుకుదెరువు కోసం హైదరాబాద్ ప్రాంతానికి వచ్చిన ఆటో కార్మికుల్లో ఎక్కువగా ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి ప్రాంతంలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో వీరి ప్రభావం ఎక్కువగా ఉండనుంది.

మహేశ్వరం, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు చాలా మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. మహేశ్వరంలో ఏరోస్పేస్‌లో



పనిచేస్తున్న కార్మికుల్లో అత్యధికులు స్థానికంగా ఓటు హక్కును కలిగి ఉన్నారు. ఇక్కడే కాకుండా అమేజాన్, ఫ్యాబ్ సిటీలో ఉన్న వివిధ ఇండస్ట్రియల్ కార్మికులు ఈ ఎన్నికల్లో ప్రభావితం చూపనున్నారు. షాద్‌నగర్‌లో వందలాది కంపెనీలు ఉన్నాయి. ఇక్కడ చాలా మంది కార్మికులు పనిచేస్తున్నారు.

తాండూరు ప్రాంతం పరిశ్రమలకు అడ్డ.. ఇక్కడ ఏండ్ల కొద్దిగా పనిచేస్తున్న అంతర్రాష్ట్ర కార్మికులు స్థానికంగా ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఇక్కడ వీరి ఓట్లు 20 శాతం ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడ బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీగా ఉండటంతో ఏ పార్టీకి సంబంధం లేని కార్మికుల ఓట్లు కీలకం కానున్నాయి. దాంతో రాజకీయ పార్టీలు కార్మికుల ఓట్ల కోసం వెంపర్లాడుతున్నాయి. అయితే కార్మికులు ఎవరి పక్షం నిలబడతారో వేచి చూడాలి.

రైతులూ కార్మికులకు అండగా ఎర్రజెండా

గులాబీ పాలనలో పేదలకు అన్యాయం

సంపదనంతా కార్పొరేట్లకు దోచిపెట్టిన ప్రభుత్వం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-యాచారం

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు.. తదితర హామీలను అమలుచేయలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ విమర్శించారు. రైతులకు, కార్మికులకు అండగా నిలిచేది ఎర్రజెండా మాత్రమేనని స్పష్టం చేశారు. గులాబీ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని గ్రామాల్లో ఆయన సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం అభ్యర్థి పగడాల యాదయ్య తరపున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదలను మోసం చేశారని ఆరోపించారు. బూర్జువా పార్టీలు డబ్బు, మద్యం, బిర్యానీ పొట్లాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని చెప్పారు. ఫార్మా పేరుతో రైతుల నుంచి ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేసిందని, దాన్ని వ్యతిరేకించి ఎదురు తిరిగిన రైతులను జైల్లో పెట్టిందని గుర్తు చేశారు. ఫార్మా పేరుతో గులాబీ ప్రభుత్వం భూ వ్యాపారం చేసిందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పేదలకు చేసిందేమీ లేదని, ఇప్పుడు మరోసారి అధికారం కోసం తహతహలాడుతోందని ఆరోపించారు. బీజేపీ అధికారం కోసం ప్రజల మధ్య కుల, మత చిచ్చు పెడుతూ దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నదని అన్నారు. ప్రజలంతా ఆలోచించి ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పాలని, నిత్యం ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.భూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మధుసూదన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శోభన్, మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, కమిటీ సభ్యులు పి. అంజయ్య, తావునాయక్, ఆలంపల్లి జంగయ్య, చందునాయక్, సర్పంచులు మండల బాసయ్య, దంతుక పెద్దయ్య, ఉప సర్పంచ్ కావాలి జగన్, ఉడుతల జంగయ్య, ముచ్చర్ల లాజర్, పీఎన్ఎం జిల్లా అధ్యక్షులు ఎంజే వినోద్‌కుమార్, నాయకులు ఎమ్మె ఐలయ్య, చంద్రయ్య, విప్లవకుమార్ పాల్గొన్నారు.

ఉప ఎన్నికల హామీలపై బీజేపీకి నిరసన

ఎమ్మెల్యే రఘునందన్‌రావును నిలదీసిన యువత

తన్నండని గ్రామస్తులపైకి కార్యకర్తలను ఉసిగొల్పిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- చేగుంట

మెదక్ జిల్లా చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో బీజేపీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావును ఎన్నికల ప్రచారంలో మంగళవారం స్థానికులు నిలదీశారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, సమస్యలపై యువకులు ప్రశ్నించారు. ఎమ్మెల్యే



రఘునందన్‌రావు ప్రచార రథంపై మాట్లాడుతున్న సందర్భంలో.. దళిత యువకులు కొలుపుల దినేష్, ప్రభాకర్ అభ్యంతరం చెప్పారు. 'రుక్మాపూర్‌లో సర్వేనెంబర్ 104, 107లో పోడు భూముల పట్టాలు ఇప్పిస్తానని ఉప ఎన్నికలలో హామీ ఇచ్చారు. అది ఏమైంది' అని ప్రశ్నించారు. అయితే, సహనం కోల్పోయిన ఎమ్మెల్యే వారిని తన్నండని నాయకులను పురమాయించారు. దీంతో కొందరు గ్రామస్తులు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు దినేష్‌ను అదుపులోకి తీసుకుని.. ఇరువురినీ చెదరగొట్టారు. హామీలపై ప్రశ్నిస్తే బీజేపీ నాయకులు తనపై దాడి చేశారని యువకుడు దినేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ చెరువులో పడి ముగ్గురు చనిపోతే ఎమ్మెల్యే కనీసం పరామర్శించడానికి రాలేదని, ఉప ఎన్నికల్లో రుక్మాపూర్ గ్రామానికి వచ్చినప్పుడు పోడు భూములకు తప్పకుండా పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి తర్వాత ముఖం చాటేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.